RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి




ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :201 మంగళవారం , నవంబర్ 11, 2025, పేజీలు -20 వెల :5/-

## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు



●అందెశ్రీ మృతికి సిఎం రేవంత్ తీవ్ర సంతాపం

●అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ -మిగతా2లో

## గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**నేటి నుంచి తెలుగువర్సిటీలో ప్రక్రియ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గ్రూప్-3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను టీజీపీఎస్సీ పరిశీలించనుంది. మంగళవారం నుంచి హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనుంది. ఈ పక్రియ నవంబర్ 26 వరకు కొనసాగనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరిశీలన జరుగనుందని టీజీపీఎస్సీ వెల్లడించింది. ధ్రువపత్రాలపరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు 2 జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకురావాల్సి ఉంటుంది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్ల జాబితాను టీజీపీఎస్సీ ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచింది. వెరిఫికేషన్‌కు ఏ రోజు, ఏ -మిగతా2లో

## అందెశ్రీ మరణం తీరనిలోటు

**భౌతిక కాయం వద్ద కిషన్ రెడ్డి నివాళి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, -మిగతా2లో



## అందెశ్రీ మృతి పట్ల పలువురు సంతాపం

**సాహితీ లోకానికి తీరని లోటని వెల్లడి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపట్ల సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత మృతి చాలా బాధాకరమన్నారు. తెలంగాణ సాహితీ లోకానికి, మిగతా2లో



## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

**అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. అందెశ్రీ మృతి మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటన్నారు. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు అందెశ్రీ గొంతుకగా నిలిచారని అన్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు.ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను 2లో

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

●పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

●పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది

●డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. → 2లో

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

●గడువులోగా విచారించని స్పీకర్

●మరోమారు సుప్రీం గడప తొక్కిన బిఆర్ఎస్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో -మిగతా2లో




## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

●శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ

●రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు

●స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు

●రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం

●ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు

●ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో -మిగతా2లో

## 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

**షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం



కానున్నాయి.అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం 2లో

## కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

**ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు**

**హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి.ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు -మిగతా2లో

## ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం

– 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం

–హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్

–పలువురు ఉగ్రవాదుల అరెస్ట్..వారిలో నలుగురు డాక్టర్లు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా -మిగతా2లో

## గ్రూప్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**-మొదటి పేజీ తరువాయి:** వెరిఫికేషన్‌కు ఏ రోజు, ఏ షెడ్యూల్‌లో హాజరు కావాలనే పూర్తి వివరాలను అందుబాటులో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ప్రియాంక వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలని సూచించారు. కాగా, కమిషన్ పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి ప్రక్రియకు పరిగణించబడదని స్పష్టం చేశారు. వెరిఫికేషన్‌కు హాజరైన వారికి సంబంధించి ఏవైనా పెండింగ్‌లో ఉన్న పత్రాలు ఉంటే, వాటిని నవంబర్ 29 (రిజర్వ్ డే) సాయంత్రం 5 గంటల తర్వాత అంగీకరించబడవని వెల్లడించారు.

## అందెశ్రీ మరణం తీరనిలోటు

**-మొదటి పేజీ తరువాయి:** రాజకీయాల పై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారని తెలిపారు. అందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పుకొచ్చారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారని వివరించారు. దురదృష్టవశాత్తూ ఆ పుస్తకం పూర్తి కాకుండానే వారు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంటే అందెశ్రీకి ఎంతో అభిమానం ఉందని తెలిపారు. చాలా పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆయన వచ్చారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, ప్రజల హృదయాలను గెలుచుకున్నారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలని, ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రతి క్షణం అందెశ్రీ ఆలోచించేవారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

**-మొదటి పేజీ తరువాయి:** ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ ప్రధాన మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. కాగా.. ప్రముఖ కవి అందెశ్రీ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఇంట్లో కుప్పకూలి పడిపోయిన ఆయనను కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. ఆయన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల రాజకీయ నేతలు, సాహితీ వేత్తలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

**-మొదటి పేజీ తరువాయి:** అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**-మొదటి పేజీ తరువాయి:** 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

# తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

**-మొదటి పేజీ తరువాయి:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు.

## అందెశ్రీ మృతి పట్ల పలువురు సంతాపం

**-మొదటి పేజీ తరువాయి:** ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణంపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా మహోన్నతమైన పాత్రను నిర్వర్తించారు. అంతేకాకుండా తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా తెలంగాణ 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారానికి అందెశ్రీని ప్రతిపాదించింది. 'మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు', తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అందెశ్రీ మృతి పట్ల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతాపం వ్యక్తం చేశారు. సాహితీ వనంలో మహా వటవృక్షం కూలిందన్నారు. అందెశ్రీ మరణం పట్ల మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కేంద్ర మంత్రి బండి సంజయ్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌండ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణం పట్ల మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజలు గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించారని చెప్పారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆయన సాహితీ సంపద, జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గెండెల్లో చిరస్మరణీయంగా ఉండి పోతారని చెప్పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

**-మొదటి పేజీ తరువాయి:** మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

## 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

**-మొదటి పేజీ తరువాయి:** కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

## కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

**-మొదటి పేజీ తరువాయి:** కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించి నట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.

## ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం

**-మొదటి పేజీ తరువాయి:** హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం..అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పొరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని.. జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన నిధులు సేకరించారు. వ్యక్తుల్లో తీవ్రవాద భావజాలాన్ని ప్రేరేపించి ఉగ్రసంస్థల్లో చేర్పించడం, లాజిస్టిక్స్ ఏర్పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు ఐఈడీల తయారీకి అవసరమైన పదార్థాల సేకరణలో పాల్గొన్నట్లు గుర్తించాం. ఈ కార్యకలాపాల సమన్వయం కోసం నిందితులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్లను ఉపయోగించారని పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఉగ్ర పోస్టర్లు అంటించిన డాక్టర్‌ను విచారిస్తే భారీ ఆయుధ డంప్ వెలుగులోకి.. వచ్చింది. అరెస్టైన వైద్యుల్లో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంకు చెందిన డా.ఆదిల్, పుల్వామాకు చెందిన డా.ముజమ్మిల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డా.షాహీన్ ఉన్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్ అహ్మద్ అద్దె నివాసంలో పోలీసులు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇతడు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో బోధకుడిగా పనిచేస్తున్నాడు. శ్రీనగర్‌లో జైషే మమహ్మద్ పోస్టర్లు వేసిన కేసులోనూ వాంటెడ్‌గా ఉన్నాడు. ఇతడిని అరెస్టు చేసినట్లు అంతకుముందు ఫరీదాబాద్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. మరోవైపు.. షాహీన్ కారులో ఓ ఏకే-47 రైఫిల్ లభ్యమైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఆయా ప్రాంతాలతోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్‌లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించాం. ఈ క్రమంలోనే మరికొంతమంది నిందితుల పాత్ర బయటపడింది. వారినీ అరెస్టు చేస్తాం. ఇప్పటివరకు ఓ చైనీస్ స్టార్, బెరెట్టా పిస్టల్స్, ఏకే 56, ఏకే క్రింకోవ్ రైఫిళ్లు, 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. నిధులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి తెలిపారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# బోధన్ డివిజన్. విద్యార్థి సంఘం బిడిఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

-జిల్లా అధ్యక్షులు సంజయ్ తలారే ప్రకటన.
ఎన్నికల మీద ఉన్న చిత్తశుద్ధి విద్యా రంగం పైన లేని రాష్ట్ర ప్రభుత్వం.

నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):-

బోధన్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధన్ డివిజన్ బిడిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం బోధన్ డివిజన్ సోమవారం రోజున జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం 24 మంది విద్యార్థుల తోటి నూతన బీడీఎస్ఎఫ్ బోధన్ డివిజన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు సంజయ్ తలారే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీకి స్వాగతిస్తూ ఈ కమిటీ ఇకనుంచి బోధన్ డివిజన్ కేంద్రంగా విద్యార్థి ఉద్యమాలకు నాంది పలుకు తుందని తెలియజేశారు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే ఫీజు రిమాండ్మెంట్ స్కాలర్షిప్ 8800 కోట్ల బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థుల సవతి తల్లి ప్రేమ చూపించడం కరెక్ట్ కాదని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువు కోవాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులను ఎందుకు చిన్న చూపు చూస్తున్నాయని ప్రశ్నించారు వారికి రావాల్సిన స్కాలర్షిప్లను దఫల వారీగా విడుదల చేయాలని



అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు మేస్చార్జులను పెంచాలని మరియు ఏదైతే గత ప్రభుత్వం జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని చెప్పిందో దాన్ని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందిస్తామని చెప్పడం జరిగిందని కానీ ఎక్కడ కూడా ఆ పథకాన్ని అమలు చేసిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు అదేవిధంగా విద్యకు పెద్ద పీఠం వేస్తా మంటూ ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల కావచ్చు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలు కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి బాధ్యత ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువు తున్నటు వంటి విద్యార్థులకు ఇప్పటికే 250 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని వెంటనే వాటిని కూడా విడుదల చేసి ఆ విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కళాశాలలకు సుమారు 350 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని కూడా దఫల వారీ గా విడుదల చేసి విద్యార్థులకు వారి తండ్రి దారులకు న్యాయం చేకూర్చాలని లేనియెడల బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా కార్యక్రమాలకు పిలుపు నిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం నూతన డివిజన్ కమిటీని ప్రకటించారు నూతన బోధన్ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా సౌజన్య, సాయి వివేక్, ఉపాధ్యక్షులుగా:-జ్యోతి, సంతోష్, దీపక్. సహాయ కార్య దర్శిలుగా స్వాతిక, దినేష్, రోజా. కోశాధికారిగా డాన్. ప్రచార కార్యదర్శులుగా అన్నం, నరేందర్ కమిటీ సభ్యులుగా అశ్విత ,కీర్తన ,దీపక్, హాని స్రవంతి ,సాయి ,వర్ధన్ సుప్రియ, శిరీష ,గంగోత్రి సాయిబాబా, మహేష్ మొత్తం 24 మంది విద్యార్థుల తోటి బోధన్ డివిజన్ ( బీడీఎస్ఎఫ్ ) బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. ఇకనుంచి ఈ బోధన్ డివిజన్ కేంద్రంగా పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంబ్లే లాలు, కళ్యాణ్, సంజు, మంగేష్ తదితరులు పాల్గొన్నారు

# "జయ జయ హే తెలంగాణ"సృష్టికర్త ప్రముఖ రచయిత అందెశ్రీ కన్నుమూత

-ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయిన అందెశ్రీ..
-గాంధీ ఆసుపత్రికి తరలించిన కుమారులు..
చికిత్స పొందుతూ మృతి..
-ప్రభుత్వ లాంఛనాలతో అందెశ్రీకి అంత్యక్రియలు..
-అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/కూకట్ పల్లి/ మల్కాజ్ గిరి/మలుపు నవంబర్10:



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రస్థానంలో అపూర్వమైన ముద్ర వేసిన కవి, రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ" సృష్టికర్త అందెశ్రీ (64) సోమవారం తెల్లవారుజామున కన్ను మూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాదులోని లాలాగూడలో నివసిస్తూ ఆరోగ్య సమస్యల తో చికిత్స పొందుతున్నారు. ఈ ఉదయం సుమారు 7:25 గంటలకు గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే గీతం.. "జయ జయ హే తెలంగాణ" ద్వారా అందెశ్రీ ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా రాష్ట్ర అధికార గీతంగా ఆయన రచన ఎంపిక కావడం, ఆ గీతం ప్రతి తెలంగాణవాడి మనసులో మమేకమైపోవడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవం. అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లన్న 1961 జులై 18 తేదీన జన్మించిన అందెశ్రీ స్వస్థలం మద్దూరు మండలం (మునుపటి వరంగల్ జిల్లా) రేబర్తి గ్రామం. చిన్ననాటి నుంచే ఆయన సాహిత్యంపై మక్కువ పెంచుకొని కవిత్వం, పాటల ద్వారా తెలంగాణ ప్రత్యేకత, భాష, సంస్కృతి, గౌరవాన్ని ప్రపంచానికి చాటారు. పల్లెటూరి మనుగడ, తెలంగాణ భాష సౌందర్యం, రైతు జీవన విలువలు ఆయన రచనల్లో ప్రతిఫలించాయి. తెలంగాణ ఉద్యమ కాలంలో ఆయన రచనలు ప్రజల్లో చైతన్యం నింపాయి. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కార్యకర్తకు ఆయన గీతాలు నినాదాలుగా మారాయి. "జయ జయ హే తెలంగాణ" పాట తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో ప్రతి ఊరిలో, ప్రతి మనసులో వినిపించి ప్రజల్లో గర్వభావాన్ని కలిగించింది. ఆయన సాహిత్య సేవలకు ఎన్నో పురస్కారాలు లభించాయి. 2006లో 'గంగ' సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, తెలంగాణ ప్రభుత్వం నుంచిపలు సాంస్కృతిక అవార్డులు అందుకున్నారు. సాధారణ జీవితం గడిపినప్పటికీ ఆయన ఆలోచనలు, భావాలు,రచనలు మాత్రం అమరమయ్యాయి. సోమవారం ఉదయం గాంధీ ఆసుపత్రిలో ఆయన ప్రాణం విడిచారన్న వార్తతో సాహిత్య, సాంస్కృతిక వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ నాయకులు, కవులు, రచయితలు, తెలంగాణ అభిమానులు ఆయన మరణంపై సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో అందెశ్రీ పేరు బంగారు అక్షరాలతో నిలిచిపోతుంది. ఆయన రచనల ద్వారా తెలంగాణ మట్టిలోని మాధుర్యం, మనసులోని మమకారం ఎప్పటికీ నిలిచేలా ఉంటుంది. అందెశ్రీ కి తెలంగాణ ప్రజల నివాళి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం "జయ జయ హే తెలంగాణ జయ జయ హే తెలంగాణ ప్రజల గీతం, అందెశ్రీ కీర్తి చిరంజీవి".... మాయమైపోతున్నడమ్మ మనిషన్నవాడు... అని మనసుల్ని తాకిన గొప్ప కవి, లిగాయకుడు అందెశ్రీ, తిరిగిరాని లోకాలకు పయనం అవుతూ మాయమైపోయారు...

# ఉన్నత పాఠశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం

వాంకిడి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం, మానవ అక్రమ రవాణా విభాగం, కళాబృందం పాల్గొన్నారు. డ్రగ్స్, బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. అమ్మాయిలు బాల్యంలోనే చదువు ఆపకుండా ఉన్నత విద్య



కొనసాగించాలని సూచించారు. బాల్యవివాహాలు సామాజిక నేరమని గుర్తు చేశారు. చిన్న వయసులో ద్విచక్రవాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తపడాలని విద్యార్థులను హెచ్చరించారు. ఓటిపీ, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని



సూచించారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ ఎస్సై పోషన్న, రామచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సంఘవి, రజిత తదితర పోలీసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నటరాజ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్ మరియు విద్యార్థులు హాజరయ్యారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష జరిమానా

కామారెడ్డి టౌన్, నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపినటువంటి 24 మందిని సోమవారం రోజున స్థానిక కోర్టు యందు హాజరుపరచగా అందులో ఇద్దరు వ్యక్తులు బాలకృష్ణ మరియు తిరుపతి రెడ్డికి ఒక్కరోజు చొప్పున జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా అదే విధంగా మిగిలిన 22 మందికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించినది. కావున కామారెడ్డి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరిగి తమ యొక్క విలువైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల యొక్క ప్రాణాలను పోగొట్టుచున్నారు కావున ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడిపి మీరు మీ యొక్క కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉండాలని



మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారికి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి కౌన్సిలింగ్ ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమకొండలోపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కామారెడ్డి ,నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి 2005- 06 బ్యాచ్ విద్యార్థులు 74 మంది స్థానిక దోమకొండ మండల కేంద్రంలోని పెరిక ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను ఒకే వేదికపైకి స్వాగతించారు. ఘనంగా సన్మానించారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చక్రపాణి,యాదగిరి, విజయ్ కుమార్,సామల శ్రీనివాస్, జగదీశ్వర్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని 2005-06 ఎస్ ఎస్ సిదోమకొండ బ్యాచ్ 74 గురు విద్యార్థులు నిర్వహించారు.

# కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బలరాం జాదవ్

-ఇందూర్ మహేష్ అనే వ్యక్తి ఇల్లు అగ్ని ఆహుతైయింది..



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 10 :-

బోథ్ మండలం మర్లపల్లి గ్రామంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో ఇందూర్ మహేష్ అనే వ్యక్తి ఇల్లు అగ్నికి ఆహుత్తైందన్న విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారిని ఓదార్చడానికి ఆ గ్రామానికి వెళ్ళారు. మహేష్ కుటుంబం పరిస్థితి చూసి చలించిన బలరాం ఆ కుటుంబాని ఆర్థిక సాయం చేసారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో కట్టుబట్టలతో బయటపడిన కుటుంబానికి మర్లపల్లి పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఆర్థిక సహాయం అందివ్వడం గమనార్హం అన్నారు. బలరాం మాట్లాడుతు ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని వారు సాయం చేయడంలో ముందుంటారని అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని వారిని అభినందించి ధన్యవాదాలు తెలపడం జరిగింది. రోడ్డునపడ్డ మహేశ్ కుటుంబానికి తహసిల్దార్ చొరవ తీసుకొని సహాయం త్వరగా అందేట్టు చూడాలని అన్నారు.

# హెచ్ బి కాలనీకి చెందిన ఇక్బాల్ కుటుంబాన్ని పరామర్శించిన మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీ చెందిన కాంగ్రెస్ నాయకుడి ఇక్బాల్ తల్లి మొన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇక్బాల్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో హెచ్ బి కాలనీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ కాశెట్టి ప్రసాద్ విట్టల్ నాయక్ అజ్జీద్ కిషోర్ సురేష్ గౌడ్ అలీమ్ సమ్మయ్య జెమిని శివ రాజేష్ శ్రీను,ముర్తజా పాల్గోన్నారు.

# మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని కెవిపిఎస్ నాయకుల విజ్ఞప్తి

వాంకిడి, నవంబర్ 10 (తెలంగాణ):-



వాంకిడి మండలంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ జ్యోత్స్న పాటిల్ ను సోమవారం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మండలంలో అభివృద్ధి కొరవడిందని, గ్రామాలకు రహదారులు లేకపోవడం, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా సరిగా జరగకపోవడం వంటి మండలం లో ఉన్న సమస్యలను వివరించారు. మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. దీనిపై ఎంపీడీఓ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెవిపిఎస్ నాయకులు వడ్లూరి రమేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కమ్మ కులం అన్ని కులాలకు ఆదర్శం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్10 తెలంగాణ పత్రిక

కమ్మ కులం వారు అన్ని కులాలకు ఆదర్శంగా ఉండాలని టీజీవో స్టేట్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. సందర్భంగా రామంతపూర్ శుభం ఫంక్షన్ హాల్ లో ఆదివారం హబ్సిగూడ కమ్మ వారి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి టీజీవో రాష్ట్ర ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్మ వారి క్యాలెండర్ 2026 ను ఆవిష్కరించారు. ఉభయ రాష్ట్రాల నుంచి వివిధ జిల్లాల కమ్మ కులస్తులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు చిన్న పిల్లల పాటలు చూపారులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కమ్మ వారి అసోసియేషన్ అధ్యక్షులు శివ నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ఏలూరు విజయభాస్కర్, కామని శ్రీనివాసరావు ఘట్టమనేని కృష్ణ, పోలవరపు శ్రీనివాస ప్రసాద్ కమిటీ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# నూతన ఆర్ఎస్ రాయల్ మీట్ అండ్ లైఫ్ ఫిష్ షాపు ప్రారంభం

-ముఖ్యఅతిథిగా భాగయత్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక

ఉప్పల్ బాగయత్తు మెయిన్ రోడ్డులో ఆర్ఎస్ రాయల్ మీట్ మార్ట్ అండ్ లైవ్ ఫిష్ ను భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేకల మధుసూదన్ రెడ్డి ఏలూరు రజిత నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై షాప్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాజేష్ శ్రవణ్ భూక్య రాజేష్ శంకర్ పాపిరెడ్డి బంగ్లా శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి బిక్షపతి సత్తిరెడ్డి బిల్డర్ అశోక్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఆ షాపులో ఫ్రెష్ గా నాణ్యత గల ఫిష్ ను మీట్ అందరికీ అందుబాటు ధరలో అమ్ముతామని అన్నారు.

# సంగారెడ్డిలో మహారాణి బట్టల షోరూం పునా ప్రారంభం



సంగారెడ్డి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి



సంగారెడ్డి పట్టణంలో లోపలికి ఉన్నటువంటి మహారాణి బట్టల షోరూం మెయిన్ రోడ్డుకు వచ్చి సుమారుగా టిటిడి కళ్యాణ మండపానికి దగ్గరలో ఏర్పాటు చేయడం జరిగినది. ప్రారంభోత్సవంలో పాల్గొన్నటువంటి, పాస్టర్స్ వచ్చి ప్రార్థన గేయాలతో ఆలపించి షోరూమ్ ను రిబ్బన్ కటింగ్ చేసి ఓపెనింగ్ చేశారు. అలాగే మనుషుల అందడంతాలతో సంగారెడ్డి పట్టణంలో అతిపెద్ద షో రూమ్ గా ఎదగాలని ఇలాంటప్పుడు అందరూ వినియోగదారులు వచ్చి షోరూమ్ లో వస్తువులు తక్కువకు దొరుకుతాయి కాబట్టి తీసుకొని షాపును ఆశీర్వదించి వెళ్లాలని పాస్టర్స్ తెలిపారు. ఇలాంటి అప్పుడు షోరూం యజమాని ఏనా ఆయన మాట్లాడుతూ పూర్వం అక్కడ లోపలికి పెట్టడం మూలంగా షాపింగ్ సరిగా జరగలేదు కాబట్టి ఇక్కడ పున ప్రారంభం చేశామని ఇలాంటప్పుడు ఆ యొక్క క్రీస్తు దైవం వల్ల మహారాణి షోరూం అభివృద్ధి చెందాలని కొనియాడారు. సంగారెడ్డిలో ప్రతి షాపులు ముందుకు వెళ్తాయి గాని వెనుకకు రావని ఇలాంటప్పుడు మంచి టైం లో మంచి ప్లేస్ లు షో రూమ్ ఓపెనింగ్ చేయడం అదృష్టకరమని వారు భావించారు. ప్రారంభోత్సవానికి ముందే అతిథులు రావడం మూలంగా వారిని ఓపికతో ఉండమని ప్రార్థన చేసే వరకు ఆగమని చెప్పి ప్రార్థన అయిన తర్వాత మహా షో రూమ్ గా ఏర్పడినటువంటి మహారాజా షో రూమ్ అందరు ప్రజలు ఎగబడి చీరలు బ్లౌజులు సెట్స్ అన్ని కోరుకుంటున్నారు. ఇలాంటి అప్పుడు మనం కూడా ఆ యొక్క షో రూమ్ లో వెళ్లి ఒక వస్తువు కొనుక్కొని ఆశీర్వదించి రావాలని తెలపడం జరిగినది. ప్రతి వస్తువుపై తగ్గింపు ధరలతో ఉండడం ఆనందకరమని ప్రజలు అంటున్నారు. ఒక్క రూపాయికి బ్లౌజ్, సీరయ్యంతకు పది రూపాయల 10 రూపాయలకే సారి, మరియు వంద రూపాయలకే పట్టు చీరలు. మహారాణి ఫ్యాషన్ షో రూమ్ లో అన్ని దొరుకుతాయి కాబట్టి అందరూ తీసుకోవాలని తెలిపారు.

# 42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలి

-బిఎల్ పి,పార్టీ ఆద్వర్యంలో కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

కామారెడ్డి ,నవంబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బిసిలకు 42% విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు)బిఎల్పి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం బిఎల్ పి కామారెడ్డి జిల్లా కమిటి, ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా చేసి కలెక్టర్ లేనందున %జీజ%,గారికి వినతిపత్రం అందజేసినారు,ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాన్ని పంపి చాలని విజ్ఞప్తి చేశారు. బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి అనంతరం బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నాగారపు యెల్లయ్య, జిల్లా కార్యదర్శి, వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ 2025లో బిసి కులాల ప్రజలకు విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో42% రిజర్వేషన్లు



అమలు చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో బిల్లులను ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ లకు పంపి7 నెలల అవుతున్న కేంద్ర ప్రభుత్వం వద్ద గత 7 నెలలుగా పెండింగ్ లోనే ఉన్నదన్నారు.ఈ నేపథ్యంలో రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లులను 9వ షెడ్యూల్ లో చేర్చందకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, బహుజన లెఫ్ట్ పార్టీ– బిఎల్ పి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లకు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఈ కింద పేర్కొన్న విధంగా డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని పంపాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వద్ద 7 నెలలుగా పెండింగ్ లో 42% బిసి కులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలి 42% బిసి కులాల రిజర్వేషన్లలో ఏ.బి.సి.డి,ఈ వర్గీకరణతో చట్టం చేయాలి కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం సంవత్సరానికి రూ 20 వేల కోట్ల బిసి కులాల ప్రజల విద్య ఉద్యోగ ఉపాధి కోసం రెండు సంవత్సరాలకుగానూ వెంటనే 40,000 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలి రాష్ట్రంలోని నిర్మాణ రంగం తోపాటు అన్ని రకాల ప్రభుత్వ కాంట్రాక్టులలో బిసి కులాల ప్రజలకు వర్గీకరణతో కూడిన 42% రిజర్వేషన్లు అమలు చేయాలి రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పదవుల్లో 90% బిసి,ఎస్సీ, ఎస్టీల తోనే భర్తీ చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా నాయకులు ,స్వామి, గంగాధర్, గంగమణీ, స్వప్న, లక్ష్మి, చిన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# “ఎస్బీఐ పాయింట్”లో స్కామ్: ‘అకౌంట్’ ఫారాల ధర ?20! పేదలకు కౌంటర్లో ‘నో’, బయట ‘యస్’

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 10:

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని ఎస్బిఐ బ్యాంక్ ?ఇది ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న బహిరంగ దోపిడీకి నిదర్శనం! స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) జన్నారం బ్రాంచ్‌లో కొత్త బ్యాంకు ఖాతా తెరవాలంటే, దరఖాస్తు ఫారం కౌంటర్లో ఉచితంగా దొరకదు. దాన్ని పొందాలంటే, బ్యాంకు బయట ఉన్న ప్రైవేట్ ‘ఎస్బిఐ పాయింట్’లో 20 చెల్లించాల్సిందే! పేదలకు ‘నడిచే’ పరీక్ష జన్నారం పరిధిలోని 29 గ్రామ పంచాయతీల నుండి వచ్చే నిరుపేదలు, నిరక్షరాస్యులు, ముఖ్యంగా తమ పిల్లల స్కాలర్‌షిప్‌ల కోసం కొత్త ఖాతాలు తెరవడానికి వస్తున్నారు. బ్యాంకు కౌంటర్లో సిబ్బంది సమాధానం: “ఫారాలు లేవు. నిన్న అయిపోయాయి. రేపు రండి.” గామస్తుల దీనగాథ: “మాకు చదువురాదు. కూలి పనులు మానుకుని మూడు రోజులుగా వస్తున్నాం. కానీ రేపు రమ్మంటూ తిప్పి పంపుతున్నారు. ఈ ఊరిలోని మనుషులమనే కనికరం కూడా లేదు.” బయట ‘ప్యాకేజీ’ వ్యాపారం: అయితే, బ్యాంకు



ప్రాంగణం దాటి బయటకు రాగానే కథనం మారిపోతుంది. ఏ ఫారాలు అయితే బ్యాంకు లోపల ‘లేవు’ అంటున్నారో, అవే ఫారాలు అక్కడ ఉన్న ప్రైవేట్ నెట్ సెంటర్లు/సీఎస్పీ (CSP) పాయింట్లలో ‘సమృద్ధిగా’ లభిస్తున్నాయి. 20 ఆఫర్!: అకౌంట్ ఓపెనింగ్ ఫారం కావాలంటే, వారికి 20 చెల్లించాలనేది ఇక్కడ నిబంధన! సాక్షాత్తూ ఎస్బిఐ బ్యాంకు ముందే, దాని ప్రాథమిక సేవను ప్రైవేట్ వ్యక్తులు అమ్ముకుంటున్నారు. ‘ఫారం లేదని’ చెప్పడానికి, ఆ ఫారాన్ని 20కి అమ్ముకోవడానికి మధ్య ఏమైనా ‘అదృశ్య ఒప్పందం’ ఉందా? అనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. మేనేజర్ మౌనం: ‘ధనార్జనే’ ధ్యేయమా? ఒక ప్రభుత్వ బ్యాంకులో, ముఖ్యంగా పేదలు అధికంగా ఆధారపడే బ్రాంచ్‌లో, అత్యంత ముఖ్యమైన సేవ కోసం ఫారాల కొరత రావడం, అదే సమయంలో పక్కనే అవి అమ్ముడుపోవడం అనేది వ్యవస్థలోని భారీ లోపాన్ని లేదా ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. ప్రతిరోజు పదుల సంఖ్యలో పేద ప్రజలు ఈ దోపిడీకి గురవుతున్నారు. ఒక్కో ఫారంపై ?20 వసూలు చేస్తే, ఈ ‘చిన్న వ్యాపారం’ ద్వారా వస్తున్న లక్షలాది రూపాయల ఆదాయం ఎక్కడికి పోతోంది? బ్యాంకు మేనేజర్ ఈ తంతుపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇది కేవలం ‘ఫారాల కొరత’ మాత్రమేనా, లేక చదువు రాని నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న '20 స్కామ్'లిగా దీన్ని పరిగణించాలా? జిల్లా ఎస్బిఐ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, ప్రజలకు ఉచితంగా ఫారాలు అందేలా చూడాలని, ఈ దోపిడీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, జన్నారం ఎస్బిఐ త్వరలోనే లి'పేదలను దోచుకునే సంస్థ'లిగా చరిత్రలో నిలిచిపోయే ప్రమాదం ఉంది.

# సాయి బాబు కుటుంబాన్ని ఆదుకుంటాం

-ముగ్గురు పిల్లలను చదివిస్తా

-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక

ఉప్పల్ లోని ఇందిరా నగర్ కు చెందిన వెల్దండ సాయి బాబు మూడు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు సాయి బాబుకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం సాయి బాబు కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు కుటుంబ పరిస్థితులను అడిగి



తెలుసుకున్నారు చిన్న వయసులోనే సాయి బాబు మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు సాయి బాబు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అంద చేశారు. ముగ్గురు పిల్లలను తన సొంత ఖర్చులతో చదివిస్తానన్నారు. ఈ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ తోకట రాజు మద్దూరి కుమార్ గంజాయి ప్రకాష్ ఎల్లండా రాజు దప్పు నందు, ఒక్కస్ నరేందర్ అలుగుల అనీల్ కుమార్ మండల నాగరాజు జాజర్ల సాయికుమార్ తోకట రాము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

-న్యూ విజయపురి కాలనీలో రూ.కోటి 80 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

-పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఉప్పల్ డివిజన్ న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు న్యూ విజయపురి



కాలనీలో తొందరలోనే కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్ తెల్కల మోహన్ రెడ్డి నాగి రెడ్డి పబ్బు నర్సింహ సల్ల ప్రభాకర్ రెడ్డి వర్కాల మదన్ గౌడ్ పాపయ్య శంకరయ్య పూస సతీష్ భాస్కర్ దానయ్య నర్సింహ కురుమ వెంకటేశ్వర రావు పద్మ సుమిత్ర సావిత్రి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బీరంగూడలో కార్తీక సోమవారం

-భక్తుల రద్దీ - ప్రత్యేక అభిషేకాలు, రుద్రహోమం - మహా అన్నదానం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 10 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీ కనిపించింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, మృత్యుంజయ సహిత



శ్రీ రుద్రహోమాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు హోమంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలోని అన్నదాన సత్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు ఆలయ మండపంలో దీపాలను వెలిగిస్తూ స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ ఆకస్మిక మరణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందె శ్రీ 64 కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం తెల్లవారుజామున స్పృహ తప్పి పడిపోయారు దీంతో కుటుంబీకులు గాంధీ ఆసుపత్రికి తరలించగా గుండెపోటుతో మరణించినట్లుగా వైద్యులు వెల్లడించారు నాలుగు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడు తున్నట్లు గా చెప్పారు ఈయన స్వస్థతలకు రేబర్తి సిద్దిపేట జిల్లా గతంలో ( వరంగల్ జిల్లా ) 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జననం జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ఇటీవల



రూ.కోటి పురస్కారం అందించిన ప్రభుత్వం అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ 2015లో దాశరథి సాహితీ పురస్కారం అందుకున్న అందెశ్రీ 2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం 2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లోక్ నాయక్ పురస్కారం అందుకున్న అందెశ్రీ ప్రభుత్వ మార్చడాలతో అంత్యక్రియలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం

# విద్యార్థులకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు ఇంకెప్పుడు?

-ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి
-విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల్ని సీజ్ చేయాలి
-విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలి
-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 10, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు కావస్తున్న విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారాయని అందులో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, నేడు సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న అపాయింట్ లు ఇవ్వక సమస్యలు పరిష్కారం కావడం లేదని రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నీ నియమిస్తానే సమస్యలు పరిష్కారం అవుతాయని, విద్యను వ్యాపారంగా మారుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారని.





కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిందని విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్టాప్ లు, ప్రతి విద్యార్థి ఇంటింటికి ఉచిత వైఫై, ఐదు లక్షల విద్య భరోసా కార్డు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలైనా ఒక్క హామీ అమలు చేయలేదని విద్యార్థులకు ఇస్తామన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు , స్కాలర్షిప్స్ ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ హాస్టల్ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని హాస్టల్ విద్యార్థులందరికీ చలికాలం దృష్ట్యా ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదని సీఎంకు విద్యారంగ సమస్యలపై కలిసి విన్నవించే పరిస్థితి లేదని విద్యాశాఖ ప్రత్యేక మంత్రి కేటాయించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, రాష్ట్రంలో నిబంధనలు,నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని మణికంఠ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిత్య, బండి ప్రణయ్, తాలూక శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రజావాణి కి 31దరఖాస్తులు

సంగారెడ్డి నవంబర్ 10, (తెలంగాణ పత్రిక) ప్రతినిధి...

జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ...



ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలి. పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారు లకు సరైన సూచనలు అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 31 దరఖాస్తులు స్వీకరించబడ్డాయని, వాటిని సంబంధిత శాఖలకు పంపించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి, రెవెన్యూ, పోలీస్,పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ శాఖల అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం పై గ్రామ సభ నిర్వహణ

వాంకిడి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి గ్రామపంచాయతీలో సోమవారం ఉపాధి హామీ 2026-27 సంవత్సరానికి సంబంధించిన పనులపై గ్రామసభను మండల ఏపీఓ శ్రవణ్కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో మొత్తం 266 పనులున్నాయని తెలిపారు. 2026-27 సంవత్సరానికి రూ.1 కోటి 77 లక్షల 75 వేల 300 రూపాయల బడ్జెట్ కేటాయించారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో 575 జాబ్ కార్డులు, 919 ఉపాధి కూలీలున్నారని వివరించారు. ఇందిరమ్మ



ఇళ్లలో ఉపాధి హామీ కూలీలకు 90 రోజులపాటు నిరంతర పనులు కల్పిస్తున్నామని తెలిపారు. పథకం పారదర్శకత కోసం ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని ఆయన సూచించారు. సింగల్ విండో చైర్మన్ జబోరె



పెంటయ్య, గ్రామ పంచాయితీ కార్యదర్శి శివకుమార్, ఉపాధి హామీ పథకం టి ఏ వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ కూలీలు, శంకర్ ప్రభాకర్, వసంత్ గ్రామ పంచాయతి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి అందెశ్రీ మృతి పట్ల ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి సంతాపం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 10 తెలంగాణ పత్రిక:

ప్రజా కవి, తెలంగాణ రాష్ట్ర గీతం “జయ జయహే తెలంగాణ” రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ గారి హఠాన్మరణం తెలంగాణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. తన అద్భుతమైన రచనల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరినిచ్చిన అందెశ్రీ గారి మృతి సమాజానికి, సాహిత్య రంగానికి తీరనిలోటుగా నిలిచిందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) గారి అకాల మరణం పట్ల ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందెశ్రీ మృతి సాహిత్య లోకానికే కాక తెలంగాణ సమాజానికీ తీరనిలోటు అని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

-పేకాట ఆడితే సాహించేది లేదు
-ఎస్. ఐ కాశీనాథ్



జహీరాబాద్ నియోజకవర్గం,తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్ 10,

జహీరాబాద్ మండలంలోని సజ్జరావ్ పేట్ తండా లో పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకొన్న స్థానిక రూరల్ ఎస్.ఐ కాశీనాథ్ గారు పేకాట ఆడుతున్న స్థలం యొక్క ఆచూకీ తెలుసుకొని ఆకస్మిక దాడులు చేయగా 9 మంది జూదరులను, మరియు అక్షరాల లక్ష మూడు వేల ఆరువందల ముప్పై రూపాయలు (Rs.1,03,630/-) నగదు, 08 మొబైల్స్ ఫోన్ లను సీజ్ చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ రూరల్ ఎస్.ఐ కాశీనాథ్ గారు తెలిపారు.

# దాతలు ముందుకు రావాలి:జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 10:

న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఈ రోజు ప్రముఖ సంఘ సేవకులు,లయన్స్ క్లబ్ ప్రతినిధి పృథ్వీనాథ్ సతీమణి స్వర్గీయ సుమిత్ర జ్ఞాపకార్థం కుటుంభ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు వచ్చి వారి కుటుంభ సభ్యుల జ్ఞాపకార్థం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంనిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పృథ్వీనాథ్ కుటుంభసభ్యులు సునీల్ కుమార్అనిల్ కుమార్,అనిత,శ్యామ్ సుందర్,ఆలయ కమిటీ సభ్యులు అజిత్,పుట్టి నర్సింహా, ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్,కృష్ణ ముదిరాజ్,సాయిబాబా యాదవ్,మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# గణితంలో డాక్టరేట్ సాధించిన స్వప్న దాచేపల్లి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 10 తెలంగాణ పత్రిక



గీతం విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని స్వప్న దాచేపల్లి పీహెచ్.డీ. పట్టా సాధించారు. “మైక్రోపోలార్, నానో ఫ్లూయిడ్ సమస్యలపై వేడి, ద్రవ్యరాశి బదిలీ విశ్లేషణ యొక్క గణన పరిష్కారాలు” అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. గోవర్ధన్ మార్గదర్శకత్వం వహించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. డాక్టర్ స్వప్న చేసిన అసాధారణ పరిశోధన గణిత శాస్త్రరంగానికి విశేషమైన ప్రాధాన్యం సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సంక్లిష్ట ద్రవ ప్రవాహ వ్యవస్థల కోసం గణన పద్ధతుల అభివృద్ధికి ఆమె కృషి దోహదపడుతుందని చెప్పారు. ఈ పరిశోధన ఫలితాలు పారిశ్రామిక ప్రక్రియలు, బయోమెడికల్ ఇంజినీరింగ్, థర్మల్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లలో ఉపయోగకరమని తెలిపారు. స్వప్న దాచేపల్లి పీహెచ్.డీ. సాధించినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్.వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ఆమెను అభినందించారు. గీతం విశ్వవిద్యాలయం నైపుణ్యం, ఆధునిక పరిశోధన సంస్కృతికి ఈ విజయం నిదర్శనంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

-రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సాయికి సన్మానం

-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ, నవంబర్,10, తెలంగాణ పత్రిక.



వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019-2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరపున అవార్డు తీసుకోవడం ఆనందనీయమని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక :

చర్లపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మి నగర్ లో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వార్ల అభయ ఆంజనేయ స్వామి నవగ్రహ విగ్రహ ప్రతిష్టపన మహోత్సవం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వార్ల ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెలకొరిగిన విద్యుత్ తీగలు పట్టించుకోని విద్యుత్ అధికారులు




తెలంగాణ పత్రిక మొగుడంపల్లి మండల ప్రతినిధి నవంబర్ 10,

జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం లోని గోడిగార్పల్లి గ్రామం శివారులోని వ్యవసాయ భూముల్లో విద్యుత్ తీగలు మొత్తం నేలకి ఓరిగిన పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 03సంవత్సరాల నుండి రైతులు ఎంతో ఇబ్బంది ఉందని తమ యొక్క వ్యవసాయ భూమిలో ట్రాక్టర్లు దున్నడానికి రావడం లేదని దానివలన ఎంతో ఇబ్బంది జరుగుతుందని చెపుతున్న ఏ అధికారి పట్టించుకోవడం లేదు. కావున ఇప్పటికైనా సంబందించిన లైన్ మెన్, అధికారులతో చెప్పి వెంటనే విద్యుత్ స్థంభాలను దగ్గరగా వేయించి విద్యుత్ తీగలను పైకి చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకొంటున్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న

-నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చేర్మెన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి

శివంపేట/తెలంగాణ పత్రిక 10



శివంపేట మండలంలోని గోమారం గ్రామానికి చెందిన నిరూడీ లక్ష్మి కి గతంలో అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలో వెద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వనికి దరఖాస్తు చేసుకోగ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవ్వుల రాజిరెడ్డి గారి సహకారంతో మంజూరు అయినా రూ.60 వేల సీఎం రిలీప్ పండ్ చెక్కున్ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంలో మాధవ రెడ్డి మాట్లాడుతు పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందనరూ ఈ కార్యక్రమంలో గోమారం మాజీ ఎంపీటీసీ దొంతిరెడ్డి నర్సింహారెడ్డి. గోమారం మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు. దొంతి రెడ్డి శ్రీధర్ రెడ్డి. ఆంజనేయులు.నాగరాజు. కుంటి శ్రీనివాస్. నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కుంటల జలపాతం రోడ్డులో రోడ్డు ప్రమాదం

-ప్రభుత్వ దవాఖానలో వైద్య సిబ్బంది లేకపోవడం పై ఆవేదన...

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 10 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలం కుంటల జలపాతం వెళ్లే దారిలో మధ్య మార్గంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సావర్గం గ్రామానికి చెందిన జాదవ్ అనిల్ అనే యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే ఆయనను సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడ డ్యూటీ వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో పాటు, ఫోన్ కాల్‌లకు కూడా స్పందించలేదని బాధితులు తెలిపారు. ప్రభుత్వ దవాఖానలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కేవలం ఒక అటెండర్ మాత్రమే ఉన్నాడని వారు వాపోయారు. ఈ విషయాన్ని బాధితులు లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ కు తెలియజేయగా, ఆయన ఆస్పత్రి అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించారు. ప్రభుత్వ సిబ్బంది నిర్లక్ష్యంపై మహేందర్ జాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,



"ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి వైద్య సేవల్లో ఇలా నిర్లక్ష్యం ఎందుకు?" అని ప్రశ్నించారు. తదుపరి, డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో బాధితుడిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ వైద్యులు తలకు తీవ్ర గాయాలు అయ్యాయని, నాలుగు నుంచి ఐదు కుట్లు వేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ ఘటనపై ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలలో నిర్లక్ష్యం ప్రదర్శించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# భక్తుల ఇబ్బందులను ఎందుకు పట్టించుకోవడం లేదు?

-పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

వేములవాడ, నవంబర్, 10, తెలంగాణ పత్రిక.

రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు, సేవలు, దర్శనాల విషయంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ విమర్శించారు. సోమవారం స్థానిక పద్మశాలీ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులు ముందుగానే మొక్కులు పెట్టుకుని వస్తున్నా, టికెట్లు సరిపోవడం లేదని, జాగాలు అందుబాటులో లేవని చెప్పి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాజన్న భక్తుల మనోభావాలను



లెక్కచేయకపోవడమని మండిపడ్డారు. ఇటీవల పత్రికల్లో , న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. దేవాలయ ప్రతిష్టను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని,భక్తుల్లో అయోమయం పెరుగుతుందని ప్రశ్నించారు. ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కల్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గుర్తుచేశారు. వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి మేము అడ్డంకి కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలగకూడదు. దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్ వివేక్ రెడ్డి నామాల శేఖర్ రేగుల శ్రీకాంత్ అన్నం నరసయ్య డాక్టర్ వెంకన్న సగ్గు రాహుల్ మామిండ్ల లక్ష్మీరాజ్యం బిల్లా కృష్ణ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి ఉద్యమకారుడు మానవత వాది అందెశ్రీకి ఘన నివాళి

భీమదేవరపల్లి మండల ప్రతినిధి: నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

అకాల మరణం చెందిన ప్రముఖ కవి అందెశ్రీకి ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి గొప్ప మానవత వాది తెలంగాణ ఉద్యమకారుడు తన పాటతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన అందర్ శ్రీ 64 సంవత్సరాల వయసులోనే అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వారి మాట పాటతో మనిషిలో మానవత్వాన్ని మేలుకొలిపిన పేదల పక్షపాతి సమ సమాజాన్ని కోరుకుంటున్న మనిషి తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అర్పించి ఇచ్చిన వాడు. మాయమైపోతున్నడమ్మా మనిషి అన్న వాడు అని తన



పాటతో మానవత్వానికి జీవం పోసిన వాడు. అవినీతిలో కూరుకుపోయిన సమాజం పట్ల భ్రష్టుపట్టిన రాజకీయాల పట్ల రోజురోజుకు దిగజారి పోతున్న మానవ విలువల పట్ల ఎలుగెత్తవలసిన అందెశ్రీ గారు మద్యంత్రంగా చనిపోవడం తెలంగాణ సమాజానికి ఇబ్బందికి గురవుతుందని భావిస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి జేఏసీ భీమదేరుపల్లి మండల్ చైర్మన్ ద్యగల సారయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ కొలుమూరి రాజు మండల సురేందర్ మాడుగుల కొమురయ్య మంగ రామచంద్రం రేణిగుంట్ల భిక్షపతి మాడుగుల అశోక్ సల్వాల తిరుపతి అప్పని భిక్షపతి చిత్రాల స్వరూప శారద చిరంజీవి తాళ్ల పెల్లి ఆశీర్వాదం ప్రతాప్ మాడుగుల రామ్ కుమార్ సుధాకర్ రవీందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీ - జీ అక్రమ ఎస్సే సిగరెట్లపై కఠిన చట్టపరమైన చర్యలు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 10:

గ్లోబల్ బ్రాండ్ ఎస్సే తయారీ సంస్థ కేటీ - జీ భారతదేశంలో నకిలీ,అక్రమంగా విక్రయించబడుతున్న ఎస్సే సిగరెట్లను అరికట్టేందుకు ప్రముఖ న్యాయ సంస్థ ఎస్.ఎస్.రాణా అండ్ కో ను నియమించింది. ఈ న్యాయ సంస్థ,కేటీ - జీ కలిసి ఢిల్లీ ఎన్సిఆర్ ప్రాంతంలో అక్రమంగా ఎస్సే సిగరెట్లు విక్రయిస్తున్న వ్యాపారులు, వ్యక్తులపై ఇప్పటివరకు 130కిపైగా లీగల్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల నుంచే కేటీ - జీ సంస్థ కర్ణాటక, తమిళనాడు,మహారాష్ట్ర, హైదరాబాద్ రాష్ట్రాల్లో కూడా దేశవ్యాప్త స్థాయిలో కఠిన చర్యలు ప్రారంభించనుంది. ప్రపంచవ్యాప్తంగా వినియోగించే సిగరెట్లలో సుమారు 11.6% అక్రమమైనవే కాగా, దీని వలన ప్రభుత్వాలకు సుమారు 40.5 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం నష్టమవుతోంది. భారతదేశంలో పరిస్థితి మరింత తీవ్రమైనది, దేశంలో సుమారు ఐదవ వంతు సిగరెట్లు అక్రమ లేదా స్మగ్లింగ్ ద్వారా వస్తున్నాయి. కేటీ - జీ సంస్థ, ఎస్సే బ్రాండ్ పేరు దుర్వినియోగం చేయడంపై మరియు అక్రమ వ్యాపార మార్గాల ద్వారా వస్తువులు చొరబాటుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నకిలీ ఉత్పత్తులు ప్రభుత్వ ఆరోగ్య, భద్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండవు, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి. ఈ చర్యలపై వ్యాఖ్యానిస్తూ, కేటీ - జీ హెడ్‌క్వార్టర్స్ ఐపీ డివిజన్ డైరెక్టర్ మి. యంగ్-హున్ కిమ్ చెప్పారు. అక్రమ, నకిలీ సిగరెట్లు భారత ఆర్థిక వ్యవస్థకు, ప్రజల ఆరోగ్యానికి, వినియోగదారుల విశ్వాసానికి పెద్ద ప్రమాదం. 2022 నాటికి భారతదేశంలో అక్రమ సిగరెట్ల పరిమాణం 30.2 బిలియన్ స్టిక్స్‌కు చేరుకుంది, దీని వలన ప్రభుత్వానికి రూ.13,331 కోట్ల ఆదాయ నష్టం జరిగింది. చైనా, బ్రెజిల్ తరువాత అక్రమ సిగరెట్ల వినియోగంలో భారత్ మూడవ స్థానంలో ఉంది. కేటీ %డ% జీ ఎస్సే బ్రాండ్ దుర్వినియోగం నిరోధించడంలో వినియోగదారులకు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఉత్పత్తులు మాత్రమే అందించడంలో కట్టుబడి ఉంది అన్ని తెలిపారు: భారతదేశంలో అసలైన ఎస్సే ఉత్పత్తులపై సమాచారం కావాలనుకునే వారు కేటీ %డ% జీ అధికారిక డిస్ట్రిబ్యూటర్ కేదారా ట్రేడింగ్ ఎల్ఎల్‌పీ ను మాత్రమే సంప్రదించాలి. ఇది భారతదేశంలో ఎస్సే ఉత్పత్తులను విక్రయించడానికి అనుమతించబడిన ఏకైక అధికృత చానల్ అని తెలియజేశారు. కేదారా ట్రేడింగ్ ఎల్ఎల్‌పీ ప్రతినిధి మాట్లాడుతూ అక్రమ,నకిలీ సిగరెట్లు భారత ఆర్థిక వ్యవస్థకు,చట్ట అమలు వ్యవస్థలకు, ప్రజారోగ్యానికి తీవ్రమైన ప్రమాదం. వీటి విక్రయం ప్రభుత్వ ఆదాయాన్ని మాత్రమే కాదు, భారతీయ పొగాకు రైతుల ఆదాయాన్ని కూడా ప్రభావితం చేస్తుంది, ఎందుకంటే వీటిలో స్మగ్లింగ్ ద్వారా దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలను వాడుతారు. కేటీ - జీ అత్యంత నైతిక ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారుల మరియు ప్రభుత్వ ప్రయోజనాలను రక్షించేందుకు కృషి చేస్తోంది. ఈ చర్యల్లో భాగంగా, కేటీ - జీ సంస్థ ఈ అక్రమ కార్యకలాపాలలో పాల్గొన్న ఏ తయారీదారు,డిస్ట్రిబ్యూటర్,హోల్‌సేలర్ లేదా రిటైలర్‌పై కఠిన సివిల్,క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అదేవిధంగా, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లపై నిఘా ఉంచడానికి, 2025 ఫైనాన్స్ చట్టంలోని ట్రాక్-అండ్-ట్రేస్ సిస్టమ్‌కి అనుగుణంగా పర్యవేక్షణ చేయడానికి,వినియోగదారులకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వ ఏజెన్సీలతో కలిసి పనిచేయనుంది. కేటీ - జీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తెలిపింది వినియోగదారులు కేవలం అధికృత, ధృవీకరించబడిన చానల్‌ల ద్వారా మాత్రమే ఎస్సే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. అక్రమ ఉత్పత్తులు ఆరోగ్య శాఖ మార్గదర్శకాల ప్రకారం తయారు చేయబడవు, ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంది. ఇలాంటి ఉత్పత్తులు తప్పనిసరి హెచ్చరిక లేబుల్‌లు లేకుండా తక్కువ ధరలకు విక్రయించబడుతూ,వినియోగదారు లను తప్పుదోవ పట్టిస్తున్నాయి. కేటీ - జీ గురించి.. కేటీ - జీ ఒక ప్రముఖ కొరియన్ సంస్థ, ప్రపంచ వ్యాప్తంగా ఎస్సే బ్రాండ్‌ను తయారు చేసే కంపెనీ. 2024 నాటికి,కేటీ - జీ సంస్థ 148 దేశాల్లో 870 విభిన్న బ్రాండ్‌లను విక్రయిస్తోంది..

## హజ్రత్ అమీనోద్దీన్ ఔలియా దర్గాలో ఖాత్మేకురాన్,అన్నదాన కార్యక్రమం

ఊరుకొండ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేటలో హజ్రత్ అమీనోద్దీన్ ఔలియా దర్గా దగ్గర ఉర్సులో భాగంగా చివరి రోజు ఖాత్మేకురాన్,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమవారం మధ్యాహ్నం మైనారిటీ మత పెద్దల సమక్షంలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో దర్గాపై పూలు వేసి ఫాతిహాలు ఇవ్వడం జరిగింది. తదనంతరం భోజన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మైనారిటీ సోదరీ సోదరులు,హిందూ మిత్రులు అందరూ కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహాయపడిన మైనారిటీ పెద్దలకు, చిన్నలకు ఈ సందర్భంగా దర్గా కమిటీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# అడికేశుడి ఆలయ ప్రవేశం అద్భుతం

**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 10.**

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో ఉన్న అడిగేష్ లింగమయ్య దేవాలయం ఆకాశాన్న0టే గుట్టలు లోతైనా లోయల నడుమ ఎటు చూసిన పచ్చదనంతో పరవశించే ప్రకృతి ఒడిలో ముదురు ఆకాశ రంగులో మీలమిలా మెరుస్తున్న అందమైన శిలా దేవాలయం లో అడికేశ్ లింగమయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిపారు. ఆలయంలో మిగితా దేవత మూర్తుల విగ్రహాలకు కూడా ప్రాణ ప్రతిష్టాపనలు చేశారు. మూడవరోజు లింగమయ్య దేవాలయ మహోత్సవ విశిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలంగాణ



ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరై పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం ఆలయ నిర్మాణ దాత, ఆలయ కమిటీ అధ్యక్షులు ముమ్మలనేని రాజశేఖర్- పద్మశ్రీవీణ పుణ్య దంపతులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగమయ్య దేవాలయ కమిటీ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణ



ఉపాధ్యక్షులు మద్దినేని సరోజా చలపతిరావు కోటగిరి పోతంగల్ మాజీ జెడ్పిటిసిలు శంకర్ పటేల్ పుప్పాల శంకర్ ఆలయ కమిటీ సభ్యులు పండిత్ రావు హనుమంతరావు బేగం హనుమంతు ఏలూరు శ్రీనివాస్ వెనిగండ్ల సుధీర్ ఓలే లక్ష్మీ లింగప్ప లక్ష్మీబాయి శివరాజ్ దేశ్ముఖ్ సాయికుమార్ గౌడ్ గంగు పటేల్ పుండలిక్ గోపు సాయిలు దేవానంద్ దేశముఖ్ మూలే రమణారెడ్డి బాలాజీ రామకృష్ణ రాధాకృష్ణ మండల ప్రజా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నుండి 13 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో చేరిక

**నల్లబెల్లి నవంబర్ 10 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండలం బోల్లనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నుండి13 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి గనంగా ఆహ్వానించారు చేరినవారు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయిని రాము, ఎస్సి కుల పెద్దమనిషి రుద్రారపు రవి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు బండి ప్రభాకర్, గ్రామ బిఆర్ఎస్



పార్టీ యూత్ అధ్యక్షుడు గంట రాజు, మాజీ నీటి సంఘం చైర్మన్ బోల్ల బిక్షపతి, పోయి దాసరి రమేష్ చెన్న,మాదాసి విజేందర్, ఎండి మజీద్, మాడగొని రాజు, సిద్ధ శ్రీనివాస్, ఆకుల రాజమౌళి, తిప్పని పవన్, పూసని ధర్మదేవ్, వీరు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరడం జరిగినది.. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్ధ సంతోష్, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు పోలు దాసరి రాము,తిప్పని లింగమూర్తి,మోత్కూరి కుమారస్వామి,పోలుదాసరి రంగన్న,పోలుదాసరి శ్రీనివాస్, భిక్కనూరి సుమన్,కలాలి సుధాకర్,నేదుల కిషన్, పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**నార్సింగి 10 తెలంగాణ పత్రిక**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రీతి రెడ్డిని సోమవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి



ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని, అర్హులైన వారికీ న్యాయం జరిగే విధంగా చూడాలని నాయకులు కోరారు.అలాగే మండల ప్రజా పరిషత్ కు ప్రజలు వారి సొంత పనుల నిమిత్తం,వృద్ధులు, వితంతువులు,వికలాంగులు,నూతన పింఛన్ల కొరకై దరఖాస్తు చేసుకోవడానికి వస్తూ ఉండే వారిని గుర్తించి వారికి త్వరితగతిన నూతన పింఛన్లు అమలు ఆయె విధంగా కృషి చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ గృహాల రూపకల్పనలో పరిశీలించి ఇందిరమ్మ పథకం ద్వారా వచ్చే నిధులను వెంటనే అర్హులైన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసే విధంగా మీ వంతు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓం ప్రకాష్ యాదవ్,నాగవర్ధన్,వెంకటేష్,వేణు,శ్రీకాంత్,రవి,తదితరాలు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు 'మోదీ గిఫ్ట్'.. ఫీజు చెల్లించిన బండి

**సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 10, తెలంగాణ పత్రిక**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజు పూర్తిగా తానే కడతానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు,



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ఇటీవల ప్రకటించగా, నేడు వారి వేతనం నుంచి పంపించిన చెక్కును రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అందజేసిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు ఉన్నారు.

# బ్రిడ్జి పనులు చేపట్టాలని రోడ్డుపై విద్యార్థుల ధర్నా

**-ఏబీవీపీ ఎస్ఎఫ్ యస్ ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 10**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానిక చెందిన విద్యార్థులు కేజీ టు పీజీ ఎదురుగా సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు ఎస్ఎఫ్ యస్ జిల్లా కన్వీనర్ గోండ్లే తిరుపతి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో ఉన్నటువంటి బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం తోపాటు తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది గంభీరావుపేట మండల కేంద్రానికి చెందినటువంటి విద్యార్థులకు ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందినటువంటి విద్యార్థులకు



గంభీరావుపేటకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది కలుగుతుంది లింగన్నపేటలో దిగి వాగులోనుండి నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి నర్మల క్యాంపులో దిగి గంభీరావుపేటకు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి తాత్కాలిక రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి



అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం సంఘటన స్థలానికి చేరుకున్న తాహసిల్దార్ మారుతి రెడ్డి నాలుగు రోజుల్లో తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

# షార్ట్ సర్కిట్ తో షాపు దగ్ధం

**-బట్టల వర్తక వ్యాపార సంఘం తక్షణ సహాయం**

**నర్సంపేట నవంబర్ 10 తెలంగాణ పత్రిక**

నర్సంపేట పట్టణంలో జయశ్రీ టాకీస్ ప్రక్కన శివరామ క్లాత్ స్టోర్ సోమవారం రోజు తెల్లవారుజామున అనుమాన స్పదమైన ఫైర్ ఆక్సిడెంట్ జరిగింది. ఈ యొక్క ఫైర్ షాపును చుట్టుముట్టడం జరిగినది, అదృష్టం కొద్ది ప్రాణా నష్టం జరగలేదు. శివరామకృష్ణ క్లాస్ స్టోర్ ఓనర్ బొప్పరాతి రాజు తండ్రి బిక్షపతి రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో సుమారు 1:00 గంట సమయం లో షాపులో మంటలు ఏర్పడి షాపులో ఉన్న పట్టు చీరలు ఫర్నిచర్ వివిధ రకాలైన క్లాత్ స్టోర్ అన్నీ మంటల్లో సుమారు 50 లక్షలా



విలువగల బట్టలు అగ్నికి బూడిద అయిపోవడం జరిగినది ఈ మంటలు పై ఫ్లోర్ కు వ్యాపించడంతో ఇంట్లో నిద్రిస్తున్న బొప్పారాతి రాజు తండ్రి బిక్షపతి ఎటు వెళ్లాలో పాలు పోక ముందు ఇంటి ముందు నుంచి రేకుల పైన దూకి ప్రాణాలు కాపాడుకోవడం జరిగినాది ఇంతటి విపత్కర పరిస్థితుల్లో తోటి వ్యాపారస్తులు నిలువ నీడ లేక కట్టుబట్టలతో రోడ్డు మీద పడ్డాడని తెలుసుకొని బట్టల వర్తకా సంఘం అధ్యక్షులు కూచన రవీందర్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులు తక్షణ సహాయం కింద ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది.



## పాప నాగమ్మ ఆలయాన్ని సందర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 10:**

బోధన్ పట్టణంలోని బెల్లాల్ చెరువు వద్ద ఉన్న ప్రాచీన ప్రసిద్ధి కలిగిన శ్రీ శ్రీ పాప నాగమ్మ ఆలయాన్ని సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్ముల అశోక్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు రవీంద్ర యాదవ్. బిఆర్ఎస్ కార్మిక శాఖ అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, బోదు శంకర్, శంకర్ గౌడ్, రవి, మల్లెపూల శంకర్, కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయంలో ఉన్న





పాప నాగమ్మ దేవతను ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాలాభిషేకం నైవేద్యాన్ని పూలమాల సమర్పించి దేవతలను దర్శించుకొని దేవత యొక్క కృప కటక్షలకు పాత్రులైనారు. కార్తీక మాసం మాసం సందర్భంగా పాప నాగమ్మ ఆలయం పరిసరాలలో ఉన్న రైతులు పొలాల్లోని వరి పంటలు బాగా పండడంతో ఆలయ దేవతకు మొక్కులు సమర్పించి రైతులు ఆనంద ఉత్సవంతో ఆలయం , పరిసరాలలో వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వన భోజ కార్యక్రమం లో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందెశ్రీ కి నివాళులు అర్పించిన ఓం ఆదిత్య గాయత్రి స్కూల్



**ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 10:**

సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ రచయిత అందెశ్రీ అశ్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్ లో సోమవారం నాడు మరణించారు. అతనిని స్మరించుకుంటూ ఏన్కూర్ మండలం, తిమ్మరావుపేట గ్రామంలో గల ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ లో అందెశ్రీ చిత్ర పటానికి పూలతో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు అతని యొక్క జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేసి ఎటువంటి విద్యాభ్యాసం లేని వ్యక్తి జానపద గాయకులుగా, సినీ గాయకులుగా ప్రసిద్ధి గాంచి అందరికి ఆదర్శంగా నిలిచారు అని అతను రాసిన తెలంగాణ గీతం మన రాష్ట్రానికి అంకితం చేసి అతను భౌతికంగా దూరం అయిన కానీ అతను ఎల్లప్పుడూ అందరి మనస్సులో చిరస్మరనీయులుగా నిలుస్తారని అన్నారు.

## రోడ్డు రిపేరు కొరకు ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేత

**ఊరుకొండ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల ఎమ్మార్వో ని రాష్ట్ర బీసీ కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు మనికంట కలవడం జరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొమ్మరాజు పల్లి గ్రామంలో నుండి గట్టుఇప్పలపల్లి వరకు ఉన్న రెండు గ్రామాల రోడ్డు పూర్తిగా



ధ్వంసం కావడం జరిగింది. బొమ్మరాజు పల్లి గ్రామ ప్రజలకు మరియు రైతులకు పక్క గ్రామాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్లి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వీలైనంత త్వరలో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు మనికంట,ప్రవీణ్ చారి, లాల్ పాషా అరవిందస్వామి రాజు శ్రీనివాసులు సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న, భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ,నవంబర్, 10, తెలంగాణ పత్రిక.**

వేములవాడలో సోమవారం ఆలయం లో భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శ్రీరాజరాజేశ్వర స్వామివారిని, భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. భీమేశ్వరాలయంలో అభిషేకం, అన్న పూజ తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమైన కారణంగా రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో భక్తులను సాధారణ దర్శనాలకు మాత్రమే అనుమతిస్తున్నారు. అన్ని రకాల ఆర్జిత సేవలను భీమేశ్వరాలయంలోనే కొనసాగిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.

తెలంగాణ పత్రిక

## ఐకెపి సెంటర్ ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్



నల్లబెల్లి నవంబర్ 10 తెలంగాణ పత్రిక :

నల్లబెల్లి మండలం నాగరాజ్ పల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీచైర్మన్ పాలయి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ఏపీ డి ఏడిఏ నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి నల్లబెల్లి ఎమ్మార్వో కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ నల్లబెల్లి వ్యవసాయ అధికారి ఏపీఎం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్, ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల కార్యదర్శి జిల్లా మునీందర్, నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి, వంగర వెంకన్న, అజ్మీర తిరుపతి, వడ్లూరి రమేష్, పోగుల కుమారస్వామి, ఒళ్ళే పైడి, గుటుకుల రాజకుమార్, కాసం మధు, నల్లగొండ సుధాకర్, సిద్ధ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధన్ లో రైతుల వనభోజనాలు

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 10.



బోధన్ లోని బెలాల్ శివారు రైతులు సోమవారం రోజున స్థానిక పసుపు వాగు శివారు లో సహపంక్తి బోజనాలు నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని బెలాల్ కట్టపై వెలిసిన పాపనాగమ్మకు ఆలయ దేవతకు రైతులు మొక్కులు. చెల్లించుకొని అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారూ. ఈ కార్యక్రమంలో రైతులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ప్రతి ఏడాది పంటలు బాగపండేలా అలాగే రైతులను చల్లగా చూడాలనీ కోరుతూ కొన్నేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైతులు గుంజరి పోశెట్టి, వేషాల సురేందర్, బోదు భూమారెడ్డి, ఉప్పరి శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## భీమారం చెరువులో చెత్త, కాలుష్య పదార్థాలు!

-ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి-చెరువును పరిరక్షించాలి



భీమారం తెలంగాణ పత్రిక (నవంబర్ 10)

జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోనీ సాకరేవు కుంటలో చెత్త, మాంసపు వ్యర్థాలు, ఇతర కాలుష్యకర పదార్థాలు చికెన్ వేస్ట్ వంటి చెత్తను నిత్యం వేయడం వల్ల చెరువులోని నీరు తీవ్రంగా కలుషితం అవుతుంది. చెరువు నీరు కలుషితమవకుండా, పశువుల ప్రాణాలను కాపాడాల్సిందిగా ప్రజలు అధికారులను కోరుతున్నారు. చెరువులో చెత్త వేయడం వల్ల నీరు విషపూరితమవుతోంది. పాడిపశువులు ఈ నీరు త్రాగడంతో తీవ్ర వ్యాధులు వస్తున్నాయి, మరణాలు సంభవిస్తున్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా ఇలా జరగుతుంది అని గ్రామస్తులు చెబుతున్నారు చెరువు వద్ద చెత్త, మాంసపు వ్యర్థాలు, ఇతర కాలుష్యకర పదార్థాలు వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలి, చెరువు నీరు పరిశుభ్రంగా ఉండేలా గ్రామ పంచాయతీ మరియు సంబంధిత అధికారుల ద్వారా పర్యవేక్షణ చేయాలి.ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించాలి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అనారోగ్య సమస్యలతో యువకుని ఆత్మహత్య

ముధోల్:10నవంబర్(తెలంగాణ పత్రిక):



అనారోగ్య సమస్యలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన ముధోల్ లో చోటుచేసుకుంది. ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాల ప్రకారం .. మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లికి చెందిన కనకపురం రవి(35) గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డులో ప్రమాదం తీవ్రంగా గాయపడ్డాడు.దీంతో అప్పటి నుండి అనారోగ్య సమస్యలు ఎక్కువ కావడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆదివారం ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మృతునికి కుమార్తె,కుమారుడు ఉన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలి

- ఆవేదనలో లబ్ధిదారులు
- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి వినతి

ఆత్మకూర్ : నవంబర్ 10, (తెలంగాణ పత్రిక):





2023లో బి ఆర్ఎస్ ప్రభుత్వంమంజూరు చేసిన గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయించి ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పరకాల ఎమ్మెల్యేలు ప్రకాష్ రెడ్డికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేల్లి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో మంజూరు పత్రాలు అందజేయగా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టారని ఇప్పటికీ ఇండ్లు పూర్తికాక అప్పుల చేసిన లబ్ధిదారుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులు తీరక ఇంటి నిర్మాణం పూర్తికాక గందరగోళ పరిస్థితుల్లో లబ్ధిదారులు ఉన్నారని వారికి బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన ఎమ్మెల్యేలను కోరారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాలాలో పూడిక తీసి వరద ముంపు సమస్యను పరిష్కరిస్తాం : కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్

కూకట్‌పల్లి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):



కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లోని సబ్దర్ నగర్ ప్రాంతంలో నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను హిటాచి సహాయంతో క్లీనింగ్ పనులను డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ సోమవారం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సభిహా గౌసుద్దీన్ మాట్లాడుతూ, నాలాలో పేరుకుపోయిన పూడికను హిటాచి సహాయంతో తీసి నాలా పనులను మొదలుపెట్టాలని, ప్రజల సౌకర్యం దృష్ట్యా పనులు నాణ్యతతోపాటు వేగంగా పూర్తయ్యేలా చూడాలని, తగు భద్రతా చర్యలు తీసుకుని పనులు చేపట్టాలని కాంట్రాక్టర్, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ రఫిక్, అబ్దుల్ సలీం, అస్లం, బాబా, షేక్ సలీం, మహమ్మద్, షానవాజ్, శమ, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## వాసంశెట్టి నరసింహయ్య భౌతికాయాన్ని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

(తెలంగాణ పత్రిక)అక్టోబర్ 10కూసుమంచి



పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామం మాజీ సర్పంచ్ వాసంశెట్టి నరసింహయ్య భౌతికాయాన్ని నివాళులర్పించి వారి కుటుంబాన్ని మనోధైర్యాన్ని కల్పించిన లిపాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య ,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న మాజీ సర్పంచ్ లు బానోత్ కిషన్ నాయక్,రాయవరపు స్వాతి-రమేష్, కుంభం రామ - కిరణ్ రెడ్డి, సోషల్ మీడియా వడ్త్యా బాలకృష్ణ,ఎస్సీ సెల్ గోపె రాము, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ,వడ్త్యా సైదులు,బకతట్ల ఉప్పయ్య బులికొండ వెంకన్న, మక్కపల్లి రామకృష్ణ,యాకుబ్ పాషా,నరసయ్య బారి రమేష్,బులికొండ శ్రీకాంత్, రెడ్డిమల్ల సంమంత్ రావు, జగిత్యా నాయక్, వడ్త్యా రాజేష్, ఉదయ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక )





అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి. వనాజా తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి.షజానా భేగం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కె. మల్లయ్య సర్వే నెంబర్ 723 లోని ఎకరం 39 గుంటల భూమి భూ భారతి ఆన్ లైన్ నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పెద్దపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మదన వెంకట రమణమ్మ తన భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, తనకు ఇప్పటివరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన శంకరయ్య తన కుమారులు తనను పోషించడం లేదని , తనను ఆదుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడివో ధర్మారం కు రాస్తూ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

-సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి
-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-రాగట్లపల్లిలో ఐకేపీ కొనుగోలు కేంద్రం,ప్రాథమిక పాఠశాల,సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట నవంబర్ 10(తెలంగాణ పత్రిక):






కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్,నీటి,విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

**మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?**

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని,విద్యార్థులతో నిత్యం చదివించడం,రాయించాలని సూచించారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.ఇంటి నిర్మాణం,ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు.ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని,ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహనా కల్పించి,పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఈ సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,నాయబ్ తహశీల్దార్ మురళి,ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కవి, రచయిత అందెశ్రీ కి బోధన్ జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి





తెలంగాణ దినపత్రిక : నవంబర్ 10:

తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ మృతికి బోధన్ పట్టణంలో అంబేద్కర్ కూడలి దగ్గర అమరవీరుల స్థూపం వద్ద బోధన్ జెఏసి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. ముందుగా ఆయన మరణాన్ని చింతిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ కన్వీనర్ పి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అందెశ్రీ మట్టిలో మాణిక్యం లాంటి వారిని ఆయన స్కూల్ కు వెళ్లి చదవకపోయినా చిన్నతనంలో గొర్ల కాపరిగా, భవన నిర్మాణ కార్మికుడిగా ( మేస్త్రీల చేతి కింద కూలీగా ) పనిచేసి నప్పటికీ సామాజిక స్పృహతో శ్రామిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ పాఠశాలలో కళాశాలలో చదివిన వారి కన్నా మెండుగా రచనలు చేశారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో బోధన్ పట్టణంలో 1519 రోజులు నిరాహార దీక్షలు చేసినప్పుడు బోధన్ దీక్షలకు వచ్చి, సందర్శించి ఇక్కడి పోరాటానికి స్ఫూర్తిని ఇచ్చారని ఆయన మరణం తెలంగాణ శ్రామిక ప్రజలకు తీరని లోటు అని ఆయన మరణాన్ని చింతిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని, ఆయన మరణానికి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్, జయసి నాయకులు అడ్వకేట్ శ్యామ్ రావు సార్, సాయిబాబా గౌడ్, సుధాకర్ చారి, అడ్వకేట్ హనుమంతరావు, విద్యాసాగర్, జి. సీతారాం, ఎస్కే కాజా, అంజాద్ ఖాన్, ఎస్.కె నజీర్,ఇర్షద్, గాండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ప్రజావాణికి 86 దరఖాస్తులు

రాజన్న సిరిసిల్ల నవంబర్ 10(తెలంగాణ పత్రిక)




ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా,ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.మొత్తం 86 అర్జీలు రాగా,వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి,గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు.మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు.రెవెన్యూ కు 30,డీఆర్డీఓ కు 14,హౌసింగ్ కు 13,డీపీఓ కు 8,ఎస్డీసీ, డీఎంహెచ్ఓ,ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున,సెస్,డీఏఓకు రెండు చొప్పున,డీసీఎస్ఓ,డీఈఓ,ఏడీ సర్వే, ఎక్సైజ్,జిల్లా రిజిస్ట్రార్,డీవీహెచ్ఓ,గిరిజన సంక్షేమ అధికారి,లీడ్ బ్యాంక్ మేనేజర్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్,డీఆర్డీఓ శేషాద్రి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 61 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు 07, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 10, ఉపాధి కల్పనకు 03, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 30 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ త్రాగునీటి సమస్య లు, సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరికంటే అధిక లాభం పామ్ ఆయిల్ పంటతో సాధ్యం





-8 నెలల లోపు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం
-ఆయిల్ పామ్ మొక్క ఒకసారి నాటితే 30 ఏళ్ల ఆదాయం లభిస్తుంది
-వ్యవసాయ సహకార సంఘాలు ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ,ప్రతినిధి నవంబర్10 ( తెలంగాణ పత్రిక )

ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘాలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారులు,సహకార సంఘాల, మండల చైర్మన్ లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాలలో రాబోయే యాసంగి సీజన్ లో ఆయిల్ పామ్ పంట వేయించాలని అన్నారు. యాసంగి సీజన్ లో 2000 ఎకరాలకు తగ్గకుండా ఆయిల్ పామ్ పంట విస్తరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ,6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల కొరకు ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత



ఊరుకొండ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో బిసి జేఏసీ నేతలు 42 శాతం బిసి రిజర్వేషన్లు కొరకు సోమవారం రోజు కల్వకుర్తి మరియు ఊరుకొండ మండల బిసి జేఏసి నేతలు కలిసి ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో యూసుఫ్ అలీకు వినతిపత్రం అందజేశారు.42 శాతం బిసి రిజర్వేషన్ల సాధనే తమ లక్ష్యంగా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో 42 శాతం బిసి బిల్లు చేర్చి బిసిలకు చట్టపరంగా తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ఊరుకొండ మండలంలోని గ్రామాల బిసి లీడర్లు బిసి యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థి చెకుముకి పోస్టర్ 2025 ఆవిష్కరణ




ఏటూరునాగారం(ములుగు) నవంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

స్థానిక జెడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య ఆధ్వర్యంలో చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు తో కలిసి " చెకుముకి సైన్స్ సంబురాలు – 2025 " పోస్టర్ లను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య విద్యార్థులనుద్దేశించి, విద్యార్థుల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం సైన్స్ ఉపయోగ పడుతుందని, భవిష్యత్తు అంత సైన్స్ పైనే ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరు సైంటిఫిక్టెంపర్ అలవారుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె రాజన్న, శ్రావణ్ కుమార్, సుమన్, రాజు, సూర్య, రజిత పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ ప్రచారం ఖమ్మం మహిళా కాంగ్రెస్ హస్తం

(తెలంగాణ పత్రిక నవంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఘన విజయం దిశగా నడిపించేందుకు ఖమ్మం నుండి మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొమెర సుగుణ పాల్గొంటూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య నీలవేణి, భవాని, కిరణ్, దొడ్డ ప్రవీణ్, ఏలూరి రవి తదితర నేతలు పాల్గొన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ కి భారీ మెజారిటీ సాధించేలా ఖమ్మం నాయకులు తమ వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# దేవునిపల్లి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి పావని



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి మండలం,దేవునిపల్లి గ్రామంలో సుప్రసిద్ధమైన శ్రీ. లక్ష్మి నరసింహ స్వామీ వారి రథోత్సవం జాతర మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణ రావు సతీమణి పావని కూతురు వైష్ణవి పాల్గొని కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రవీందర్, గుండాల సిఐ ,సంధ్యారాణి

(తెలంగాణ పత్రిక నవంబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : స్థానిక స్వర్ణభారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడిగ వెంకన్న కుమార్తె రోహిణి విక్రాంత్ యాదవ్ వివాహ మహోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన గుండాల మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ సంధ్యారాణి నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ ప్రాంగణం ఆకర్షణీయ అలంకారాలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు హాజరయ్యారు.వధూవరులకు సకల శుభాలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, శ్రేయస్సు, విజయాలు చేకూరాలని సంధ్యారాణి ఆకాంక్షించారు. పార్టీ విలువలు, విడదీయరాని అభిమానం, పరస్పర అనుబంధం ఇలాంటివే కార్యక్రమాల్లో మరింత బలపడతాయని ఆయన అభిప??ష్టయపడ్డారు. ఈ వివాహ మహోత్సవం కాంగ్రెస్ పార్టీ నేతల ఐక్యతను ప్రతిబింబిస్తూ అత్యంత వైభవంగా సుసంపన్నంగా జరిగింది.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలి

– ముధోల్ ఎస్సై బిట్ల పెర్సెస్

ముధోల్:10నవంబర్(తెలంగాణ పత్రిక)



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పసారిగా ధరించాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సెస్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిరోజు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృశ్య హెల్మెట్ ధరించినట్లయితే ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఇటీవలే జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు వల్ల కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నట్లు పేర్కొన్నారు. అతివేగంతో వాహనాలను నడపకూడదని దానివల్ల జరిగే పరిణామాలు తీరని లోట అన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదన్నారు.మద్యం సేవించి వాహనాలను నడపకూడదని సూచించారు.

## బీడీఎస్ సీటు పొందిన లాస్యకు సన్మానం



ఇల్లంతకుంట నవంబర్ 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట గౌడ సంఘ భవనంలో బీడీఎస్ సీటు సాధించిన ముంజ భాస్కర్ కూతురు ముంజ లాస్యను గౌడ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో లాస్య సాధించిన విజయాన్ని కొనియాడుతూ ఆమెకు శాలువా కప్పి సన్మానం చేశారు. వారితోపాటు, కాంగ్రెస్ నాయకుడు కాసుపాక శంకర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు లాస్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, కోశాధికారి ముంజ భాస్కర్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, సభ్యులు బండారి రాజు, అంతటి సత్యం, అంతటి శ్రీనివాస్, అంతటి శ్రీకాంత్, కొయ్యడ సత్యనారాయణ, బండారి సత్తయ్య, అంతటి బాలయ్య, కొయ్యడ లింగయ్య, ముంజ భూపతి, కొయ్యడ రామచంద్రం, బండారి కొమురయ్య, ముత్యం మల్లయ్య, పంజాల సతీష్, మెడగొని కిరణ్, బండారి పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి కుర్చీలు, హైమాస్ లైట్లు విరాళం



ఇల్లంతకుంట నవంబర్ 10 తెలంగాణ పత్రిక :

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడికి తూముకుంట మోహన్‌రెడ్డి, కట్ట నరసింహారెడ్డి, మారుపాక అనిల్,లు కలిసి 30 కుర్చీలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా మామిడి రాజు,కాసుపాక శంకర్ పరస ఐలయ్య, మూడు మీల్స్ టేబుల్లు విరాళంగా ఇచ్చారు. మామిడి రాజు ఎల్లమ్మ గుడికి రెండు హైమాస్ లైట్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఇల్లంతకుంట గౌడ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి

-శాఖల అధికారులు సమన్వయంతో పని చేయండి
-శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలి
-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-చిన్ననీటి పారుదల వవరులపై సమీక్ష సమావేశం

రాజన్న సిరిసిల్ల నవంబర్ 10(తెలంగాణ పత్రిక)



చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ,వ్యవసాయ,ఈఈ పీఆర్,నీటి పారుదల శాఖ,సెస్,సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు.రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు.ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్,ఎంపీఎస్ఓ,నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్ గా ఉంటారని,జీపీఓలు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు.జిల్లాలోని అన్ని చెరువులు,కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసిల్దార్,ఎంపీఎస్ఓ,నీటిపారుదల శాఖ ఏఈలు,ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు.నీటి పారుదల శాఖ,విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు.ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,వేములవాడ ఆర్డీవో రాధాభాయ్,సీపీఓ శ్రీనివాసాచారి,డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జల్ బేగం,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్,ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శంభునికుంట పరిరక్షణ కోసం కలెక్టర్కు వినతి పత్రం అందించిన సిపిఎం, ప్రజా సంఘాలు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 10 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఉన్న శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా సుందరీకరించాలని సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు సేకరించిన 1200 సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ గారికి మరియు ఇరిగేషన్ ఎస్ఈ జగన్నాథం గారికి సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ, బీరంగూడలోని 765 సర్వే నెంబర్‌లో ఉన్న 22 ఎకరాల 11 గుంటల శిఖం భూమిలో అనేక అక్రమ నిర్మాణాలు జరిగినట్టు పేర్కొన్నారు. వీటిని వెంటనే తొలగించి కుంటను ప్రజలందరికీ ఉపయోగపడేలా సుందరీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కుంటలో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి దుర్వాసన, దోమల ఉత్పత్తి, విషజ్వరాల నుండి ప్రజలను కాపాడాలని, కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని భవిష్యత్ తరాలకు కాపాడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయన లలిత, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత, సిఐటియు నాయకులు పాండురంగారెడ్డి, శ్రీనివాస్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

హుజురాబాద్ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మండల పరిధిలోని రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడీని వెంటనే అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఒక్కో సంచికి అదనంగా రెండు నుండి మూడు కిలోలు కాటా వేస్తూ, క్వింటాల్కు ఐదు నుండి 8 కిలోలను అదనంగా రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదేమని రైతులు ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకొండని, మీ ధాన్యం మాకొద్దని ఎగతాళి చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు. సెంటర్ నిర్వాహకులను సైతం ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై జిల్లా విజిలెన్స్ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్లలో సొమ్ము చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తార్పాలిన్లు, మంచినీరు, దారం, గన్ని సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. గత రబీ సీజన్ సన్నధాన్యం బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరు నెలలు గడిచిన బోనస్ గురించి ఊసే లేదన్నారు.ఈ సీజన్ లో సన్న వడ్లు అమ్ముకుంటున్న రైతులకు బోనస్ రూపాయలు క్వింటాల్కు 500 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి సమయంలో రైతులకు అందించాల్సిన ఏ సహకారాన్నీ ఆపకూడదనీ ఆలస్యం చేయకూడదన్నారు. అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్, మరియు అదనపు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి లో నూతన కమిషనరేట్ (సి టీ సి) నీ సిటీ ట్రైనింగ్ సెంటర్ శంకుస్థాపన

-డిజిపి శివధర్ రెడ్డి సిపి సుధీర్ బాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక



డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సిటీ ట్రైనింగ్ సెంటర్ శంకుస్థాపన చేసిన రాచకొండ పోలీసులకు శుభాకాంక్షలు పూర్తి స్థాయి ట్రైనింగ్ బిల్డింగ్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో లేకుండే దివిస్ ల్యాబొరేటరీ వారు సోషల్ రెస్పాన్స్ తీసుకొని బిల్డింగ్ నిర్మిస్తున్నారు సిటిసి లో డెకాయ్ రాబరీ క్రైమ్ లతో పాటు సైబర్ క్రైమ్ కి సంబంధించి అన్ని ఇక్కడ అందుబాటులో ఉంటాయి ఎక్కడో కూర్చుని సెల్ ఫోన్ తో ఏదో చేయొచ్చు,ఓటీపీ ల ద్వారా మోసాలు జరుగుతున్నాయి వేల కోట్ల సైబర్ ఫ్రాడ్ జరుగుతుంది గత రెండు సంవత్సరాల నుండి సైబర్ సెక్యూరిటీ పై అవగాహన అదనంగా అహికారులను పెట్టీ కల్పిస్తున్నా0 నైపుణ్యం కావాలి అంటే ఇలాంటి సి టి సి లు ఉండాలి అన్ని జిల్లాలో కూడా సెంటర్లు పెట్టీ శిక్షణ ఇస్తాం.. రోడ్డు సేఫ్టీ పై కూడా అధికారులకు శిక్షణ ఉంటుంది రోడ్డు సేఫ్టీ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు పబ్లిక్ రోడ్డు ల పై ఇష్టానుసారగా డ్రైవింగ్ చేస్తున్నారు రోడ్డు పై వెళ్ళేవారు లెఫ్ట్ ఇండికేటర్ వేసి లెఫ్ట్ కి వెళ్తారు ఆది కరెక్ట్ కాదు, లెఫ్ట్ కి వెళ్తే రైట్ ఇండికేటర్ వెయ్యాలి దీనిపై రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పిస్తాం రోడ్డు అంటే రేస్ చేసే గ్రౌండ్ కాదు అలైవ్ అనే పేరుతో స్పెషల్ ప్రోగ్రామ్ పెట్టబోతున్నాం అన్నారు సిపి సుధీర్ బాబు రాచకొండ నూతన కమిషనరేట్ బిల్డింగ్ పక్కనే సిటీ ట్రైనింగ్ సెంటర్ ఉంటుంది కమిషనరేట్ 56 ఎకరాల్లో కదుతున్నాం ఇంకా పనులు జరుగుతున్నాయి.. 4 కోట్ల వ్యయంతో సిటిసి నీ శంకుస్థాన చేశాంకింది స్థాయి నుండి ఈ సిటిసి లో ట్రైనింగ్ ఉంటుంది దివిస్ ల్యాబొరేటరీ వారు నిర్మిస్తున్నారు వారికి ధన్యవాదాలు..

## రాజీవ్ యువ వికాసం రుణాలు వెంటనే మంజూరు చేయాలి

-బిఆర్ఎస్ యువజన నాయకులు చిట్టంపల్లి బిక్షపతి పటేల్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 10



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల యువజన నాయకులు చిట్టంపల్లి బిక్షపతి పటేల్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరైన రాయితీ రుణాలను ప్రభుత్వం ఇంకా విడుదల చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ నిరుద్యోగులు దరఖాస్తులు సమర్పించి ఎనిమిది నెలలు గడిచినా పథకం అమలు లేకపోవడం విచారకరమని చిట్టంపల్లి బిక్షపతి పటేల్ పేర్కొంటూ నిరుద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రుణాలు మంజూరు చేయకపోవడం వల్ల యువత ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని వెంటనే మంజూరైన రుణాలను విడుదల చేసి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# నేత్రదాతకు వందనం సంస్మరణ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ సభ్యులు

**ఓదెల/ నవంబర్ 10(తెలంగాణ పత్రిక)**

నేత్రదాత ఎంబాడి రామస్వామి సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్. నేత్రదాత కుటుంబానికి అభినందనలు తెలిపిన స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి. నేత్రదాత ఎంబాడి రామస్వామి సంస్మరణ సభను, ఓదెల లోని నేత్రదాత స్వగృహంలో కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు జ్ఞాపకను మాజీ సర్పంచ్



ఆకుల మహేందర్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనిషి చనిపోయిన తర్వాత నేత్రాలు గాని అవయవాలు గాని దానం చేయాలని విలువైన శరీరని విడిచిపెట్టకూడదని ఎంతో విలువైన మానవ శరీరం ఎంతోమందికి ఉపయోగపడుతుందని గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర నేత్రదానులపై విశేష కృషి చేస్తున్న సదాశివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవలు చేస్తున్నామని ఎంతోమందికి అందులోకి చూపిన ప్రధానం చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ క్యాతం.మల్లేశం.క్యాతం వెంకటేశ్వర్లు ఇప్పనపల్లి .వెంకటేశ్వర్లు నేత్రదాత కుటుంబ సభ్యులు భార్య కనకమ్మ కొడుకులు కోడళ్ళు కొమురయ్యరాజ్యలక్ష్మి శంకర్ మల్లేశ్వరి బోడు కుంటి స్వరూప మొగిలి పబ్బతి గంగమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఏటూరునాగారం(ములుగు) నవంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**





రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం ములుగు మార్కెట్ కమిటీ పరిధిలోని శ్రీ సాయి లక్ష్మీ నరసింహ కాటన్ జిన్నింగ్ మిల్ నందు, అన్నంపల్లి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉందని తెలుపుతూ జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్లు సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని సమస్యల పరిష్కారం సాంకేతిక లోపాలు, సమస్యలు వంటివి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ ను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు.రైతులు కిసాన్ కపాస్ ద్వారా స్లాట్ బుకింగ్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సోనియా, ప్రజా ప్రతినిధులు, మిల్ అసోసియేషన్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం

**ఇల్లంతకుంట, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)**

ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్లో విజ్ఞాన ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా జిల్లా పరిషత్ పాఠశాల బయో సైన్స్ ఉపాధ్యాయుడు మహేష్ చంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “విజ్ఞాన ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, పరిశోధనా మనస్తత్వాన్ని పెంపొందించడం” అని పేర్కొన్నారు. శాస్త్రం మన జీవితాన్ని మారుస్తూ సమాజ అభివృద్ధికి దారి చూపుతుందని, విద్యార్థులు



కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేయడం ద్వారా దేశ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. అలాగే ఈ నెలలో జరగనున్న జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా సౌరశక్తి నమూనా, రైతుల పనులను సులభతరం చేసే పరికరాలు, పునరుత్పత్తి శక్తి వనరుల నమూనాలు, పర్యావరణ పరిరక్షణపై ఆవిష్కరణలు ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, బీజూ, ఘని, ఏబీన్, సుష్మ, దివ్య, రేణుక తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అందని లోకాలకు... అందెశ్రీ

**-కవులు,కళాకారులకు,రచయితలకు తీరనిలోటు.**

**-అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.గురజాల గోపి.**

**మణుగూరు నవంబర్ 10, తెలంగాణ పత్రిక.**

తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ జననీ జయ కేతనం, మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు,మచ్చుకైనా లేదు మానవత్వం ఉన్న వాడు.. అనే పాటలు రచించిన ప్రముఖ రచయిత, వాగ్గేయకారులు అందెశ్రీ హఠాత్మరణం తెలంగాణ ప్రజలకు కవులు కళాకారులు, రచయితలకు తీరని లోటని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి సోమవారం అందెశ్రీ మరణ వార్త తెలిసిన ఆయన స్పందిస్తూ ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా చదువుకోక పోయినప్పటికి,చిన్న తనం నుంచి పాటలు రాయడం పాడడం, పలువురిని ఆకట్టుకున్నారని అన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. అందెశ్రీ జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గీతం



ప్రాచుర్యం పొందడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందెశ్రీ కి ఇటీవల రూ.కోటి పురస్కారం అందించిన విషయం అందరికీ తెలిసిందే నని అన్నారు. తన పాటలతో ప్రజలను మైమరిపించేవారని అన్నారు.అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య, కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ కూడా తీసుకున్నారని అన్నారు. అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట అని, 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం అలాగే 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, అదేవిధంగా 2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లోక్ నాయక్ పురస్కారాలు అందుకున్న మహెూన్నతమైన వ్యక్తి అందెశ్రీ అని ఈ సందర్భంగా గురజాల గోపి కొనియాడారు. అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు, భార్య ఉన్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం రచించిన జయ జయ హే తెలంగాణ, సామాజిక గీతం మాయమైపోతున్నాడమ్మా మనిషన్న వాడు మచ్చుకైనా లేదు చూడు మానవత్వం ఉన్న వాడు. అన్న పాటలు తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల గురజాల గోపి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# ప్రముఖ కవి డా. అందెశ్రీ మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

**(తెలంగాణ పత్రిక నవంబర్ 10 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)**

ప్రముఖ కవి, రచయిత డా. అందెశ్రీ అకాల మరణం అత్యంత బాధాకరమని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అందెశ్రీ లేని లోటు సాహిత్య ప్రపంచానికి తీరని లోటు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజలను ఉత్తేజపరిచిన అనేక గేయాలు, కవితలు ఆయన కలం నుంచి వెలువడి చరిత్రలో



నిలిచిపోయాయని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన రచనలు, భావజాలం, సందేశాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. డా. అందెశ్రీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ములకలపల్లి నవంబర్ 10 తెలంగాణ పత్రిక**



ములకలపల్లి మండల పరిధిలోని పాత గంగారం గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు వెలుగులోకి వచ్చింది. మృతుడు గత కొంత కాలంగా మండలంలోని పరిసర గ్రామాలలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నట్లు స్థానికులు తెలి పారు. సమాచారం తెలుసుకున్న ములకలపల్లి ఎస్ఐ. మధు ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని, మృతి చెందిన వ్యక్తి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.ఈ వ్యక్తి కి సంబంధించిన బంధువులు లేదా కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే, ములకలపల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని తెలిపారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

**-ముఖ్యఅతిథిగా జూపల్లి రమేష్**



**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 10, తెలంగాణ పత్రిక.**

అశ్వరావుపేట నియోజకవర్గంలో గుర్రాల చెరువు గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా యాదవ్ సంఘం వనభోజన కార్యక్రమం ముఖ్య అతిథులు అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్. జూపల్లి రమేష్ మాట్లాడుతా ఈ అశ్వారావుపేట మండలలో యాదవ్ లు నాతోనే ఉండి నన్ను నడపడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని, ప్రతి యాదవ సంఘం బాల బాలికలు చదువులో ఆటల పోటీల్లో విద్యలో ముందుండాలని చెప్పారు...మరియు అశ్వారావుపేట మండలం లో యాదవ్ భవనం కొరకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని మరియు మంత్రులతో మాట్లాడి స్థలం త్వరలోనే ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు.

# ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కిన జూనియర్ లెక్చరర్ జి కవిత

**-ప్రభుత్వ కళాశాల నందు పనిచేస్తున్న తోటి లెక్చరర్స్ నుండి తనకు రక్షణ కల్పించాలని జమ్మికుంట సిఐ కి ఫిర్యాదు.**



**హుజురాబాద్ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)**

పట్టణ పరిధిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ ఇంటర్ కళాశాల నందు గత 15 సంవత్సరాలుగా లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న జి కవిత గత కొన్ని రోజుల నుండి పి వరుణ్ ఎంపీసీ (ద్వితీయ సంవత్సరం) అను విద్యార్థి తనతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని,అతనికి కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ ,విద్యార్థి సంఘాల నాయకులు వత్తాసు పలుకుతున్నారని కవిత పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు పనిచేస్తున్న కవితతో వరుణ్ కుమార్ అనే విద్యార్థి దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, కాలేజీకి రెగ్యులర్గా రావాలి, హాజరు శాతం తక్కువగా ఉన్నది అన్నందుకు తన తండ్రి అయినటువంటి రాజుకి సమాచారం ఇస్తే “మావాడు రాడు అయితే ఏం చేస్తావ్ నీకు చేతనైంది చేసుకో” అని మర్యాద లేకుండా మాట్లాడారని కళాశాలలోని కొంతమంది లెక్చరర్స్ విశ్వనాథ్ రెడ్డి ఫిషరీస్,డి మహేష్ కెమిస్ట్రీ,పి సీమ ఫిజిక్స్,సహాయంతో వారి సలహాలు సూచనలతో గత ఐదు రోజుల నుండి విద్యార్థి సంఘాలతో కాలేజీలోకి వచ్చి, ఎలాంటి పర్మిషన్ లేకుండా క్లాస్ రూమ్ లోకి వచ్చి తన మీద దౌర్జన్యం చేస్తున్నారన్నారు, ఇలా ఎందుకు చేస్తున్నారు అని అడిగితే నిన్ను సస్పెండ్ చేయిస్తాం అని నీ అంతు చూస్తాం నిన్ను చంపుతాం అని బెదిరిస్తున్నారన్నారు, నిజాయితీగా నా విధులు నేను నిర్వహిస్తుంటే తోటి లెక్చరర్స్ కూడా తనకు వ్యతిరేకంగ మారి కళాశాలలో చదువుతున్నటువంటి పిల్లలను కూడా తనకు వ్యతిరేకంగా మార్చి కొన్ని సామాజిక మధ్యమాలలో తనకు వ్యతిరేకంగా వార్తలు వచ్చేలా చేశారని, అందుకుగాను జూనియర్ కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ విశ్వనాథ్ రెడ్డి, మహేష్ ,సీమ వీరితో తనకు ప్రాణభయం ఉందని కవిత జమ్మికుంట పోలీస్ స్టేషన్ నందు సిఐ రామకృష్ణకు ఫిర్యాదు చేస్తూ తన గోడును వెలగొచ్చుకున్నారు. కావున వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గంజాయిని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష సమావేశానికి పిలుపు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 10:



జగద్గిరిగుట్టలో మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరగబోయే గంజాయి వ్యతిరేక అఖిలపక్షాల, బస్తీ కమిటీల సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ వెంకటేష్, కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ నాయకులు సాయి పంతులు, జగతగిరిగుట్ట, మైసమ్మ నగర్ (ఏ, బీ బ్లాక్), శ్రీనివాస్ నగర్, లెనిన్ నగర్, మక్దూమ్ నగర్ బస్తీల పెద్దలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి వ్యతిరేక కార్యక్రమం సమాజానికి ఎంతో అవసరమని, ఇలాంటి సమావేశాలు మంచి మార్పుకు దారితీస్తాయని పేర్కొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు అందరూ ఏకమవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్, ప్రజానాట్యమండలి నాయకులు బాబు, పార్టీ నాయకులు వెంకటేష్, జంబూ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి...

-డాక్టర్ సోలపోగుల స్వాములు...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 10

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో అస్మిత ప్రోగ్రాం లో భాగంగా సోమవారం రోజున అథ్లెటిక్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కొరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా మరియు భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోల పోగుల స్వాములు జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. భారత ప్రభుత్వము భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వచ్చే విశ్వ క్రీడలకు ఆదిత్య మీస్తున్న నేపథ్యంలో బాలికల యొక్క నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారతదేశం భవిష్యత్తులో నిర్వహించే 2036 లో విశ్వ క్రీడలను దృష్టిలో ఉంచుకొని 14, 16 సంవత్సరాల లోపు బాలికలకు నైపుణ్యాలను వెలికి తీయడానికి పరుగు పోటీలు,దూరం తుంకే ఎత్తు దుంకే పోటీలు, విసరడం పోటీలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వచ్చిన బానోతు రవీందర్,లిక్కి తేజ హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి అంజయ్య,, ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాదు,బాలయ్య, స్వేరోస్ నాయకులు భీమయ్య,,చంద్రశేఖర్,మల్లేష్, హరికుమార్,బీసీ రాష్ట్ర నాయకులు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముత్యం యాదవ్,,మల్లేష్ వ్యాయామ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## మూగబోయిన తెలం'గానం'

– అందె శ్రీ మరణం పట్ల ధనుంజయ నాయుడు సంతాపం

పాలకీడు తెలంగాణ పత్రిక నవంబర్ (10):



సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో ప్రముఖ కవి అందె శ్రీ మరణం పట్ల ఆయన విడుదల చేసిన తన సంతాప సందేశంలో ప్రముఖ కవి,రచయిత అందే శ్రీ ఆకస్మిక మరణం పట్ల బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమానికి తన పాటలతో ఉత్తేజాన్ని కలిగించారన్నారు. వారి రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార గీతంగా గుర్తించి, వారిని గౌరవించిందన్నారు. మాయమైపోతున్నడమ్మా మనసున్న మనిషి అని ప్రముఖ విప్లవ కవి వాగ్గేయకారుడు మాయమైపోయాడని చాలా బాధాకరమని ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అయ్యారని వామపక్ష పక్షపాతి ఇలా ఆకాల మరణం పొందడం బాధాకరమని అందె శ్రీ మృతి సాహితీ లోకానికి తీరని లోటన్నారు...!!

## బీసీ 42% రిజర్వేషన్ అమలు అయ్యాక నే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కలెక్టర్ కు వినతి పత్రం

(తెలంగాణ పత్రిక నవంబర్ 10 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

ఖమ్మం : ఖానాపురం హవేలీ 42% బీసీ రిజర్వేషన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని బీసీ సంఘం నాయకులు 42% బిజీ రిజర్వేషన్ అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వినతి పత్రం అందించడం జరిగినది . ఈ సందర్భంగా ముదిరాజు హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయాకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తానని చెప్పి నేడు తప్పుకునే ప్రయత్నం కనపడుతుంది కనుక ఈ రాష్ట్రంలో బహుజన సమాజం మేల్కొని రిజర్వేషన్ అమలు అయ్యాక అనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని



అందుకోసం ఉద్యమించాలని అన్నారు . మోపు మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వాన్ని మెడలోంచి బీసీ రిజర్వేషన్ నైన్త్ షెడ్యూల్లో పెట్టేందుకు రాబోయే శీతాకాలపు పార్లమెంటు సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ పార్లమెంటును స్తంభించేలా రిజర్వేషన్ సాధన కొరకు కృషి చేయాలని అన్నారు . పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఖమ్మం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు పొదకండి రాంబాబు మాట్లాడుతూ 42% రిజర్వేషన్ సాధన కొరకు ఈ రాష్ట్రంలో బీసీ ఎస్సీ, ఎస్టీ ఐక్యమై పోరాడి సాధించుకునే హక్కు ఇది ఈ రిజర్వేషన్ సాధన ద్వారా మన పిల్లల బతుకులు విముక్తి అయితాయని బహుజన జాతుల ఆత్మగౌరవం కొరకు బహుజన రాజ్యాధికార సాధన కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు నాచ బోయిన నరేష్ , ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు .

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న ప్రభుత్వ అధికారులు

తంగళ్ళపల్లి నవంబర్ 10(తెలంగాణ పత్రిక )

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న బాల్య వివాహాన్ని ప్రభుత్వ అధికారులు,పోలీసులు నిలిపివేశారు. పోలీస్ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం..... తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో బాల్య వివాహం జరుగుతుందని ఖచ్చితమైన సమాచారం మేరకు అక్కడికి చేరుకోగా బాల్య వివాహానికి సంబంధించి పెళ్లి కుమారుడికి వయస్సు తక్కువ ఉండడంతో సంబంధిత అధికారులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజని కి,చైల్డ్ వెల్ఫర్ కోఆర్డినేటర్ స్రవంతికి సమాచారం అందించామని తెలిపారు. అధికారులు వచ్చి బాల్య వివాహాన్ని అడ్డుకోగా అబ్బాయిది తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ బాబాజీ కాలనీకి చెందిన వినుకొండ సురేష్ (20)తండ్రి లక్ష్మణ్,అమ్మాయి చిర్లవంచ ఆర్ఆర్ఆర్ కాలనీ వేములవాడ టౌన్ చెందిన మేకల గౌతమి(17)తండ్రి రమేష్ ఇద్దరికి సంవత్సరాలు నిండక పోవడంతో బాల్య వివాహాన్ని నిలిపివేశారు. ఫంక్షన్ హాల్ యజమానిని పిలిచి సరియైన సమాచారం తెలుసుకుని పెళ్లికి అర్హులా? కాదా? వయస్సు నిండినదా లేదా? అని పరిగణించుకున్నా ఫంక్షన్ హాల్ కిరాయికి ఇవ్వాలని తగు సూచనలు చేశారు. ఇకముందు మండలంలో ఎవరైనా బాల్యవివాహాలు చేసుకుంటురని తెలిస్తే సంబంధిత అధికారులకు గాని,గ్రామ సర్పంచి గాని,సెక్రెటరీ గానీ సమాచారం అందించాలని మండలంలో ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే సంబంధిత



అధికారులచే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి,ఏఎస్ఐ జాన్,హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ ప్రశాంత్ గౌడ్,తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలలో దెబ్బతిన్న రోడ్ పనులు వేగవంతంగా మరమ్మతులు చేపట్టాలి

-పి . ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్
-ఎన్నికల విధులు నిర్లక్ష్యం చేయొద్దు
-జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష .

సంగారెడ్డి నవంబర్ 10(తెలంగాణ పత్రిక) ప్రతినిధి:

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ పనులు ను వెంటనే మనమతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వర్షాలలో దెబ్బతిన్న రోడ్ పనులు వేగవంతంగా మరమ్మతులు చేపట్టాలి : పి . ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్

**ఎన్నికల విధులు నిర్లక్ష్యం చేయొద్దు జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష .**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ పనులు ను వెంటనే మనమతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరంజిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు ... ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు మరమ్మత్తు పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. టెండర్లు పూర్తయిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించోదన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. పటాన్చెరువు




నియోజకవర్గ పరిధిలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బిఎల్ఓ లను బిఎల్ఓ సూపర్వైజర్లను సరిగా మానిటర్ చేయకపోవడం వల్ల అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడం లేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇంకా కొంతమంది బిఎల్వోలు తమ ఆప్ లో ఇప్పటికీ లాగిన్ కాలేదని అలాంటి సమస్యలు ఇకముందు పునరావృతం కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టి ఎస్ బి పాస్ కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాసిల్దార్ల నుండి మున్సిపల్ కమిషనర్ల నుండి కలెక్టరేట్కు వచ్చే ఫైళ్ళలో పూర్తి సమాచారంతో పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ పద్మజారాణి, ,సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు. వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు మరమ్మత్తు పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా



చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించోదన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బిఎల్ఓ లను బిఎల్ఓ సూపర్వైజర్లను సరిగా మానిటర్ చేయకపోవడం వల్ల అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడం లేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇంకా కొంతమంది బిఎల్వోలు తమ ఆప్ లో ఇప్పటికీ లాగిన్ కాలేదని అలాంటి సమస్యలు ఇకముందు పునరావృతం కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టి ఎస్ బి పాస్ కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాసిల్దార్ల నుండి మున్సిపల్ కమిషనర్ల నుండి కలెక్టరేట్కు వచ్చే ఫైళ్ళలో పూర్తి సమాచారంతో పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ పద్మజారాణి, ,సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవ్ చైల్డ్ విభాగం కోసం ఢిల్లీకి 1500 కి.మీ.ల సైకిల్ యాత్ర

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 10, తెలంగాణ పత్రిక

సేవ్ గర్ల్ చైల్డ్.. ఆడ పిల్లలను కాపాడండి.. వారసుల పేరుతో కడుపులోనే చంపుకోవద్దు.. ఆడ పిల్లలు ఇంటి మహా లక్ష్ములు... ఈ నినాదాలతో నిజామాబాద్ కు చెందిన ఓ యువకుడు ఉద్యమం చేస్తున్నాడు.. ఇప్పుడు ఏకంగా నిజామాబాద్ నుంచి ఢిల్లీకి ప్రధాని మోడీని కలిసి ఓ ప్రత్యేక విభాగాన్ని తీసుకురావాలని కోరడానికి సైకిల్ యాత్ర ప్రారంభించాడు.. శ్రీనివాస్.. నిజామాబాద్ కు చెందిన యువకుడు.. 2018 నుంచి వినూత్న ఉద్యమాన్ని చేపట్టారు.. సేవ్ గర్ల్ చైల్డ్ ఆడ పిల్లల్ని కాపాడండి అంటూ రోడ్లపై కూడళ్లపై ఫ్లెక్సీలు ప్రదర్శిస్తున్నారు.. అయితే కేంద్ర ప్రభుత్వం సేవ్ గర్ల్ చైల్డ్ ప్రత్యేక విభాగాన్ని తీసుకురావాలని అతను డిమాండ్ చేస్తున్నాడు.. ఇందులో భాగంగా ఇప్పటి వరకూ అదే డిమాండ్ తో ఫ్లెక్సీలు ప్రదర్శిస్తున్నారు.. అదే డిమాండ్ తో ఇప్పుడు ఏకంగా ఢిల్లీకి అది కూడా 1500 కిలోమీటర్ల దూరం సైకిల్ పై వెళ్లాలని నిర్ణయించుకున్నాడు.. మొక్కవోని సంకల్పంతో సోమవారం నాడు సైకిల్ యాత్ర చేపట్టారు.. ప్రధాని మోడీని కలవడమే లక్ష్యం..




మోడీని కలిసి ఆ విభాగం ఏర్పాటయ్యేలా చూడాలని కోరడం శ్రీనివాస్ టార్గెట్.. తద్వారా ఆ విభాగం ఏర్పాటు అయ్యి దేశం మొత్తం ఆడ పిల్లల రక్షణ చట్ట బద్దంగా జరిగే సదుద్దేశంతో శ్రీనివాస్ పోరాడుతున్నారు.. అందుకే సైకిల్ యాత్ర మొదలుపెట్టాడు.. నిజామాబాద్ ఆర్మూర్ మీదుగా జాతీయ రహదారి పైకి ప్రవేశించారు.. తొలిరోజు నిర్మల్ వరకూ 60 కిలోమీటర్ల మేర సైకిల్ పై ప్రయాణించారు.. అక్కడ బస చేసి మళ్ళీ మంగళవారం బయలు దేరనున్నారు.. కాశ్మీర్ టు కన్యాకుమారి జాతీయ రహదారి 44 పై ప్రయాణం కొనసాగించనున్నారు.. ఢిల్లీ వరకూ వెళ్లి ప్రధాని మోడీని కలవనున్నారు.. చలికాలంలో అందులోనూ అయ్యప్ప మాల వేసిన శ్రీనివాస్ సేవ్ గర్ల్ చైల్డ్ కోసం చేస్తున్న ఉద్యమం నిజంగా ఆదర్శనీయం...

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి







**-రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-దళిత కాలనీలకు మహర్దశ**

**-సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూర్: నవంబర్, 10, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు కొత్తగట్టు, గుడెప్పాడ్, హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్, నీరుకుల్లా, పెంచికలపేట, కామారం, అగ్రం పహాడ్, చౌళ్ళపల్లి గ్రామాలలో 1 కోటి 60 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే మలకపేట గ్రామ శివారులోని వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి గ్రామానికి నాణ్యత మైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం అగ్రంపహాడ్ జాతర కమిటీ చైర్మన్ శీలం రమేష్ ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ ప్రజాప్రతినిధులు రాజస్వామి, రాధికా రాజు, కంచ రవి, అల్వాల రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ

**ఏటూరునాగారం(ములుగు) నవంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

మల్లంపల్లి, ములుగు మండలాలలోని చెరువులు మరియు కుంటలకు 35-40 సైజు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమము చేపట్టినాము. ఇట్టి కార్యక్రమమునకు సప్లయర్ డీసీఎం మూడు వాహనాలు పంపించడం జరిగింది. వాటిలో మూడు రకాల బొచ్చే, రోహో, బంగారు తీగ, చేప పిల్లలను పంపించటం జరిగింది. కానీ వాటి తగిన సైజు లేనందున తిరిగి పంపించుటకు నిర్ణయం తీసుకున్నాము. కానీ అప్పటికే సంఘ సభ్యులు వచ్చినందున వారికి సైజు కరెక్టుగా లేదు కావున బండ్లను రిటర్న్ చేయదలచినాము అని తెలియపరచగా కానీ వారు ఎలా ఉన్నా పర్వాలేదు ఇప్పటికే ఆలస్యం అయినదని మేము మా ఇష్టపూర్వకంగా తీసుకోగలమని



తెలియపరిచినప్పుడు డి ఎఫ్ ఓ గా నేను మీకు పూర్తిగా ఇష్టమైన ఎడల తీసుకోనగలరని లేనిచో రిటర్న్ పంపించగలరని తెలియపరిచినారు. నాలుగు సంఘాలు ఒక గ్రామ పంచాయతీ వారు మొత్తం 25 చెరువులకు గాను 3,04,800 ఉచిత చేప



పిల్లలు వారి పూర్తి అంగీకారంతో తీసుకొని వెళ్ళినారు. మిగిలిన చేప పిల్లలు మరియు వాహనాలను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వెనుకకు పంపించటం జరిగినది. మరల తిరిగి రెండు లేక మూడు రోజుల్లో సరైన సైజు చేప పిల్లల పంపిణీ చేయగలము అని తెలుపుచున్నాము. సల్మాన్ రాజు జిల్లా మత్స్యశాఖ అధికారి, ములుగు.

# రాజకీయాలపై యువత చైతన్యంతో ముందుకు రావాలి

**-గ్రామాల అభివృద్ధి పై యువకులదే పై చేయి కావాలి**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక 10**

ఒకప్పుడు రాజకీయాలు అంటే అనాసక్తి చూపిన యువతరం ఇప్పుడు పూర్తి జ్ఞానంతో, చైతన్యంతో ముందుకు వస్తున్నారు యువతలో ఎన్నికలు, ప్రభుత్వ పాలన పట్ల పెరిగిన ఈ అవగాహన అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది, కేవలం ఓటు వేయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం, సరైన నాయకుడిని ఎన్నుకోవడంపై వీరు దృష్టి సారిస్తున్నారు. విధానాలపై లోతైన విశ్లేషణ ఈ యువత కేవలం నాయకుల వ్యక్తిగత ప్రతిష్టను చూడకుండా, వారి విధానాలు మరియు ప్రణాళికల పై లోతైన చర్చలు చేస్తున్నారు. నిజమైన సమాచారం: యువకులు సోషల్ మీడియాను కేవలం వినోదం కోసం కాకుండా, ప్రభుత్వ పథకాలు, స్థానిక సమస్యలు, బడ్జెట్ కేటాయింపులు వంటి అంశాలపై నిజమైన సమాచారాన్ని సేకరించడానికి వినియోగిస్తున్నారు. తప్పుడు వార్తలను సులభంగా గుర్తిస్తున్నారు.

ప్రశ్నించే గొంతుక: స్థానిక ప్రజాప్రతినిధులు,



అధికారుల పనితీరుపై నిర్భయంగా ప్రశ్నిస్తున్నారు. గ్రామలలోని సమస్యల పరిష్కారం కోసం సామూహికంగా కృషి చేస్తున్నారు. ప్రలోభాలకు దూరం: ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు పూర్తిగా దూరంగా ఉండాలని వీరు నిర్ణయించుకుంటున్నారు. ఓటు హక్కును పవిత్రమైన ఆయుధంగా భావిస్తున్నారు. గ్రామంలోని ఈ సానుకూల మార్పును పెద్దలు, మేధావులు స్వాగతిస్తున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ,.. “రాజకీయాలపై యువతలో ఇంతటి చైతన్యం రావడం వరం. వారు చురుకుగా ఉంటేనే నాయకులు బాధ్యతగా ఉంటారు. మన గ్రామలు భవిష్యత్తు ఇప్పుడు సరైన చేతుల్లోకి వెళ్తుంది” అని అంటున్నారు యువకుడు/యువతి (మరొకరి పేరు) స్పందిస్తూ, “రాజకీయాల ప్రభావం మన చదువు, ఉద్యోగం, ఆరోగ్య సంరక్షణపై ఉంటుంది. అందుకే మేము వాటిని అర్థం చేసుకుని, సామాజిక బాధ్యతతో ఓటు వేయాలని నిర్ణయించుకున్నాము మార్పు మన నుంచే మొదలవ్వాలి,” అని అంటున్నారు భవిష్యత్తుకు భరోసా యువతలో వచ్చిన ఈ పరివర్తన గ్రామ రాజకీయాలకు కొత్త దిశను చూపుతోంది. చైతన్యవంతమైన, విజ్ఞానవంతమైన యువతరం తమ గ్రామాభివృద్ధికి, మెరుగైన ప్రజాస్వామ్యానికి పటిష్టమైన పునాది వేస్తున్నారు అనడంలో సందేహం లేదు. ఈ మార్పు ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం.

# కబ్జాకు గురైన భూమికోసం బాధిత మహిళ పోరాటం..

**-కీ..శే జైపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బాధితురాలు..**

**తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం విఠాయిపల్లికి చెందిన హైమావతి పొలం కబ్జా జరిగిందని భూపోరాటం చేస్తున్నారు. సోమవారం రోజున సుమారు 5వందల మంది మద్దతుతో కొట్ర దగ్గర దివంగత కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగింది. హైమావతి భర్త వీరేశం 2006 లో వెల్దండ మండలం కుప్పగండ్ల లో 10ఎకరాల6గుంటల భూమిని కొన్నారు. వీరేశం ఉన్నప్పుడు భూమిపై సాగు చేయడం జరిగింది. 2020లో వీరేశం శబరిమలలో



స్ట్రోక్ తో చనిపోయాడు ఆతర్వాత కొన్నాళ్ళకు తమ భూమి కుప్పగండ్ల రైతులు తమకు హద్దులు చూపించారని, అదేగ్రాణానికి చెందిన కొందరు తమ భూమిపై కన్నేసి నాకు భర్త లేనందున నేను ఏమిచేయలేనని ధీమాతో తమభూమి కబ్జా చేస్తున్నారని తన భర్తకు రాజకీయ గురువు అయిన దివంగత నేత జైపాల్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేసి, ఆక్రమణ కోసం ప్రయత్నం చేస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమభూమి తమకు దక్కేలా చూడాలని బాధితురాలు హైమావతి కోరుతున్నారు. వెల్దండ మండలం కుప్పగండ్లలో ఉన్న 10ఎకరాల 6 గుంటలకు సంబంధించిన భూపత్రాలు తమ వద్ద ఉన్నప్పటికీ అక్రమార్కులు తమ భూమిని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. హైమావతి కి జరుగుతున్న అన్యాయానికి స్పందించిన నాయకులు న్యాయం జరిగేవరకు ఆమెవెంటే ఉండి అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పోరాటం చేస్తామంటున్నారు.

# సాహితీ లోకానికి తీరని నష్టం

**-సాహితీపరంగా సూచనలు ఇచ్చిన మహోన్నత వ్యక్తి**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక:**

అమరుడు అందెశ్రీ తో 35 సంవత్సరాల అనుబంధం. రెండు సంవత్సరాల క్రితం మా ఇంటికి వచ్చి భోజనం చేసి బహుజన సాహిత్య అకాడమీ ఆఫీసు కి వచ్చి అనేక సలహా సూచనలు ఇచ్చినటువంటి మహోన్నత వ్యక్తి అందెశ్రీ. వారు లేకపోవడం సాహితీ లోకానికి తీరని నష్టం.. అన్నకు జోహార్లు..

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి.

**-ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.**



**ఏటూరునాగారం(ములుగు) నవంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (7) దరఖాస్తులు .జె.వసంత రావు అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కి మరియు .డి.జనార్ధన్ డిప్యూటీ డైరెక్టర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.

# కంది మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి



**సంగారెడ్డి నవంబర్ 10 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి......**

సంగారెడ్డి జిల్లాలో కంది మండలంలోని సోమవారం ప్రాథమిక సహకార కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి ప్రారంభించారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తీమశాతం ఎక్కువగా ఉన్న తీసుకోవాలని ఆమె అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, మరియు గ్రామ పెద్దలు ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# పట్టణంలో కోతుల స్వైర విహారం

**-భయాందోళనలకు గురి అవుతున్న ప్రజలు.**

**-మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేసిన వార్డు అధ్యక్షులు గట్టు రాకేష్..**

**హుజురాబాద్ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)**



జమ్మికుంట పట్టణం లో రోజురోజుకూ కోతుల సంఖ్య పెరిగిపోవడంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. ముఖ్యంగా 29 వ వార్డులో పరిసరాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది.కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులకు తెగబడుతున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. కేవలం రోడ్లపైనే కాదు, ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను దోచుకెళ్తున్నాయి. ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు, కొన్నిచోట్ల ఇంట్లోకి వస్తున్న కోతులను అడ్డుకునే ప్రయత్నంలో కొంతమంది గాయాలపాలైన ఘటనలు కూడా నమోదయ్యాయి.కోతుల బెడదను నివారించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం


## జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాసరావు నియామకం




సూర్యాపేట జిల్లా బ్యూరో ,(తెలంగాణ పత్రిక) నవంబర్ 10

జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు 10. 11. 2025 సోమవారం హైదరాబాదులోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణ మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా బీసీల అంత ఐక్యంగా ఉద్యమించాలని, సూర్యాపేట జిల్లాలో బీసీల ఐక్యత కోసం కృషి చేయాలి అని బీసీల ఉద్యమంలో సూర్యాపేట జిల్లా అగ్ర బాగానే ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులు నియమించిన ఆర్ కృష్ణయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, సూర్యాపేట జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కమిటీలు ఏర్పాటు చేసి మండల గ్రామస్థాయిలో బీసీల ఐక్యతకు తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తూ కమిటీ నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ర్యాగ అరుణ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలి టీజీ ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి

సంగారెడ్డి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......



సంగారెడ్డి రైతులు తమ ధాన్యాన్ని మధ్య దళారులకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని డిజిఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి సూచించారు. సంగారెడ్డి మండలం తాళ్లపల్లి గ్రామంలో సోమవారం ఆమె వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎట్టి పరిస్థితుల్లో వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిన కేంద్రాల్లోని విక్రయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.ర

## నిజామాబాజిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ టౌన్ పోలీసులు మరియు ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ

తెలంగాణ పత్రిక బోధన్ నవంబర్. 10.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ టౌన్ పోలీసులు మరియు ట్రాఫిక్ పోలీసులు కలిసి వాహనాలు ఆపడం మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ను మరియు ట్రిబుల్ డ్రైవింగ్ చేసేవారికి తగిన జరిమానా విధించడం కొన్ని వాహనాలకు లైసెన్స్ లేకుండా ఉండడం వలన అటువంటి వాహనాలను సీజ్ చేయడం బోధన్ టౌన్ సి వెంకటనారాయణ గారి ఆధ్వర్యంలో ప్రతిరోజు వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుంది. టౌన్ ఎస్ఐ భాస్కరాచారి ఎస్సై చిరంజీవి మరి స్పెషల్ పార్టీ వారు అలాగే వారితో పాటు టౌన్ సంబంధించిన జమిందారులు గంగాధర్ మరియు కానిస్టేబుల్స్ వాహనాల తనిఖీలు తమ సుబ్బందితోపాటు చెక్ చేయడం జరుగుతుంది.

## అందెశ్రీ మృతి పట్ల సంతాపం తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారులు

ఓదెల నవంబర్ 10(తెలంగాణ పత్రిక)



ఓదెల మండలంలోని కొలనూరు రైల్వేస్ట్ దగ్గర తెలంగాణ ఉద్యమకార్ల ఫోరమ్ ఆధ్వర్యంలో కవి అందెశ్రీ మూర్తి పట్ల సంతాపం వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భంలో జయ జయహే తెలంగాణ గీతం రచించి తెలంగాణ ప్రజల అభినందనలు పొందిన గొప్ప వ్యక్తి, గత ప్రభుత్వం గుర్తించలేదు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆ గీతాన్ని రాష్ట్రీయ గీతంగా ప్రకటించాడు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నాడు ఈరోజు తెల్లవారుజామున ఆయన మరణించాడు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఫోటోకు పూలమాల వేసి నివాళులు అరపించడమైనది. అని అన్నారు ఈ కార్యక్రమం లో కందుల అశోక్ పటేల్, గాజుల శివశంకర్, సాతరి రాజేశం, కర్రె లక్ష్మారెడ్డి, కర్నా మోహన్ రెడ్డి, మేరె శంకరయ్య, శీలం మల్లారెడ్డి, కొంగరి శంకరయ్య, కర్రె ప్రభాకర్ రెడ్డి, సాధాకర్ రెడ్డి, గుండేటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్యదశను మాయం చేస్తున్న మాయదారి సెల్ ఫోన్

- చిన్నపిల్లలపై తీవ్ర ప్రభావం...
- మానసిక సమస్యలతో సతమతమవుతున్న చిన్నారులు
- బయటకు వెళ్లి ఆడుకునేలా ప్రోత్సహిస్తే మేలు

లక్షెట్టిపేట,నవంబర్ 10,తెలంగాణ పత్రిక, ప్రత్యేక కథనం

చందమామ రావే... జాబిల్లి రావే.. కొండెక్కి రావే.. గోరుముద్ద తేవే అంటూ చిన్నపిల్లలకు లాలి పాటలు పాడుతూ గోరుముద్దలు తినిపించే రోజులు పోయి ఉదయం లేచింది మొదలుకొని రాత్రి పడుకునే వరకు సెల్ ఫోను చూపిస్తూ తినిపించటం మొదలు పెట్టడమే చిన్నపిల్లలకు పెద్ద శాపంగా మారుతుంది. చిన్నపిల్లలు సెల్లు లేనిదే నిమిషము ఉండలేని పరిస్థితి నెలకొంది. రాత్రి పడుకునే ముందు కూడా సెల్ ఫోను లేనిదే నిద్ర పట్టడం లేదంటే ఫోన్ కు ఎంత కనెక్ట్ అయ్యామో పెద్దగా చెప్పనక్కర లేదు. దీంతో చిన్నపిల్లల ఎదుగుదల పై తీవ్ర ప్రభావం పడుతుంది. చిన్నపిల్లలను బయటకు వెళ్లి ఆడుకునేలా ప్రోత్సహిస్తే సెల్ ఫోనుకు దూరమయ్యే అవకాశాలుంటాయి.

- పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం..




సెల్ ఫోన్, స్మార్ట్ ఫోన్ డిజిటల్ పరికరాల వలన చిన్న పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతోంది. దీంతో చిన్నారుల్లో మానసిక సమస్యలతో చదువులో వెనుకబడిపోతున్నారు.

- సెల్ ఫోన్తో కంటి సమస్యలు

సెల్ ఫోన్ అధికంగా వాడడం వలన చిన్నపిల్లలకు కంటి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. ఏ పిల్లలను చూసిన కంటి అద్దాలు పెట్టుకొనే కనబడుతున్నారు.

- ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై...

సెల్ఫోన్ విచ్చలవిడిగా వాడడం వలన పిల్లలు యువకులు ఆన్లైన్ గేమ్ లకు బానిసలై లక్షల రూపాలు పోగొట్టుకుని జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు.

- ఆన్లైన్ గేమ్ లపై నిషేధం విధిస్తే మేలు...

పిల్లల భద్రత దృశ్య ఆన్లైన్ గేమ్ లను నిషేధిస్తే కొంతమేర సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించవచ్చని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

- మైదానం వైపు ప్రోత్సహిస్తే...

పిల్లలను మైదానం వైపు ప్రోత్సహిస్తే బాగుంటుంది. మైదానంలో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుకోవాల్సిన పిల్లలు యువకులు , సెల్ ఫోన్ లో బందీలుగా మారుతున్నారు. చివరికి పాఠశాలల్లో హోంవర్క్ ఇస్తే గూగుల్ పై ఆధారపడుతున్నారు. దీంతో సృజనాత్మకతను కోల్పోతున్నాయి.

- తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తే మేలు...

తల్లిదండ్రులు పిల్లల గురించి చరిత్ర వహిస్తే మేలు జరిగే అవకాశం ఉంది. సెల్ ఫోన్ వలన కలిగే అనార్థాల గురించి పిల్లలతో తరచూ చర్చిస్తూ ఉండాలి. పాఠశాల నుండి ఇంటికి రాగానే దగ్గరుండి హోంవర్క్ చేయించాలి. పిల్లల ముందు తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్ వాడకపోతే మంచిది.

# మహిళల, చిన్నారుల భద్రత విషయంలో రాజీపడేదే లేదు

–హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్..
–మహిళా భద్రతా విభాగం పనితీరుపై సమీక్ష

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 10:

మహిళలు,చిన్నారుల భద్రత విషయంలో రాజీపడేదే లేదని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు.మహిళల భద్రత, రక్షణ అనేది సామాజిక బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఐసీసీసీ ఆడిటోరియం లో సోమవారం మహిళా భద్రత విభాగం పనితీరుపై సీపీ వీసీ సజ్జనర్, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ విభాగంలోని మహిళా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులను ఆరా తీశారు. షీటీమ్స్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, జువైనల్, తదితర విభాగాల పోలీస్ అధికారులతో మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహిళా భద్రత విషయంలో వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు.మహిళలు బాధతో పోలీస్ స్టేషన్లకు వస్తారని,వారితో మానవత దృక్పథం





వ్యవహరించాలని సూచించారు. అన్యాయం జరిగిందని వచ్చే బాధిత మహిళకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించాలన్నారు.కేవలం కేసులు నమోదు చేసి వదిలేయొద్దని, సమగ్రంగా దర్యాప్తు చేయాలన్నారు. పోక్సో,అత్యాచార కేసుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని, చిన్నపిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్, స్వీయరక్షణ విషయాలు నేర్పాలని సూచించారు.ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ అప్పుడే కాకుండా మిగతా సమయాల్లోనూ వీధి బాలలు,వెట్టిచాకిరి,పరిశ్రమల్లో మగ్గుతున్న బాలకార్మికులను రక్షించాలని ఆదేశించారు.ఆడపిల్లల జోలికి వస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నిందితులపై హిస్టరీ షీట్స్ తెరుస్తామని హెచ్చరించారు.వారికి పాస్పోర్ట్ మంజూరు కాదని,ప్రభుత్వ ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు సీపీ క్రైమ్స్ శ్రీనివాస్, డీసీపీమహిళా భద్రత లావణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## వ్యవసాయ కళాశాల నిర్మాణ భూ నిర్వాసిత రైతులకు వెంటనే తగిన రీతిలో న్యాయం చేయాలి

-భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక): నవంబర్ 10

హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో వ్యవసాయ కళాశాల భూ నిర్వాసిత రైతులకు తగిన రీతిలో నష్టపరిహారం చెల్లించాలని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలోని మగ్గంపగర్ ప్రాంతంలో వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు ఉద్దేశించబడిన భూములు (1041 సర్వేనెంబర్) నిరుపేద, చిన్న, సన్న కారు రైతులు ఏళ్ల తరబడి వారి కుటుంబ జీవనం కొరకు సాగు



చేసుకుంటూ వస్తున్నారు. ఇదే భూమలను వారు వారి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పసుపు, కుంకుమ కింద కూడా పెట్టడం జరిగింది. కాబట్టి వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని అక్కడి చిన్న, సన్నకారు రైతులకు తగిన రీతిలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వారికి నష్టపరిహారంగా ప్రతి ఎకరా భూమికి 30 లక్షల రూపాయలు, భూమిని కోల్పోతున్న రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగముతో పాటు, ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇవ్వడం మరియు వారి పొలాల్లో ఉన్నటువంటి బావులకు, బోర్లకు కూడా లెక్క కట్టడం వీటన్నిటితో పాటు భూమి కోల్పోతున్నటువంటి రైతులకు అదే పరిమాణంలో వేరే చోట ఎక్కడైనా ప్రభుత్వ భూమిని సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని ఈ ప్రధానమైన డిమాండ్లను నెరవేర్చాలని రైతు తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉమామహేశ్వరరావు గారు, పట్టణ ఉపాధ్యక్షులు విజయ్, రంగనాథ్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన ముదిరాజ్ నాయకులు

నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 10 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం పొనకల్ గ్రామ వాస్తవ్యులు రెడ్డబోయిన (ద్యాగల) కుమారస్వామి ముదిరాజ్ గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో మరణించడం జరిగింది, ఇట్టి విషయాన్ని ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఒరుగంటి తిరుపతి ముదిరాజ్ ద్వారా సమాచారం తెలుసుకొని పొనకల్ గ్రామ ముదిరాజ్ కుల పెద్దమనిషి లక్క రమేష్ ముదిరాజ్ గ్రామ కుల బంధువులతో మృతుని ఇంటి వద్దకు వెళ్లి కుమారస్వామి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ దుగ్గొండి ముదిరాజ్ సేవా సమితి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్ ముదిరాజ్ అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడవద్దని అండగా ఉంటామని మా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియపరిచారు. మృతుడు ద్యాగల కుమారస్వామి ముదిరాజు చిన్నప్పటినుండి సుతారి పని కూలి నాలి చేసి రెండు ఎకరాల భూమిని సంపాదించుకొని సమాజంలో సగర్వంగా బ్రతుకుతు ఆర్థికంగా స్థిరపడుతున్న నేపథ్యంలో కానరాని మహమ్మారి వ్యాధితో బాధపడుతూ దావఖాన లో ఉన్న భూమి అమ్ముకొని లక్ష రూపాయలు ఖర్చు పెట్టుకొన్న చివరికి తుది శ్వాస విడువడం చాలా బాధాకరం విచారకరం అన్నారు, ఇప్పుడిప్పుడే కుల బంధువులు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న తరుణంలో ముదిరాజు కుటుంబంలో ఇలాంటి విషాదం వ్యాధి వల్ల కుటుంబం చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ మాజీ ఎంపీపీ కాట్ల భద్రయ్య పొనకల్ మాజీ సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు ఎంపీటీసీ బండి జగన్ ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఒరుగంటి తిరుపతి ముదిరాజ్ పీఆర్



ముదిరాజ్ సేవా సమితి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్ ముదిరాజ్ ఎస్.ఎం.ఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులు దండు చిరంజీవి ముదిరాజ్ పొనకల్ గ్రామ కుల పెద్దలులక్క రమేష్ ముదిరాజ్ రెడ్డబోయిన పోశయ్య రాసమల ప్రభాకర్ ముదిరాజ్ బొల్ల రవి లక్క నరేష్ లక్క పోచయ్య లక్క రాజు లక్క అన్వేష్ మృతుని కుటుంబ సభ్యులు బదువులు గ్రామ వాస్తవ్యులు పాల్గొన్నారు.

# పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన





**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు.**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలన్నారు.

**సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ**

నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.715 కోట్లు ఖర్చు తో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

**-కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**-డిసెంబర్ 25 నాటికి మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మాణం పూర్తి ..**

**-మ్యానుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రధానమంత్రి చేతుల మీదుగా ఏప్రిల్ ప్రారంభం..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 10:





నేటి అవసరాలకు అనుగుణంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను పూర్తిగా పునర్నిర్మించుకుంటున్నాం అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులతో కలిసి వీడియో సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను గా అద్భుతమైన రైల్వేగా మనం పేరు తెచ్చుకున్నాం. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించుకుంటున్నాం.ప్రయాణికు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా డిజైన్ చేశాం.మొత్తం రూ.715 కోట్లు ఖర్చు పెడుతున్నాం.ప్రతి రోజు 1.97 లక్షల మంది, ప్రతి గంటకు 22 వేల మంది ప్రయాణికులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు వస్తున్నారు. వారికి ఇబ్బందులు లేకుండానే నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నారు. వచ్చే ఏడాది దశల వారీగా ఈ నిర్మాణం అందుబాటులోకి రానుంది. నాలుగు నెలల్లో సౌత్ బ్లాక్, డిసెంబర్ నాటికి రైల్వే స్టేషన్ పూర్తి కానుంది. 3 వేల మంది ప్రయాణికులు కూర్చునేలా 3 ఎకరాల్లో వెయిటింగ్ హాల్, ఫ్లాటిన్ వంటి సదుపాయాలు నిర్మిస్తున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు మాదిరిగానే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నిర్మాణం చేపడుతున్నాం. ఈ స్టేషన్‌కు నేరుగా మెట్రో అనుసంధానం చేపడుతున్నాం.బస్ స్టేషన్ కు కూడా నేరుగా చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్ డ్ సెక్యూరిటీ సిస్టమ్ స్టేషన్ లో ఉంటాయి. రోజుకు 5 లక్షల లీటర్ల మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పూర్తయితే ప్రతి రోజు 2.7 లక్షల మంది, గంటకు 32 వేల మంది ప్రయాణికులు వచ్చినా ఇబ్బందులు కలగకుండా తీర్చి దిద్దుతున్నాం.1.65 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేసేందుకు మద్దతు ఇస్తాం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా స్టేషన్ ను ప్రారంభించుకోవాలనేది నా ఆకాంక్ష. డిసెంబర్ 25 నాటికి మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించాం. తెలంగాణకు రైల్వే బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం 2014-15లో రూ.258 కోట్లు కాగా, 2025-26 నాటికి రూ.5,337 కోట్లకు పెరిగాయి. మోదీ గారి హయాంలో దాదాపు 21 రెట్లు పెరిగింది. 2014-15 నుంచి 2025-26 వరకు 11 సంవత్సరాల కాలంలో తెలంగాణకు జరిగిన రైల్వే బడ్జెట్ కేటాయింపుల మొత్తం రూ. 30,832 కోట్లు. 2004-14 మధ్య 10 సంవత్సరాలలో తెలంగాణలో 136 కి.మీ.ల కొత్త లైన్ల నిర్మాణం జరిగితే, 2014-25 మధ్య 11 సంవత్సరాల కాలంలో 346 కి.మీ.ల కొత్తలైన్ల నిర్మాణం జరిగింది.2004-14 మధ్య తెలంగాణలో 759 కి.మీ.ల రైల్వేలైన్ల విద్యుద్దీకరణ జరగగా, 2014-25 మధ్య 1,959 కి.మీ.ల రైల్వేలైన్ల విద్యుద్దీకరణ జరిగింది. కొత్తగా నిర్మించిన రైల్వేలైన్లు %d% నిర్మాణంలో ఉన్న రైల్వేలైన్లను మినహాయిస్తే, తెలంగాణలో 100 శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40 రైల్వేస్టేషన్ల ఆధునీకరణ జరుగుతోంది. పనులు పూర్తయిన వరంగల్, కరీంనగర్, బేగంపేట రైల్వే స్టేషన్లను ఇటీవలే ప్రారంభించుకున్నాం. అలాగే చర్లపల్లి రైల్వే స్టేషన్ ను కూడా వర్చువల్ గా ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు. గత పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 293 రోడ్ అండర్ బ్రిడ్జిలు, 43 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 49 ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరిగింది. హైదరాబాద్ నుంచి వేలమంది భక్తులు కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకుంటారు. వచ్చే సంక్రాంతి పండుగకు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభించి, మల్లన్న భక్తులకు రైల్వేసేవలను అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులు పూర్తి చేయాలి.ప్రస్తుతం తెలంగాణలో రూ.42,219 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోంది. రూ.294 కోట్లతో కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సికింద్రాబాద్ లో ప్రారంభించుకున్నాం. రూ.908.15 కోట్లతో మహబూబాబాద్ పరిసర ప్రాంతంలో మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు చేయనున్నారు.సికింద్రాబాద్‌లో 2 పిట్ లైన్లు, కాచిగూడలో 1 పిట్ లైన్ ఏర్పాటు చేసి వందేభారత్ మెయింటెనెన్స్ సౌకర్యాన్ని కల్పించనున్నారు.రూ.439 కోట్లతో వందేభారత్ కోచ్ ల మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక డిపో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.రూ.521.36 కోట్లతో కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రధానమంత్రి చేతుల మీదుగా ఏప్రిల్ నాటికి ప్రారంభించుకోనున్నాం.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ముందు రోడ్డు విస్తరణ పనులు చేయాలని ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసినా పట్టించు కోవట్లేదు.చర్లపల్లి రైల్వేస్టేషన్ కోచ్ ఫ్యాక్టరీని పూర్తి చేయాలని కూడా కోరుతున్నాను.చర్లపల్లి రోడ్డు కనెక్టివిటీ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేస్తే రైల్వే శాఖ నుంచి కూడా కావాల్సిన మద్దతు కూడా అందుతుంది.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.719 కోట్లు కాగా, ఇప్పటివరకు 50 శాతం పనులు పూర్తయ్యాయి. సౌత్ బేస్ మెంట్, మల్టీ లెవల్ కార్ పార్కింగ్, కాజీపేట వైపు ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి అయ్యాయి. సౌత్ మెయిన్ బిల్డింగ్, నార్త్ మెయిన్ బిల్డింగ్, కవర్ ఓవర్ ప్లాట్ ఫారం, హైదరాబాద్ వైపు ఫుట్ ఓవర్ బ్రిడ్జి తదితర పనులు నిర్మాణంలో ఉన్నాయి.. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు సత్య ప్రకాష్,ఆర్.గోపాల్ కృష్ణ సిపిఆర్ఓ ఏ శ్రీధర్,రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సేవాశ్రమ సంఘ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతంలోని తుఫాన్ "మొంథా" ప్రభావిత ప్రజలకు సహాయక కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా నవంబర్ 10 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బాధితులకు సహాయ వస్తువులు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఎన్ ఎన్ నగర్, మైసయ్య నగర్,వరంగల్ మండలం ఎన్టీఆర్ నగర్, ఎస్సీ కాలనీ , ఎస్ ఆర్ నగర్, ప్రాంతాల్లో తుఫాన్ బాధితులకు భారత సేవాశ్రమ సంఘ్ ద్వారా అవసరమైన వస్తువులు అందించడం అభినందనీయమని తెలిపారు.భారత సేవాశ్రమ సంఘ్ సెక్రటరీ స్వామి మునీశ్వరానంద మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు 1000 టీ షర్ట్స్ , 1000 చీరలు, 1000 ధోతీలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ఏఓ విశ్వప్రసాద్, తహసీల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తీరని లోటు

**-జగిత్యాల ఇందిరా భవన్లో అందెశ్రీ మృతికి ఘన నివాళులు.**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 10

ప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పై సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనంతో పాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయి.తెలంగాణ ఉద్యమాన్ని ఐలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా,సమాజానికి మాయమై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారు.అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గీతంగా ప్రకటించారు.అందెశ్రీ కి 2014 లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.

# అందెశ్రీ కి అశ్రు నివాళి



ఓదెల నవంబర్ 10(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ పరమపదించడంతో సాహితీ ప్రియులు, కవులు, అభిమానులు బృందాలుగా విచారాన్ని వ్యక్తం చేశారు. ఓదెల మండల కేంద్రంలో సోమవారం గవర్నర్ అవార్డు గ్రహీత, యువ కవి బ్రా హ్మణపల్లి రవీంద్ర చారి ఆధ్వర్యంలో స్వామి మెడికల్ స్టోర్ సెంటర్లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ,, "అందెశ్రీ కేవలం గీత రచయిత మాత్రమే కాదు, తెలంగాణ సాహిత్య పుటల్లో చిరస్థాయిగా నిలిచే సృజనకర్త. ఆయన పాటల్లో తెలంగాణ నేల వాసన, పల్లె హృదయం, మన సాంస్కృతిక వైభవం ప్రతిఫలించాయి. 'తెలంగాణా వేడుక', 'జయ జయ తెలంగాణా' వంటి గీతాలు ఆయన సృజన శక్తికి ప్రతీకలు. ఆయన గళం మాయమైనా, గీతాలు చిరస్మరణీయంగా మారాయి" అన్నారు. "ఇలాంటి మహానుభావులు మనలో పుట్టడం మన అదృష్టం. ఆయన గీతాల ద్వారా తెలంగాణకు గౌరవం, సాహిత్యానికి మాధుర్యం, కవులకు ప్రేరణ లభించింది. యువత ఆయన ఆలోచనలను, సృజనాత్మకతను అనుసరించి ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. సృష్టి ఉన్నంత వరకు కవిత్వం రూపంలో బ్రతికే ఉంటాడు కవి. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మెడికల్ రాజేంద్రప్రసాద్.బూరా రామచంద్రం, కొంపెల్లి అవినాష్, యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

**-కార్తీక సోమవారం పురస్కరించుకొని శివాలయంలో లక్ష బిల్వార్చన నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్**



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 10 తెలంగాణ పత్రిక

ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన లక్ష బిల్వార్చన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శివయ్య కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డైరీల బహుకరణ



నవంబర్ 10 తెలంగాణ పత్రిక

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన మేన్నేని వెంకటేశ్వర్ రావు నాలుగు వేల రూపాయల విలువైన ఒక వంద డైరీలను సోమవారం ఉదయం విద్యార్థులకు బహుకరించారు. విద్యార్థులకు రోజు వారి హెూమ్ వర్క్, పరీక్షల షెడ్యూల్, టైం టేబుల్, విద్యార్థి హాజరు స్థితి వంటి విషయాలు ఎప్పటికప్పుడు నోట్ చేసుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించిన డైరీలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు చేయూత అందించటం సంతోషకరం అని అన్నారు.ఈ సందర్భంగా తమకు డైరీలను అందించిన వెంకటేశ్వర్ రావుకు విద్యార్థులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతూ దాతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద, సిరిపురం సునిల్, చెక్కపల్లి అరుణశ్రీ అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ఏలేటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జయ జయహే తెలంగాణ గేయ రచయిత,అభ్యుదయ వాది, తెలంగాణ ఉద్యమకారుడు ,అందెశ్రీ, ఆకస్మిక మృతితో తెలంగాణ రాష్ట్రం ప్రజా కళాకారున్ని కోల్పోయిందని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. ప్రముఖ కవి,గాయకుడు అయిన,అందెశ్రీ, తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం తో కోట్లాది తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసిన మహెూన్నత వ్యక్తి,అందెశ్రీ,అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఉద్యమ స్ఫూర్తి కి ప్రోత్సాహకంగా,నంది అవార్డును, అందించిందన్నారు.ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం,కొత్వాల, తెలిపారు.ు

# లోక కవి అందెశ్రీ అకాల మరణానికి చింతిస్తు

**-గాయం గేయమైనవేళ పుస్తకాన్ని రచించిన కవి చిన్నాడి రమణారావు**

గొల్లపల్లి నవంబర్ 10తెలంగాణ పత్రిక

తెలంగాణ ఉద్యమంలో 2003 సంవత్సరంలో కరీంనగర్ లో తెలంగాణ సభలో పరిచయము మా మధ్య స్నేహాన్ని వికసింపజేసి నేటి వరకు నిరంతరంగా కొనసాగింది .అందెశ్రీ గొల్లపల్లి మండలం కేంద్రంలో 2005వ సంవత్సరంలో పుస్తకావిష్కరణ సభలో ఆవిష్కర్తగా అలాగే 2022వ సంవత్సరంలో గాయం గేయమైన వేళ సభలో పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించడం ఇంకా కళ్ళముందే కదలాడుతుంది తెలంగాణ వాగ్గేయకారులలో తాను ఒకడై ఎన్నో గేయాలకు ప్రాణం పోసినాడు జయ జయహే తెలంగాణ జాతి గీతాన్ని రాసి తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు నిత్యం ప్రాణదావల సంస్మరణం జరిగి ప్రజల నాలుకలపై తన గీతం నాట్యం ఆడుతూనే ఉంటుంది భారతదేశంలో స్వాతంత్రం రాకముందు నుండే వందేమాతర గీతం ప్రత్యేక రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గీతం ప్రజలచే గౌరవించబడి ఆలకించబడి ప్రత్యేక గౌరవం పొందింది అలాంటి అదృష్టం అందెశ్రీ బంకించంద్ర చటర్జీకి అందింది తన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ చేన్నాడి వెంకటరమణ రావు

# మెడల్ సోలార్ గ్రామంగా భిక్నూర్...

భిక్నూర్ , నవంబర్ 10 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో భిక్నూర్ గ్రామం ఎంపిక కావడం, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన కింద మెడల్ సోలార్ గ్రామంగా భిక్నూర్ ఎంపిక కావడంతో, అన్ని రకాల ప్రభుత్వ భవనాలకు ఉచితంగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తారు, ఈ క్రమంలో ప్రభుత్వ భవనాలను పరిశీలించి, సోలార్ విద్యుత్ కి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ భిక్నూర్ ఏఈ, సంకీర్త్, లైన్మెన్ మాణిక్యం, గ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారి మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రెడ్ కో జిల్లా మేనేజర్,ఈ రమణ మాట్లాడుతూ జిల్లా నుండి ఒక గ్రామాన్ని ఎంపిక చేయబడుతుంది ,దాంట్లో భాగంగా భిక్నూర్ గ్రామం ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు, ఉమ్మడి జిల్లా ఏ ఈ, జగదీప్ రాజ్, పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సంగారెడ్డి నందు న్యాయ అవగాహన సదస్సు

సంగారెడ్డి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి

జాతీయ న్యాయ దినోత్సవం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సంగారెడ్డి నందు న్యాయ అవగహన సదస్సు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు న్యాయ అవగహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (DLSA), సంగారెడ్డి ఆధ్వర్యంలో నేడు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహనా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు మహిళా హక్కులు, చట్టపరమైన రక్షణలు మరియు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి-సహ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.







ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకోవడం, చట్టాన్ని అర్థం చేసుకోవడం, మరియు అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందడం అత్యంత అవసరమని తెలిపారు. చట్టం ప్రతి పౌరునికి రక్షణ కవచం వంటిదని, మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో ధైర్యంగా నిలబడాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు, గృహ హింస నిరోధక చట్టం, డౌరి నిషేధ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, సైబర్ నేరాల నివారణ మరియు ఉచిత న్యాయ సహాయ సేవల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ 181, బాలల కోసం 1098 వంటి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ, విద్యార్థినులు ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా చట్టపరమైన జ్ఞానాన్ని పెంపొందించుకుని, సమాజంలో సక్రమమైన చట్ట అవగాహన కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఆమె జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీకి ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు, పారా లీగల్ వాలంటీర్లు మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదాం

**-టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 10

జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు ప్రస్తావించామన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.ప్రెస్ అకాడమి ఛైర్మెన్ నూతన అక్రిడేషన్ కార్డుల విధివిధానాలు రూపొందించి ఫైల్ మంత్రి వద్ద పెండింగ్ లో ఉందన్నారు.ఈ నెలాఖరులోగా అక్రిడేషన్ కార్డులను ఇవ్వకపోతే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లాలో ఉద్యమాలు చెపడదామని,ఇందుకు గాను కార్యవర్గ సభ్యులు భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలన్నారు. అలాగే నూతన సభ్యత్వాలపై దృషి సారించాలని సూచించారు. కమిటీ ఆమోదం మేరకు వచ్చే నెలలో జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని వివరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగారావు,జిల్లా ఉపాధ్యక్షుడు లోక రమణా రెడ్డిలకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విలేఖరులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అస్వస్థత

**-మధ్యాహ్న భోజనం తిని 17 మంది విద్యార్థులు అస్వస్థత గురి.**

హుజురాబాద్ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో మరో ఘటన నిరూపించింది. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనం చేసిన 17 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 9 మంది బాలికలు, 8 మంది బాలురు ఉన్నారు. నాసిరకం ఆహారం కారణంగానే ఈ ఘటన జరిగిందని తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేసిన కొద్దిసేపటికే మొదట



ముగ్గురు విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. ఆ తర్వాత మిగతా 14 మంది విద్యార్థులు కూడా కడుపు నొప్పి, వాంతులతో బాధపడటం మొదలుపెట్టారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు హుటాహుటిన అస్వస్థతకు గురైన 17 మంది విద్యార్థులను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులందరికీ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే, ఒకేసారి ఇంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో పాఠశాల వద్ద తీవ్ర ఆందోళనకర వాతావరణం నెలకొంది. అస్వస్థతకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంలో నాసిరకం నాణ్యతా లేని గుడ్లు పెట్టడం వలనే తమ పిల్లలు అస్వస్థతకు గురయ్యారని వారు ఆరోపించారు. నాసిరకం ఆహారం సరఫరా చేస్తున్నా కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తమ పిల్లలు ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. నాణ్యత లేని భోజనం పెడుతున్న వారిపై అలాగే దీనిని పర్యవేక్షించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# నాకు న్యాయం చేయండి

**-గత ఐదు సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రంలో నాతో ఆయాగా పని చేయించుకున్నారు**

**-అకారణంగా నన్ను తొలగించినారు**

**-అంగన్వాడి కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆయా కూరం పద్మ**

ములకలపల్లి నవంబర్ 10 తెలంగాణ పత్రిక

ములకలపల్లి మండలం మాదారం అంగన్వాడి కేంద్రం ఎదుట కూరం పద్మ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి విషయమై కూరం పద్మ విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మాదారం అంగన్వాడి కేంద్రం నందు ఆయాగా రెండు వేల రూపాయలు జీతంతో పనిచేస్తున్నానని మా నాయనమ్మ కూరం ముత్తమ్మ మరణాంతరణం ఆమె స్థానంలో ఈ యొక్క ఆయా ఉద్యోగమును అంగన్వాడి టీచర్ బోడెబట్ల భూషమ్మ నాకుఇవ్వటం జరిగిందని,మునుముందు నీకు రెగ్యులర్ చేస్తాను అని చెప్పినారు. 6000 వరకు జీతం వస్తుందని చెప్పినారు. అలాగే నాతో పదో తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని అనగా నేను ఓపెన్ పదో తరగతి చదివి ఉత్తీర్ణత సాధించాను. 2021 సంవత్సరం నుండి నేను



పనిచేస్తున్నానని ఇంట్లో పరిస్థితులు రీత్యా నేను కొన్ని రోజులు అంగన్వాడికి రాలేకపోయానని అట్టి విషయాన్ని అంగన్వాడీ టీచర్ బోడెబట్ల భూషమ్మకు తెలియజేశానని, నాకు తెలియకుండా కొత్తగా అంగన్వాడి ఆయాగా వేరే వారిని నియమించుకోవడం జరిగిందని అన్నారు. కావున కూరం పద్మ అంగన్వాడి సెంటర్ నందు నాకు న్యాయం చేయండి అని నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై అంగన్వాడి టీచర్ బోడబట్ల భూషమ్మను వివరణ కోరగా నేను ఎవరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తాను అని అనలేదు అలాగే నా సొంతంగా నేను 2000 రూపాయలు ఇవ్వటం జరిగిందని ఎటువంటి సమాచారం లేకుండా గత మూడు నెలలుగా కూరం పద్మ అంగన్వాడికి రావడం లేదని పిల్లలకు ఇబ్బంది అవుతున్న కారణంగా వేరే వారిని పెట్టుకున్నాని అన్నారు.

# గంజాయి హాట్ స్పాట్స్ ను తరచుగా తనిఖీ చేయాలి, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**-పాల్వంచ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్వంచ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే





వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ,సీఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, కళ్యాణి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక వర్గ పోరాటాలను బలోపేతం చేయాలి

**-కార్మిక వర్గ లక్ష్యాలకు కనుగుణంగా కార్మికులు ఉద్యమించాలి.**

**-8 గంటల పని విధానాన్ని రద్దు చేసే విధానాలను తక్షణమే మానుకోవాలి.**

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ డిమాండ్.**

ములకలపల్లి నవంబర్ 10 తెలంగాణ పత్రిక

బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు అమలు చేసేందుకు శ్రమ పాలసీ తీసుకొస్తుందని దాన్ని వెంటనే వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిఐటియు మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యపు ధోరణిలను ఖండించాలని డిమాండ్ చేశారు. దేశంలో దోపిడి, అసమానతలు పెట్టుబడి వర్గాన్ని బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గ లక్ష్యాలకు అనుగుణంగా




దోపిడీ లేని సమాజాన్ని స్థాపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమ పోరాటాలు నిర్వహించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తిప్పి కొట్టడంలో సిఐటియు అన్ని రంగాల కార్మికులను ఏకం చేసి నల్ల కార్మిక చట్టాలను ఇప్పి కొట్టడంలో సిఐటియు ముందు ఉందని తెలిపారు. దేశంలో వామపక్ష ప్రభుత్వం కేరళ తప్ప రాష్ట్రాలలో 10 విధానాన్ని అమలు చేయడానికి అనేక పాలకవర్గాలు అమలు చేయడానికి ప్రయత్నించాయని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేరళ రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రభుత్వం లేబర్ కోడ్ లను తిప్పి కొట్టడంలో ముందుందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ లేబర్ పాలసీని కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. శ్రమశక్తి నీతి లేబర్ పాలసీని మనస్ఫూర్తి పద్ధతిలో అమలు చేయాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగా న్ని అక్కన పెట్టడమేనని అన్నారు. భవిష్యత్తులో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమ పోరాటాలు బలోపేతం చెయ్యాలని అన్నారు. కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా సిఐటియు మాత్రమేనని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులందరికీ కనీస వేతలు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు దుబ్బాక ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, సిఐటి దమ్మపేట మండల కన్వీనర్ మురాహరి రఘు, బుగ్గ వెంకట నరసమ్మ, ఒరుగంటి శ్రీను, కేసరి జయ, చిక్కుల శ్రీను, వర్కా రుక్మాదారావు, నల్లి సుజాత,ఎస్కే మస్తాన్, ఉమా, ఇందిరా, వగ్గల ధారయ, కాంతి, తిరుపతమ్మ, సూరం పుల్లారావు, హలవత్ శివ, సైదమ్మ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి తాగేందుకు వచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న

**-సుజాతనగర్ ఎస్సై,మాలోతు రమాదేవి**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల,పరిధిలో నిషిద్ధ గంజాయి సేవించడానికి వచ్చిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తేదీ 9.11.2025 మధ్యాహ్నం సమయంలో చోటుచేసుకుంది. సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో పోలీస్ స్టేషన్లో విధుల్లో ఉండగా విశ్వసనీయ సమాచారం అందడంతో వేపలగడ్డ శివారులో తాటిపల్లి ఇష్టా హోమ్స్ సమీపంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద దాడి చేసి . అక్కడ ముగ్గురు వ్యక్తులు గంజాయి తాగడానికి సిద్ధమవుతుండగా పోలీసులు చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని పట్టుకునే క్రమంలో ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ వదిలి పారిపోయారు. ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



విచారణలో అతను జినుగు చేతన్ అలియాస్ మింటు, (తండ్రి సాల్మన్ రాజు, సన్యాసి బస్తి కొత్తగూడెం) అని తెలిపాడు. అతను, అలాగే పరారీలో ఉన్న సిర్ల సాయికిరణ్ (రామా టాకీస్ కొత్తగూడెం) మరియు మంచినీళ్ల పూజిత్ (సన్యాసి బస్తి కొత్తగూడెం) కలిసి గుగులోత్ నరేష్ అలియాస్ కోడి (టేకులబంజర) అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపాడు. పోలీసులు జినుగు చేతన్ వద్ద నుండి రూ.9,340 విలువైన 186.8 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ మరియు పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు పరారీలో ఉన్న నిందితులుగా గుగులోత్ నరేష్ (రామ్యా, టేకులబంజర), సిర్ల సాయికిరణ్ (శ్రీనివాస్, రామా టాకీస్ కొత్తగూడెం), మంచినీళ్ల పూజిత్ (శంకర్, సన్యాసి బస్తి కొత్తగూడెం) అని గుర్తించారు. గంజాయి కొనడం, అమ్మడం, సేవించడం, రవాణా చేయడం లేదా కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరిస్తూ ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన యెడల వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## సహజ కవిగా- ప్రజాకవిగా ప్రకృతికవిగా- కీర్తి కిరీటాలు అందుకున్న,అంద శ్రీ అకాల మరణం ఈ సమాజానికి తీరని లోటు

**-తెలంగాణ ఉద్యమకారులు, మల్లెల రామనాథం**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం కార్యాలయం నందు శ్రద్ధాంజలి ఘటిస్తూ తెలంగాణ ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు.రవి గాంచని చోటకూడా కవి గాంచును, అన్నట్లు తన కలము ద్వారా గలము ద్వారా మాయమైపోతున్నాడు మనిషన్నవాడు,జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం,లాంటి ఎన్నో ఆణిముత్యాలను తన గుండె లోతుల్లో నుంచి అందించిన వారు అందె శ్రీ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన పాట మాట ద్వారా సామాన్య ప్రజా సమూహాలను



చైతన్యపరిచి ఉద్యమాన్ని వరూతలూగించిన అందె శ్రీ మరణం నేటి ప్రజా చైతన్యానికి తీరని లోటు. పాట పసిపిల్లలను లాలిస్తుంది. పాట ప్రజలను పరవశింప చేస్తా ఉంది .పాట ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తుంది. అనేదానికి తెలంగాణ ఉద్యమంలో అందె శ్రీ పోషించిన పాత్రే నిలువెత్తు నిదర్శనం. కళ కళ కోసం కాదు ప్రజల కోసం అంటూ జీవితాంతం ప్రజా కళాకారుడుగా నిరాడంబరుడిగా జీవించిన అందె శ్రీ జీవితం భవిష్యత్తు కళాకారులకు ఆదర్శమని సమావేశం కొనిఆడింది. నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు మల్లెల రామనాథం ,బరగడి దేవదానం, ఎస్.కె. నబి సాహెబ్ ,బుడగం నాగేశ్వరరావు, ఎస్డిటి హుస్సేన్, బండి రాజుగౌడ్ ,రియాజ్ అహ్మద్ ఎస్ వెంకటేశ్వర్లు ,తుంపూరి శివ, రాగనబాబు,తదితరులు పాల్గొన్నారు. మల్లెల రామనాథం తెలంగాణ ఉద్యమకారుడు

# అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్

నర్సంపేట/చెన్నారావుపేట నవంబర్ 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర కవి, ఉద్యమకారుడు, సాహితీవేత్త అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ పేర్కొన్నారు.ఆయన ఆకస్మిక మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు."లంగాణ సాహితీ లోకంలో ఒక మహానుభావుడిని, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే కవిని కోల్పోయామని అన్నారు. జయ జయహే తెలంగాణ" పాట ద్వారా తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసిన అందెశ్రీ సేవలు మరువలేనివి. రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర అత్యంత కీలకమైంది," తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.సిద్ధన రమేష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నారావుపేట



## కమ్మ సంఘం కార్తీక వనభోజనం ఆత్మీయ సమ్మేళనం

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 10.



కమ్మ సంఘ సోదరులు కుటుంబ సమేతంగా కార్తిక వనభోజనం ఆత్మీయ సమ్మేళనం శివ నారాయణ ఆధ్వర్యంలోని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి తారక రామారావు కి పూలమాలతో సమర్పించి నమస్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి కమ్మ సోదరులు. కుటుంబ సమేతంగా కమ్మ సంఘ భవనానికి ఆసీనులైనారు. ఈ వేడుకలో మహిళలు నృత్య ఆటపాటలతో. కనువిందుగా అలరించారు. కుటుంబాల సభ్యులు ఆత్మీయంగా ఒకరికి ఒకరు ప్రేమగా పలక రించుకొని ఘనంగా వేడుకను నిర్వహించుకున్నారు. ఈ వేడుక అనంతరం కమ్మ సంఘ సోదరులు సహపంక్తి గా కలుసుకొని కార్తిక వనభోజనం కార్యక్రమాన్ని ఆనందంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండవ వెంకటేశ్వరరావు, శివ నారాయణ వ్యాఖ్యాతగా భారతీయ సత్యవాణి, అడ్లూరి రమాదేవి, రంగనాథ్, పెద్ద ఎత్తున కమ్మ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లామార్క్ ఫెడ్ డీఎం గా శశిధర్ రెడ్డి



కామారెడ్డి ,నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వ్యవసాయ శాఖలో ఏడిగగా పనిచేస్తూ డిప్యూటేశన్ పై కామారెడ్డి జిల్లా లో డిఎం మార్క్ఫెడ్ గా శశిధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్



కామారెడ్డి, నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రం లోని ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ సోమవారం తనిఖీ చేశారు.దప్రతీ నెల తనిఖీలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమీపం లో ఈవియం గోదాం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి సిసి కెమెరాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## శ్రీ స్వయంబు రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

కొడిమ్యాల.నవంబర్.10.తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా, నిజామాబాద్ మండలం, గుడిపేట గ్రామంలోని పూరాతన శ్రీ స్వయంబు రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తుల కోరికలను తీర్చే క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయంలో ప్రధాన అర్చకులు శ్రీ కిర్ని కుమారస్వామి గారి ఆధ్వర్యంలో మూడు లక్షల బిల్వపత్రాలతో పాటు 550 కమలాలతో శ్రేష్ఠమైన శివపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్, చంద్రకళ, తొడుపునూరి శ్రీనివాస్, ఉమ, తోడుమూరు చంద్రం, కవిత, ఎర్రగంటి ప్రకాష్, సరస్వతి, దెబ్బేటి దేవదాస్, రమాదేవి తదితర భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

తెలంగాణ పత్రిక



## సీఎం సహాయ నిధి నుండి 3 లక్షల ఎల్ఓసిని అందజేసిన షబ్బీర్

కామారెడ్డి, నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కేంద్రానికి చెందిన నీల ఆంజనేయులు కుమారుడు రాజేష్ గారు అనారోగ్యంతో బాధపడుతుంటే నిమ్స్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం 3 లక్షలరూపాయలు ఎల్ వో సి కాపీని రాజేష్ కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సోమవారం అందజేశారుఈ సందర్భంగా రాజేష్ కుటుంబసభ్యులు మాట్లాడుతూ అడగగానే వెంటనే స్పందించి వైద్యం కోసం ప్రభుత్వం నుండి 3,00,000/- రూపాయలు ఇప్పించినందుకు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ర్యాగింగ్ కాదు - ఇంటరాక్షన్ మాత్రమే: జేఎన్టీయూ ప్రిన్సిపల్ స్పష్టం



కొడిమ్యాల నవంబర్10.తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా, చొప్పదండి నియోజకవర్గం కొండగట్టు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ ఘటనగా సోషల్ మీడియాలో ప్రచారం పొందిన వీడియోలపై కళాశాల ప్రిన్సిపల్ స్పందించారు. ప్రిన్సిపల్ నరసింహ మాట్లాడుతూ "ఆ వీడియోలు ర్యాగింగ్‌కు సంబంధించినవి కావు. అవి మొదటి సంవత్సరం విద్యార్థులతో సీనియర్లు నిర్వహించిన ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ లో భాగం మాత్రమే.కాలేజీ ప్రాంగణంలో ర్యాగింగ్ జరగే అవకాశమే లేదు.ఘటనను తప్పుగా అర్థం చేసుకుని బయటకు వెళ్లింది,"అని స్పష్టం చేశారు."విద్యార్థుల మధ్య సత్సంబంధాలను పెంపొందించడమే ఉద్దేశ్యమని, ఎవరైనా విద్యార్థి హక్కులను ఉల్లంఘించే ప్రయత్నం చేస్తే, తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు"నరసింహ ప్రిన్సిపల్, జేఎన్టీయూ ,కొండగట్టు (నాచుపల్లి)

## తల్లాడ పోలీస్ స్టేషన్లో బిజెపి నేతలు ఫిర్యాదు.



తల్లాడ, తెలంగాణ పత్రిక నవంబర్10

ఖమ్మం కార్పొరేషన్ 55- 56 డివిజన్ వ్యక్తిగత గ్రూప్ కు సంబంధించిన మౌలాలి అనే వ్యక్తి మన ప్రియతమ నాయకుడు కేంద్ర హోమ్ సహాయక శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ అన్న RIP అనే ఫోటో పెట్టి స్టేటస్ పెట్టాడు అందుకు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు తల్లాడ బిజెపి అధ్యక్షులు చల్లా నాగులు అధ్యక్షతన తల్లాడ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాంతి నిలయం అయినటువంటి ఖమ్మం నగరంలో మునుపెన్నడు లేనివిధంగా ప్రస్తుత రాజకీయ నడుస్తన్నాయని భారతీయ జనతా పార్టీ మరియు దాని అనుబంధ సంఘాలు గాని హిందూ సంఘాలు గాని ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన వీటి వెనకాల ఒక వర్గం కు సంబంధించినటువంటి వ్యక్తుల ప్రమేయం ఉంటుంది దేశ హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ చనిపోయిన విధంగా పోస్ట్ పెట్టడం దేనికి నిదర్శనం ఇలాంటి పోస్టల్ పెట్టిన ఖమ్మం 56వ డివిజన్ కు చెందిన మౌలానా అనే వ్యక్తిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో, తల్లాడ మండల అధ్యక్షులు చల్లనాగులు జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి రాయల రమేష్ కిసాన్ మోర్చా మండల మాజీ అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు మరియు మండల పరిధిలో ఉన్నటువంటి జిల్లా రాష్ట్ర నాయకులు పదాధికారులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండలంలో గంజాయి పట్టివేత..

-ఎస్ఐ, కృష్ణా సాగర్ రెడ్డి

గొల్లపల్లి నవంబర్ 10తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామ శివారులో బాలస్తీ గణేష్ సం 23 వెల్గటూర్ మండలం స్తంభంపల్లి వాస్తవ్యుడు గంజాయి తరలిస్తుండగా పట్టు పడ్డ యువకుని వద్ద నుండి 80 గ్రాముల గంజాయి స్వాదిన పరుచుకొని ఎన్డిపిఎస్ చట్టం కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు ఎస్ఐ ,కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో గంజాయి తాగిన, అమ్మిన, కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అలాగే గంజాయి గురించి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ కు సమాచార అందించాలని ఎస్ఐ.కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

# గిరిజన బిడ్డ ఎక్సైజ్ సీఐ జయ శ్రీ కి అండగా ఉంటాం

-గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు, లావుడ్యా సత్యనారాయణ నాయక్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎంతో కష్టపడి కొలువు సాధించుకున్న అధికారి ఆమె మొదటి నుండి ఎవరికి భయపడని ముక్కుసూటి మానవత్వం కలిగిన ఎక్సైజ్ శాఖ సిఐగా పనిచేస్తున్న జయశ్రీ పై వస్తున్న ఆరోపణలు అవాస్తమని, కావాలని కక్ష సాధింపు చర్యకు కొంతమంది కుట్ర పండుతున్నారని, సిఐ జయశ్రీ కి గిరిజన సంఘం అండగా ఉంటుందని నాయ పోరాటానికి సిద్ధమవుతున్నామని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి నుంచి ఆమె రాజీలేని ఉద్యోగం చేస్తుందని కావాలని కొందరు ఆమెపై కక్ష్య పెంచుకొని కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు, ఆ శాఖలో ఎక్సైజ్ అసోసియేషన్ ఎన్నికల కాలపర్మతి ముగిసిపోయింది, తిరిగి ఆ యూనియన్ లో అధిపత్యం చెలాయించేందుకు యూనియన్ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి బాధ్యులైన రాజిరెడ్డి,కరీం, లు చేస్తున్న ఆసత్య ప్రచారమని, ఈ సంఘటనను గిరిజన బిడ్డలమైన మనమందరం సంఘటితంగా తిప్పి కొట్టాలని సిఐ జయశ్రీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు, సిఐగా పనిచేస్తున్న జయశ్రీ విధుల పట్ల ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నదని గ్రామాల్లో మద్యపానం నియంత్రణకు ఎంతో కృషి చేసిందని, ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ ప్రభుత్వానికి ప్రభుత్వానికి మద్య



విక్రయాల ద్వారా ఆదాయాన్ని భద్రాద్రి జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచారని తెలిపారు, అయితే ఇటీవల ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్ ను సిఐ వేధిస్తుందని చెప్పటం ఆ హాస్యం స్పందనంగా ఉందని అన్నారు, అదే శాఖలో 8 సంవత్సరాల నుంచి మూడు మహిళ కానిస్టేబుల్ పనిచేస్తున్న రవి చేస్తున్నారని అయితే ఆరోపించిన మహిళ కానిస్టేబుల్ రెండేళ్ల నుంచి ఆ శాఖలో పనిచేస్తూ దాని తెలిపారు, అదే శాఖలో పనిచేస్తున్న మిగతా సిబ్బంది సీఐ జయ శ్రీ ఎంతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ నీ బద్ధతకు నిలువుట దంగా ఉన్నారని అన్నారు, అలాంటి సీఐ మహిళా కానిస్టేబుల్ ని సంబంధిత వేధించటం వంటి ఆరోపణలో నిజం లేదని స్పష్టం చేశారు, సీఐ మొదటి నుండి ఆ శాఖలో సంబంధిత ఉన్నంత అధికారుల మాట శిరసా వహించటమే సిఐ చేస్తున్న నేరమా అని ప్రశ్నించారు,సిఐపై కావాలని యూనియన్ పెద్దలు కక్ష సాధింపుతో ఆ శాఖలో ఉన్న కిందిస్థాయి సిబ్బందితో చేతులు కలిపి కావాలనే ఇలాంటి ఆరోపణలకు ఆజ్యం పోషిస్తున్నారని అన్నారు, యూనియన్ లలోని కొందరు పెద్దలు ఆటలు సాగవని ఎలాగైనా ఆ శాఖ నుండి సి ఐ ను తప్పించాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారికి గిరిజన సంఘం నుండి గుణపాఠం తప్పదని హెచ్చరించారు, ఒక వేళ మహిళా కానిస్టేబుల్ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన ఆ మహిళ కానిస్టేబుల్ ఎక్కడ చికిత్స పొందినది అనేది ఎవరికి తెలియకుండా ఉంచుట ఎనక ముందుగానే అనుకున్న పథకం ప్రకారం కొందరి పెద్దల ప్రాబ్లంతో చేసినట్టు ఆరోపించారు, యూనియన్ అధిపత్యం కొనసాగదనే అందుకు అడ్డుగా ఉన్న అధికారిని తొలగించాలని చూస్తున్న సిఐపై వస్తున్న అసత్య ప్రచారని తిప్పి కొట్టేందుకు గిరిజన సంఘాలు సిద్ధమవుతున్నారని అన్నారు దీన్ని పట్టి చూస్తే వీధుల్లో అంకిత భావాన్ని కలిగిన గిరిజన మహిళా సీఐ జయ శ్రీ,పై కావాలనే కక్ష కట్టినట్టు కనబడుతుంది అని ఆరోపించారు సిఐ జయ శ్రీ,ని ఆబాసపాలు చేయటానికి అసత్య ప్రచారాలు చేస్తూ ఆజ్యం వస్తున్న తెర ఎనుక సిద్ధ వాస్తులు ఎవరో త్వరలో బయటపడుతుందని చేశారు, ఏది ఏమైనా సీఐగా అని చేస్తున్న గిరిజన బిడ్డ జయశ్రీ,కి గిరిజన సంఘాలు సంఘటితంగా ఒకటై గిరిజన సిఐ,కి న్యాయం జరిగే అంతవరకు ప్రత్యేక ఉద్యమానికి సిద్ధమవుతున్నామని లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరించారు.

# తలాపాపం చెరో పిడేకెడు అన్నట్లుగా భూమి అన్యాక్రాంత అంశం

-జగిత్యాలలో భూ వివాదం పై పారదర్శక విచారణ జరపాలి.

-జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 10

జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో వంద కోట్ల భూమి కబ్జా అయ్యిందని వస్తున్నా ఆరోపణలు,పత్రిక కథనాలపై అధికార గణం తక్షనమే స్పందించి వివాదం పై పారదర్శక విచారణ జరిపించాలని జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కి వెళ్లి అదనపు కలెక్టర్ లత కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వసంత మాట్లాడుతూ గత 70 ఏళ్ల నుండి సమస్య ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ఎకరాల భూమి ప్రభుత్వం నుండి వెళ్లి వ్యక్తుల చేతిలో బంధీ అయ్యిందని



విమర్శించారు. జగిత్యాల లోని 138సర్వే నెంబర్ లో ఉన్న భూమి విషయం చుస్తే తలా పాపం చేరో పిడికెడు అన్నట్టుగా ఉందని విమర్శించారు. ప్రజల ఆస్తి ప్రజలకే చెందాలనే కేసీఆర్ స్ఫూర్తి తో బీఆర్ఎస్ పక్షాన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆనాడు అక్రమ నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది ఎవరు? ఈ విషయం పై మున్సిపల్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని వసంత డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆస్తిని నిబంధనలకు విరుద్ధంగా ధారాదత్తం చేయడంలో భాగం ఉన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవహారం అంత కిభాల చుట్టే తిరుగుతుందని,కిభాల ప్రతిని ట్రాన్స్ లేట్ చేయించి వాస్తవాలను బయటపెట్టాలన్నారు.విచారణలో భూ అక్రమాలు జరిగితే భూమిని స్వాదీనం చేసుకోవడంతో పాటుగా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వసంత ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. ఈ అంశం ఇక్కడితోనే ఆగదని, హై కమాండ్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి వారి సహకారంతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ని కలిసి విజ్ఞప్తి చేస్తామని వసంత స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ నాచుపెల్లి రెడ్డి అనురాధ నక్క గంగాధర్ రిజ్వాన్ నీలి ప్రతాప్ గంగిపెల్లి వేణుమాధవ్ గాజుల శ్రీనివాస్ మధుకర్ ప్రణయ్ భగవాన్ రాజ్ కోటగిరి మోహన్ నవదీప్ జవీద్ పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిప్రజావాణి లో 80 దరఖాస్తులు

కామారెడ్డి ,నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ప్రజావాణి లో వస్తున్న అర్జీలకు అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలి: జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ , డిప్యూటి కలెక్టర్ రవితేజ, ఆర్డీఓ లు కామారెడ్డి వీణ, , ఎల్లారెడ్డి పార్థసారథి రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు



అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా వింటూ సంబంధిత ఆయా శాఖ జిల్లా ఆధికారులకు అర్జీలను ఇస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, పరిధికి సంబంధించినవి కాని అంశాల పై దరఖాస్తుదారులకు సరైన సూచనలు అందించాలని తెలిపారు. అలాగే ప్రజావాణి పెండింగ్ లో ఉన్న ఆయా జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో మొత్తం 80 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి లో ఆయా జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# చరిత్రను మార్చే శక్తి - వ్యక్తి,ఆలోచనల్లోనే ఉంది

-జిల్లాఅధ్యక్షులుడాక్టర్ బట్టు విఠల్ముదిరాజ్

కామారెడ్డి, నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

చరిత్రను మార్చే శక్తి - వ్యక్తి, ఆలోచనల్లో నే ఉందిని కామారెడ్డి జిల్లా అధ్యక్షులుడాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. మనిషిఆలోచనలు,ఎప్పటికప్పుడు ఉన్నతం గా దృఢంగా, విశాల దృక్పథం తో చేయకపోతే, అవి,చనిపోతాయినిఅన్నారుఆలోచనలు చనిపోతే చరిత్ర మరణిస్తుంది. చరిత్ర మరణిస్తే సమాజం కూడా నశిస్తుంది అని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ పేర్కొన్నారు మన సమాజం లో పెద్ద భ్రమ ఉంది.మార్పు అంటేఎప్పుడో ఎవరోనాయకుడు వచ్చి చేస్తాడని అంటారు.. కానీ నిజమైన మార్పు మొదలయ్యేది వ్యక్తి,ఆలోచనలతోనేఅనే నిజాన్ని తెలుసు కోరని ఆయన జంగంపల్లి గ్రామంలో జరిగిన గువ్వ బుచ్చయ్య ముదిరాజ్,సంతాప సభలో, మాట్లాడుతూ అన్నారు. జంగంపల్లి గ్రామానికి , ముదిరాజ్ జాతి కి , కామారెడ్డి జిల్లా ప్రజలకు



ఆయన చేసిన సేవలు.. అందించిన స్ఫూర్తి యువత కు ఆదర్శనం అన్నారు. సంస్కృతి,సంస్కరణలు రెండు అవసరమే అని భుచ్చన్న,ముదిరాజ్ ఎంతో కృషి చేశారనీ విఠల్ ముదిరాజ్ అన్నారు, భుచ్చన్న ముదిరాజ్ జీవిత ఆశయాలను కొనసాగించాలని కోరారు. మానవుడు ఆలోచన చేయక పోతే, జీవించడ మే వృథా..అని ఎందుకంటే ఆలోచనలు మానవుణ్ణి నూతన భవిష్యత్ వైపు మల్లిస్తాయనీ వివరించారు. కాలానుగుణంగామారిన,ఆలోచనలు హేతువాద భావాలు.. చరిత్ర గతిని మార్చు తాయన్నారు. మారిన చరిత్ర సమాజాన్నీమారుస్తుంది అని డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు.

మహనీయులు చెప్పినట్లుగా :

మనఆలోచనలు,ఎప్పటికప్పుడు దృఢంగా చేయకపోతే, అవి,చనిపోతాయి. ఆలోచనలు చనిపోతే చరిత్ర మరణిస్తుంది. చరిత్ర మరణిస్తే సమాజం కూడా నశిస్తుంది. ఇది కేవలం మాట కాదు, ఒక విప్లవ..దిశానిర్దేశం.మన ఆలోచనలే మన శక్తి,మన చైతన్యం, మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా బార్.అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ ముదిరాజ్ , బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గొల్లపల్లి అంజయ్య ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు, మాజీ గ్రామ అధ్యక్షులు, 4 సంఘాల అధ్యక్షులు గ్రామ పెద్దలు, రమేష్ ముదిరాజ్ నర్సింలు ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు బిబిపేట్ మండల కు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి కోరి నర్సింలు పాల్గొన్నారు.

# ధాన్యం రవాణా, దిగుమతిలో లేబర్ కొరత రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ధాన్యం, మొక్కజొన్న, సోయా, పత్తి కొనుగోళ్లుపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, మార్కెట్, రవాణా శాఖలు, పౌర సరఫరాల సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 8,452 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 6,838 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. మిగిలిన 1,614 కేంద్రాలను అత్యవసరంగా ప్రారంభించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది 8 లక్షల 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని పేర్కొన్నారు. రవాణా, గోదాముల నిర్వహణ, కార్మికుల లభ్యతలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటల కొనుగోలులో నవంబర్, డిసెంబర్ ముఖ్యమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో 1.10 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయాయని, రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వారికి అన్ని విధాల అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. రైతుకు నష్టం లేకుండా, కొనుగోలు కేంద్రాల్లో తొందరగా, పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌలు రైతులకు మ్యాపింగ్, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, క్లిష్టత లేకుండా సౌకర్యవంతంగా చేయాలని స్పష్టం చేశారు. సీఎస్ రామ కృష్ణారావు మాట్లాడుతూ రైతు కష్టానికి ఫలితం వచ్చే సమయని ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా కొనుగోలు చేయాలని సూచించారు. చెల్లింపులు త్వరగా జరగడానికి వీలుగా తక్షణమే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. తుఫానుకు తడిసిన పంటలు కొనుగోలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని రైతులు తేమ శాతం తగ్గించుకొని కొనుగోలు కేంద్రాలకు వెళితే ఇబ్బందులు ఎదురవకుండా ఉంటుందని తెలిపారు. తడిచిన కాటన్, సోయా కొనుగోలు చేయాలని సిసిఐ ని కోరుతామని తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు దగ్గరలో మిల్లులు మ్యాపింగ్ చేయాలనీ 48 గంటలలో రైతులకు డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డీఎం రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో సెంట్రల్ లైటింగ్ వెంటనే రిపేర్ చేయించాలి

**-కలెక్టర్కు మెమోరాండం, మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ వినతి**

**-సిపిఎం పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక**

కామారెడ్డి, నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కామారెడ్డిమాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక ( పాత 24వ వార్డు) మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కామారెడ్డి పట్టణం మెయిన్ రోడ్డు మొత్తం కూడా చీకట్లో మగ్గుతుందని అన్నారు. హౌసింగ్ బోర్డ్, జి ఆర్ కాలనీ, కౌండిన్య కాలనీ, లక్ష్మీ నగర్, బృందావన్ కాలనీ, వికాస్ నగర్, ఆర్.బి నగర్ లతో పాటు కామారెడ్డి పట్టణంలోని నరసన్నపల్లి ఎంట్రన్స్ నుండి టేక్రియాల్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం బందు అయి 8 నెలలు దాటిపోతున్నదనీ మెయిన్ రోడ్డు మొత్తం చిమ్మ చీకటి లో మగ్గిపోతున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని అన్నారు ఈరోజు ఈ విషయంపై కలెక్టర్కి ప్రజావాణిలో మెమొరండం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ స్పందించి కమిషనర్ ని రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు గత 8 నెలలుగా సెంట్రల్ లైటింగ్ సిస్టం బంద్ ఉందనేది కామారెడ్డి ప్రజలందరికీ తెలుసని ప్రధానంగా మహిళలు విద్యార్థినులు పిల్లలతో పాటు అందరూ ఇబ్బందులు పడుతున్నారని కానీ వరద వచ్చిన నాటి నుండే సెంట్రల్ లైటింగ్ సమస్య వచ్చిందని చెప్పడం లో కమిషనర్ అబద్దాల తనం కనిపిస్తుందని అన్నారు పండగలు అన్నీ కూడా చీకట్లోనే చేసుకోవాల్సిన దుర్గతిని కామారెడ్డి పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు పట్టించారని అన్నారు కాలనీలో కూడా వీధిలైట్లు సమస్యతో దొంగల బాధ పెరిగిందని అట్లాగే పాములు విష జంతువులు తిరుగుతున్నాయని ప్రజలు వాటి బారిన పడుతున్నారని అన్నారు వెంటనే కాంట్రాక్టర్ మార్చి సెంట్రల్ లైటింగ్ సిస్టం ను సరిచేయాలని లేకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు మోహన్ పటేల్ దశరథ్ సత్యం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నియమన నిబంధన మేరకే కొనుగోలు చేయాలి

**-ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులతో స్థానిక తాసిల్దారు. కరుణాకర్ రెడ్డి**

తల్లాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 10



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాలలో నియమ నిబంధనలు నాణ్యత ప్రమాణాల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి సత్సంబంధాల తో కేంద్రాలను నడపాలని స్థానిక తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఐకెపి మహిళల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో అన్నారు సోమవారం ఐకెపి కార్యాలయంలో జరిగిన ముందస్తు ప్రణాళిక సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఐకెపి కొనుగోలు కేంద్రాల వారు సెంటర్ నిర్వహణలో భాగంగా బస్తాలను నేరుగా రైతులకు ఇవ్వకుండా ఏఈఓ తో తేమ శాతం పరిశీలించిన తర్వాత అంచనా బ్యాగులు నిర్ధారించిన తర్వాత మాత్రమే ఆ రైతుకు తూకాలు వేసి హమాలీలకు అందజేయాలని తెలియజేశారు అలా కాకుండా ముందస్తుగా రైతులకు బస్తాలను జారీ చేయడం ద్వారా కొంతమంది రైతులు తేమ రాకుండా గన్ని బ్యాగులు నింపుకుంటారని తద్వారా కాటాలు ఇబ్బంది పడవలసి వస్తుందని అన్నారు ఏ ఈ ఓ కూడా వారి గ్రామాలలో నిత్యం అందుబాటులో ఉండి రైతులకు తేమశాతం సరిగా చూసి కొనుగోలు కేంద్రాల వద్దకు పంపే విధంగా చేయాలన్నారు ఏ ఒక్క రైతుకు కూడా ధాన్యం నాణ్యత ప్రమాణాలలో లేకుండా టోకెన్ జారీ చేయవద్దని విశ్లేషణ పత్రాలు జారీ చేయవద్దని ఆదేశించారు. అలాగే పుస్తక నిర్వాహకులు టాబ్ ఎంట్రీ ఆపరేటర్లు ఏ రోజు పూర్తి చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు తట్టుకునేందుకు సెంటర్ వద్దనే పట్టాలు అందుబాటులో ఉంచాలని రైతులకు ఇబ్బంది కాకుండా తగిన మంచినీరు ఏర్పాట్లు చూడాలని కేంద్రం వద్దనే టెంటు లేదా నీడ వచ్చే షెడ్డు మాదిరి నిర్మాణం చేయాలని సూచించారు ప్రతిరోజు అందరూ నిర్వాహకులు సెంటర్లోనే ఉండి ఈ సీజన్లో అయిపోయేంతవరకు క్రమశిక్షణతో పనిచేసి విజయం సాధించాలని కోరినారు ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి తాజుద్దీన్ మాట్లాడుతూ ఉంటారు అని ప్రతి ఏ ఈవో కి కూడా రెండు నుంచి మూడు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని ఒక క్రమ పద్ధతి ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారం రైతులకు తేమశాతాన్ని పరిశీలించి టోకెన్లు జారీ చేస్తారని ఏఈవోల ద్వారా సూచించారు టోకెన్ల ఆధారంగా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఏఈఓ సర్టిఫికెట్ ఇవ్వని ఏ ఒక్క రైతు దాన్ని కూడా కొనుగోలు చేయవద్దని సూచించారు అలాగే ఏఈఓ లకు కూడా తగు సూచనలు పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏపిఎం రవికుమార్ మాట్లాడుతూ జిల్లా అధికారులు మండల అధికారులు కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు పాటించి ఈ సీజన్లో కోరుతా నేను సేకరణ సజావుగా సాకేత్ దుకు అందరు క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు గన్ని బ్యాగుల విషయంలో వచ్చిన అన్ని బ్యాగులను మరుసటిరోజే చెక్ చేసుకుని పాడైపోయిన బ్యాగులను వెంటనే సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి అందజేసిన పొందాలని తెలియజేశారు సెంటర్లో మెడికల్ కిట్ మరియు మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరినారు. అలాగే జిల్లా అధికారులతో నిత్యం సమన్వయం చేసుకుంటూ మండల అధికారులు కూడా కేంద్రాలకు విజిట్ చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు అలాగే జిల్లా అధికారులు కేంద్రాలను పరిశీలించే సమయంలో సెంటర్ నిర్వాహకులు అందుబాటులో ఉండి వివరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు రెవెన్యూ అధికారులు మండల సీసీలు వివోఏలు కేంద్రాల ఇన్చార్జి లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కవి అందెశ్రీ హఠాత్ మరణం మరణం బాధాకరం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



ప్రజా కవి, రచయిత అందెశ్రీ హఠాత్ మరణం బాధాకరం 2024 సంగారెడ్డి ధూంధాం లో ఆయన పాటతో నాకు పరిచయమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో అండర్ శ్రీ పాటలను ప్రజలను చైతన్యపరిచాయి, తెలంగాణ గడ్డపై ప్రజాకవి అందెశ్రీ పేరు ఎప్పటికీ నిలిచి ఉంటుంది ఎవరు మర్చిపోలేము. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలది ప్రధాన పాత్ర. ఆయన మరణం తెలంగాణ ప్రజలకి తీరని లోటు ఆయన మరణించిన అందెశ్రీ పాటకి మరణం లేదు.: మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడి: అనే పాట ప్రజలు ఎప్పటికీ గుండెల్లో నుంచి వెళ్లిపోదని జగ్గారెడ్డి తెలిపారు. అందెశ్రీ పాట వింటే పాటలు నయమైపోతాం, సమాజం గురించి మనిషి గురించి మనుషులు ఎలా ఉండాలని దానిపై అందెశ్రీ పాటలు మనసులో చైతన్యం కలిగిస్తాయి, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. ఆయనకు నివాళులు.. అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి.

# కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

కామారెడ్డి, నవంబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో డ్రంకన్ డ్రైవ్ కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్న అని పోలీసులు వివరిస్తున్నారు. పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన వారికి కోర్టు జరిమానాలు, జైలుశిక్షలు విధిస్తోంది. అయినప్పటికీ మందుబాబుల్లో మార్పు రావట్లేదు. దర్జాగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారు. డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 50 మందికి న్యాయస్థానం సోమవారం జరిమానాలు విధించింది. ఇందులో కామారెడ్డి , దేవునిపల్లి, తాడ్వాయి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆరుగురికి రూ.1,000 జరిమానాతో పాటు ఒకరోజు జైలుశిక్ష విధించింది. మాచారెడ్డి, సదాశివనగర్, భిక్కనూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో 44 మందికి రూ.1,000 చొప్పున రూ.44 వేల జరిమానా వేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూమద్యం తాగి డ్రైవ్ చేస్తే జైలుశిక్ష, జరిమానా తప్పదన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు.

# మృతుని కుటుంబానికి చేయూతనిచ్చిన

**-గుత్తా వెంకటేశ్వర్లు**

నవంబర్ 10 రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలం: చిమ్మపూడి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన బొప్పి వెంకన్న కుటుంబాన్ని మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు వారి కుమారులైన బొప్పి కృష్ణ కుమార్, ప్రభాకర్, కరుణాకర్ లను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించటం జరిగింది గత 8 సంత్సరాలుగా గుత్తా వెంకటేశ్వర్లు సేవలు నిరంతరం కొనసాగుతూ ప్రజల అవసరాలను తీరుస్తూ ప్రజల మన్ననలు పొందారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు గుండ్ల ముత్తయ్య, కాళంగి వీరబాబు,ఆరెంపుల వెంకన్న, ఏసోబు, నరపాక శిల్వరాజు కన్నం క్రిష్ణయ్య, కాంపాటి రవి, కే.మల్లేష్ పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.




రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 10 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామంలో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం మండల సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నరసింహ పాల్గొని మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని 200 ఎకరాల్లో మొయినాబాద్ లోని అజీజ్ నగర్ గ్రామంలో మార్కెట్ యార్డ్ ప్రభుత్వం నిర్మిస్తుంది కానీ అదే మార్కెట్ యార్డులో అతి నూతనమైన రిటైల్ హోల్సేల్ చేపల మార్కెట్ కు 20 ఎకరాల భూమిని కేటాయించాలని అన్నారు. జిల్లాలోని మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉండేటటువంటి ఈ చేపను మార్కెట్ను ప్రభుత్వం నిర్మించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో చెరువులు కుంటలు కబ్జాలకు గురవకుండా చూడడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి చెరువులలో కుంటలలో కాలుష్యాన్ని నిషేధించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రతి సొసైటీకి పది లక్షల రూపాయలు అకౌంట్ లో వేయాలని అన్నారు. చెరువులకుంటలకు ఎఫ్ టి ఎల్ హద్దులు కొలిచే బోర్డులను నిర్మించాలని అన్నారు. 50 సంవత్సరాలకు పైబడిన ప్రతి మత్స్య కార్మిక సభ్యునికి వృద్ధాప్య పింఛను ఇవ్వాలన్నారు. ప్రతి సొసైటీకి 20 లక్షలతో ఒక కమిటీ హాల్ను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మన రంగారెడ్డి జిల్లాలో చెరువులలో చేప పిల్లను కొనడానికి ఆంధ్ర పోవాల్సి వస్తుంది కనుక రంగారెడ్డి జిల్లాలోని సీడ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా మహాసభ ఈ నెల 18న కర్తాల్ లో జరుగుతుందని అందుకు కరపత్రమును విడుదల చేసారు.18న జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం శంషాబాద్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది యాటకారి సిద్దేశ్వర్ గౌరవ అధ్యక్షు లుగా రాజేష్ ఖన్నా మండల అధ్యక్షులు నీరటి మల్లేష్ ప్రధాన కార్యదర్శి జిల్లా ఆనంద్ ఉపాధ్యక్షులు నీరటి మహేష్ ఉపాధ్యక్షులు జిల్లా మల్లేష్ ఉపాధ్యక్షులు డి డి ఆంజనేయులు వర్కింగ్ ప్రెసిడెంట్ బి మనోజ్. కోశాధికారి ఆంజనేయులు సహాయ కార్యదర్శి రాజేందర్ సహాయ కార్యదర్శి జిల్లా శ్రీను సహాయ కార్యదర్శి రమేష్ సలహాదారుడు సహకర్ సలహాదారుడు నూతన కమిటీలో ఆఫీస్ బేరర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో జి నరసింహ జి సురేష్ కె అరవింద్ పి శేఖర్ నాగం సత్తయ్య ఆంజనేయులు శీను వై రాఘవేందర్ తదితర మత్స్యకారులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## అందెశ్రీ పార్థివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించిన : సిపి సిపి సజ్జనార్..

-నివాళులర్పించిన మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రులు, వివిధ పార్టీ నాయకులు

-జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 10:

లాలాపేట జయ శంకర్ ఇండోర్ స్టేడియంలో స్థానిక ప్రజలు, అభిమానులు, కవులు,రచయితలు అలాగే కళాకారులు అందెశ్రీ పార్థివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లాకలెక్టర్ హరి చందన దాసరి, సిపి సిపి సజ్జనార్,కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి జి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహా, జూపల్లి రామకృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, వాకటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, టి ఎస్ ఎస్ చైర్పర్సన్ వెన్నెల గద్దర్ ,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రులు హరీష్ రావు, తారక రామారావు ,శ్రీనివాస్ యాదవ్, పద్మారావుగౌడ్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ ఎమ్మెల్సీలు కోదండరాం, కల్వకుంట్ల కవిత, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, వి. హనుమంతరావు, టిఎస్ఎస్ సంచాలకులు ఏ నరసింహారెడ్డి, ఎం.పి.చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు,మందుల సామేలు, అందెశ్రీ పార్థివ దేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.ఇండోర్ స్టేడియంలో కవులు కళాకారులు రచయితలు.. ఆయన అందించిన సేవలను ఈ సందర్భంలో కొనియడారు.

## జూలూరుపాడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన

-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం మరియు రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా క వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది మరియు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్19 జూనియర్ నేషనల్ వాలీబాల్ కు అర్హత సాధించిన అక్షయ్ కుమార్

తల్లాడ, తెలంగాణ పత్రిక నవంబర్10:



అండర్ 19 జూనియర్ నేషనల్ వాలీబాల్ కు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సంగసాని అక్షయ్ కుమార్ అర్హత సాధించాడు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఉత్తర్వులు అందాయి. ఈనెల 11నుండి15 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుచున్న నేషనల్ వైడ్ అండర్ 19 వాలీబాల్ టోర్నమెంట్స్ అండ్ సెలక్షన్స్ లో పాల్గొనడానికి అర్హత సాధించాడు. 2023లో జరిగిన సబ్ జూనియర్స్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కూడా తెలంగాణ టీం తరపున ఆడడం జరిగింది. వరుసగా (సబ్ జూనియర్స్ కు, జూనియర్స్ కు)రెండవసారి అర్హత సాధించడంపై కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.అక్షయ్ కుమార్ 1వ తరగతి నుండి 10 తరగతి వరకు లూర్ధుమాత హై స్కూల్ నందు చదివి 9.GPAతో ఉత్తీర్ణత సాధించి,ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 458/470 . తల్లాడ మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఖమ్మం నందు విద్యను అభ్యసిస్తున్నాడు. చిన్ననాటి నుంచి వాలీబాల్ మీద మక్కువ పెంచుకొనుట చూచిన తండ్రి శ్రీనివాస్, చదువుతోపాటు, స్పోర్ట్స్ లో ప్రావీణ్యత సాధించే దిశగా కుమారుణ్ణి ప్రోత్సహించాడు. వాలీబాల్ లో ప్రవీణత సాధించి, ఈ మేరకు అర్హత సాధించాడు. చిన్న వయసులోనే, నేషనల్ స్థాయికి అర్హత సాధించిన అక్షయ్ కుమార్ ని శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ గారు అభినందించారు. తల్లాడ మండల వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ, GVR, రోబో, శ్రీకాంత్, సైదులు తదితరులు అక్షయ్ కుమార్ ని అభినందించడం జరిగినది..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సర్వం సిద్ధం: జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్

-ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్...

-ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు...

-మొత్తం 407 పోలింగ్ కేంద్రాలు...

-2400 మంది పోలీసులతో పటిష్ట భద్రత...

-జూబ్లీహిల్స్‌లో మొత్తం 4.2 లక్షల ఓటర్లు..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 10:



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం ప్రారంభమయ్యే పోలింగ్ సజావుగా సాగడానికి ఎన్నికల సంఘం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసింది.యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ కేంద్రాల వివరాలు కేటాయించారు. సాయంత్రానికి మొత్తం సిబ్బంది తమ తమ కేంద్రాలకు చేరుకోనున్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఏర్పాట్లను వ్యక్తిగతంగా పరిశీలించి, భద్రతా చర్యలను సమీక్షించారు. పోలింగ్ రోజున డ్రోన్ల సాయంతో సెక్యూరిటీ మానిటరింగ్ చేపడతామని వెల్లడించారు. ఒక్కో అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్ మాత్రమే జారీ చేసినట్లు తెలిపారు. చాలా ప్రాముఖ్యమైన ఈ ఉప ఎన్నికకు సంబంధించి ప్రతి చర్యను జాగ్రత్తగా అమలు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు..

## ఎల్ హెచ్ పిఎస్ ఆధ్వర్యంలో సింగరేణి సిఎండి (చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్) బలరాం నాయక్ కు వినతి పత్రం

నవంబర్ 10 రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా: హైదరాబాద్ చైర్మన్ -మేనేజంగ్ డైరెక్టర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారికి మెమోరాండం ఇస్తున్న ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, జాతీయ జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్ పవార్, జాతీయ ఉపాధ్యక్షులు కొర్ర పాండు నాయక్, జంపన్న నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏరియా సింగరేణి ఓపెన్ కాస్ట్ వీకే ఓసి లో సింగరేణి ఓబి కాంట్రాక్ట్ దక్కించుకున్న సోదా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నడుస్తున్నది, ఇది పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ భూ బదలాయింపు నిషేధ చట్టం 1/59 ఆర్/డబ్ల్యు 1/70 చట్టం,1996 పీసా యాక్ట్ అమలులో ఉన్నది పీవీఎస్ఏ యాక్ట్ గ్రామసభ - 1997 సమతా జడ్జిమెంట్ ప్రకారం ప్రభావిత ప్రాంతంలో వున్న గిరిజనులకు మాత్రమె ఈ కంపెనీలో 100% ఉద్యోగాలు భర్తీ చేయాలి కొత్తగూడెం ఏరియా సింగరేణి సంస్థ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నది ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న బొగ్గు ఖనిజం వలన సింగరేణి లాభాల బాటలో నడుస్తున్నది. పిఈఎస్ ఏ- 1996 - 1997 సమత జడ్జిమెంట్ ప్రకారం వ్యాపార ఆర్థిక సామాజిక ప్రారిశ్రామిక రంగాలలో గిరిజనులను మాత్రమే అభివృద్ధి చేయాలని చట్టం చెపుతుంది. దీని ప్రకారం స్థానిక గిరిజనులకు మాత్రమె కాంట్రాక్ట్ ఉద్యోగాలు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

-బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక )



న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహామండలి సభ్యుడు పోలు వెంకట రాజకుమార్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల స్టాండింగ్ నిబంధన లేకుండా, వయస్సుతో సంబంధం లేకుండా అందరికీ న్యాయవాదుల సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదుల డెత్ బెనిఫిట్ ను రూ.లు 15 లక్షలు చెల్లించేందుకు, న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు, 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైకోర్టు ఆవరణలో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాసరావు, జి. మోహన్ రెడ్డి, మదూరి ఆంజనేయులు, నల్లవెల్లి రాజయ్య, పదాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, పదాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## 'ఆ గొంతు మూగబోయింది': అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మకే పతాకమై ఎగురుతాయి

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 10:

జన్నారం మండలంలో సాహితీ శిఖరానికి అశ్రు నివాళి - యువత, సామాజికవేత్తల ప్రగాఢ సంతాపం తెలంగాణ ఉద్యమ గీతాలకు జీవం పోసిన ప్రజాకవి, పద్మశ్రీ పురస్కార గ్రహీత (తాజా సమాచారం ప్రకారం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి) డా. అందెశ్రీ మరణం యావత్ రాష్ట్ర ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. రాష్ట్రానికి గుర్తింపుగా నిలిచిన 'జయ జయహే తెలంగాణ...' గీత రచయిత అస్తమయంపై జన్నారం మండల నాయకులు, యువత, సామాజికవేత్తలు గుండె తరుక్కుపోయేలా శ్రద్ధాంజలి ఘటించారు. పూడ్చలేని లోటు: తెలంగాణ ఆత్మకు పతాకం అందెశ్రీ! ఈ సందర్భంగా జన్నారం మండలంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో నాయకులు, కార్యకర్తలు అందెశ్రీకి ఘన నివాళి అర్పించారు. మండల నాయకులు మాట్లాడుతూ, అందెశ్రీ మరణం కేవలం ఒక కవి మరణం కాదని, "మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు" అని పేర్కొన్నారు. ఆయన సాహిత్య కృషి, ఉద్యమ స్ఫూర్తిని గురించి తీవ్ర భావోద్వేగంతో ప్రసంగించారు. ముఖ్య నాయకుల ప్రగాఢ అభిప్రాయం: 'అందెశ్రీ ఆలోచనలు నేరుగా తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఆయనది కేవలం కవిత్వం కాదు, అది మన బతుకు. అనాథగా పుట్టి, ఎలాంటి పాఠశాల చదువు లేకుండానే కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకుని, ప్రపంచానికి మన తెలంగాణ మాండలికాన్ని, మన పల్లె పట్టును పరిచయం చేసిన గొప్ప మేధావి ఆయన. ప్రజల పోరాటాలకు, వారి ఆకాంక్షలకు ఆయన గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే, ఉద్యమ శక్తినిచ్చే అద్భుతమైన శక్తి ఉంది."



యుగయుగాలుగా నిలిచే పాటలు: 'మాయమైపోతున్నడమ్మా...' మండలంలోని యువ సామాజికవేత్తలు సైతం అందెశ్రీకి నివాళులర్పిస్తూ, ఆయన పాటలు తమ జీవితాల్లో ఎంతటి స్ఫూర్తిని నింపాయో వివరించారు. ముఖ్యంగా 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు...' అనే గీతం తెలంగాణ పల్లె జీవితంలోని మార్పును, మానవ సంబంధాల విలువను అత్యంత శక్తిమంతంగా ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గీతంతోపాటు, ప్రతి సినిమా, ప్రతి ఉద్యమ సందర్భంలోనూ ఆయన పాటలు ప్రజల నాలుకలపై నిలిచిపోయాయని కొనియాడారు. ఆయన పదం తెలంగాణ సంస్కృతి, భాష, బతుకులకు ఒక ప్రామాణికంగా నిలిచిందన్న సత్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అశ్రు నయనాలతో నివాళులు అర్పించిన నాయకుల బృందం అందెశ్రీ చిత్రపటం వద్ద పూలు సమర్పించి, మౌనం పాటించిన వారిలో మండలంలోని పలువురు ముఖ్య నాయకులు ఉన్నారు. బొట్ల భాగ్య రావు (మండల కాంగ్రెస్ నాయకులు) దుర్గం అమృత రావు, రత్నం లచ్చన్న (మండల ప్రముఖులు) బంటు వెంకన్న, యాతం నాగేష్ రాథోడ్ ప్రకాష్, ముల్కల ప్రభాకర్ దుర్గం నందయ్య, మొగల అజయ్, బొట్ల సంజీవ్, బత్తుల ప్రకాష్, కొప్పుల రామ్ (ఇతర నాయకులు) వీరంతా అందెశ్రీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ శకం ముగిసినా, ఆయన సాహితీ వారసత్వం తెలంగాణ చరిత్రలో శాశ్వత పతాకమై ఎగురుతూనే ఉంటుందని పేర్కొంటూ సభను ముగించారు.